www.andhrajyothy.com srikakulam

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

శ్రీకాకుళం 16

శుక్రవారం 11 ఆగస్టు 2017



తీపికబురు

● గత ఏడాది పంట నష్టానికి ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు

● రూ.1.19 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

● జిల్లాలో 1668 మంది రైతులకు లబ్ధి

(శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి)

అన్నదాతకు తీపికబురు. గత ఏడాది సెప్టెంబరులో కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు చేసింది. ఈ - మిగతా 14లో

క్షణ క్షణం..

నివురుగప్పిన నిప్పులా నిర్వాసిత గ్రామాలు

50 మంది అదుపులోకి ... వేర్వేరు పోలీస్‌స్టేషన్లకు తరలింపు

పోలీసు వలయంలో రిజర్వాయర్ ప్రాంతం

అరెస్టులతో వేడెక్కుతున్న ఆందోళనకారులు

వంశధార రిజర్వాయర్ ప్రాంతం నివురుగప్పిన నిప్పులా మారింది. నాలుగు రోజులుగా సాగుతున్న చర్యలు గురువారం నాటికి పరాకాష్టకు చేరుకున్నాయి. సమస్యలన్నీ పరిష్కరించాకే పనులంటూ నిర్వాసితులు... పోలీసు పహారా మధ్య పనులు కానిచ్చేద్దామన్న యత్నంలో అధికారులు ఎవరికివారు వెనక్కి తగ్గలేదు. పెండింగ్ పనులు ప్రారంభించేందుకు గురువారం చేసిన ప్రయత్నాన్ని నిర్వాసితులు అడ్డుకున్నారు. దీంతో సుమారు 50 మందిని అదుపులోకి తీసుకున్నారు. జిల్లాలోని వేర్వేరు స్టేషన్లకు తరలించి నిర్బంధించారు. మిగిలిన వారిని వెంటబడి తరిమారు. దీంతో నిర్వాసితులు గ్రామాల నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. మొత్తమ్మీద పోలీసులు భారీ బందోబస్తు నడుమ పనులు చేయిస్తున్నారు.

- హిరమండలం

14లో



పోలీసులతో సర్పంచ్ అరుణ వాగ్వాదం



మహిళను లాక్కెళ్తున్న పోలీస్



ఆందోళనకారులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు



పనుల చుట్టూ పోలీస్ బలగాలు

ఆందోళనకారులపై కేసులు : ఎస్పీ

శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి: వంశధార ప్రాజెక్టు పనులు జరగనీయకుండా ఉద్దేశపూర్వకంగా అడ్డుపడుతున్న ఆందోళనకారులపై కేసులు నమోదు చేశామని ఎస్పీ త్రివిక్రమవర్మ తెలిపారు. గురువారం రాత్రి 'ఆంధ్రజ్యోతి'తో ఆయన మాట్లాడారు. రెండు రోజులుగా ప్రాజెక్టు పనుల వద్ద నిఘా పెంచామని, శాంతిభద్రతల విషయంలో ఇబ్బందులు కలుగుజేస్తున్న వారిని గుర్తించామన్నారు. మొత్తం 48మందిపై కేసులు నమోదుచేసినట్లు పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన విషయంలో ఆందోళనలు చేపడితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మన ఆరోగ్యం.. మన డాక్టర్...

తేదీ 18.8.2017న డాక్టర్ కె. వివేకానంద ఎం.డి, (ఎం.యు. హెచ్.ఎస్) గారు ఆస్తమా, బీపీ, సుగర్, ఆర్థరైటిస్, స్పాండ్‌లైటిస్,స్త్రీ సమస్యలపై హోమియోలో పరిష్కారాలు, సూచనలు తెలియజేస్తారు. 7వ పేజీలో

కదం తొక్కిన విద్యార్థులు

3లో



వైద్యులకూ ఇక పరీక్షే

● అన్ని పీహెచ్‌సీల్లో అమలు ● నెలవారీ ప్రగతిపై గ్రేడింగ్

● చక్కటి పనితీరుకు ప్రోత్సాహకం

(శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడుంటారోనని రోగులు ఎదురుచూడాల్సిన పనిలేదు. కింది స్థాయి సిబ్బందితోనే వైద్యం చేయించుకోవాల్సిన అవసరం ఉండదు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యాధికారులు ఇకపై ప్రతినెలా పరీక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా రోగులకు మెరుగైన వైద్యసేవలందించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ఇటీవలే కొత్త విధానాన్ని అమలుచేసింది. పనితీరు ఆధారంగానే వైద్యులకు గ్రేడింగ్ ఇవ్వనుంది. దీంతో - మిగతా 14లో



మినీలోకం



చేతి గీతలే.. సుందర చిత్రాలు

చిత్రలేఖనం, సంగీత సాహిత్యాల్లో రాణిస్తున్న అధ్యాపకుడు కోటేశ్వరరావు

కళ

(పలాస)

ఒక సాధారణ బొమ్మ గీయాలన్నా పెన్సిల్, రబ్బరు, స్కేలు అవసరం ఉంటుంది. కాని కాశీబుగ్గకు చెందిన బూర్జి కోటేశ్వరరావుకు మాత్రం అవేవీ అక్కరలేదు. కేవలం పెన్ను, స్కెచ్‌పెన్ ఉంటే చాలు చకాచకా గీత చిత్రాలు గీస్తు అబ్బురపరుస్తున్నారు. ఆయన ఈ కళ చిన్నతనం నుంచే స్వతహాగా నేర్చుకోవడం గొప్ప విషయం. కోటేశ్వరరావు పలాస-కాశీబుగ్గ ప్రాంతీయులకు పరిచయం చేయనవసరం లేని వ్యక్తి. జంట పట్టణాల్లో లలిత కళారంజని సంస్థను స్థాపించిన వ్యక్తిగా అందరికీ ఆయన సుపరిచితుడే. ఆయన చిత్రకళతో పాటు నాట్యం, సంగీతం, నృత్యం, రంగస్థల కళాకారుడిగా మంచి గుర్తింపు ఉంది. ప్రస్తుతం కోటేశ్వరరావు మెళియాపుట్టి జూనియర్ కళాశాలలో ఒప్పంద తెలుగు అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు.

కాగితంపై చిన్న వృత్తాన్ని గీసి దానిచుట్టు తాను ఊహించుకున్న డిజైన్లు క్షణంలో గీసే ప్రావీణ్యం ఆయనకు ఉంది. ఈ డిజైన్లు ఎటునుంచి చూసినా ఒకే విధంగా కనిపించడం ఒక ఎత్తయితే అన్ని కోణాలు స్కేలుతో గీచిన విధంగా ఎటువంటి వంకరలు లేకుండా ఉండడం మరో విశేషం. 1975 నుంచి కోటేశ్వరరావు డిజైన్లు రూపొందించడం నేర్చుకున్నారు. ప్రస్తుతం ఆయన వద్ద వందల కొద్ది డిజైన్లు ఉన్నాయి. ఇవి అద్దకం, చేనేత కళాకారులకు ఎంతో వినియోగపడుతున్నాయి. వారు కోరితే ఉచితంగా తన డిజైన్లు ఇస్తామంటున్నారు. ఆయన చేతి గీతల కళలను చూసి అనేక మంది ప్రముఖులు అబ్బురపడ్డారు. దివంగత కవి డాక్టర్ సి.నారాయణరెడ్డి నుంచి సైతం కోటేశ్వరరావు ప్రశంసలు అందుకున్నారు. లలితకళలతో పాటు పర్యావరణంపైన ఆయనకు మక్కువ ఎక్కువే. పర్యావరణానికి హాని లేకుండా కేవలం మట్టి గణపతులు తయారు చేసి పంచిపెడుతుంటారు. వాటిని ఎలా తయారు చేయాలో కూడా తమ విద్యార్థులకు నేర్పిస్తున్నారు. ఇటీవల తిరుపతిలో జరిగిన తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొని తన కళను ప్రదర్శించి మన్ననలు పొందారు. ప్రస్తుతం విద్యార్థులకు పాఠాలతో పాటు చిత్ర, నాట్యకళను ఉచితంగా నేర్పిస్తున్నారు. ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తే ఈ కళను జిల్లా వ్యాప్తంగా నేర్పించడానికి తాను సిద్ధంగా ఉన్నానంటున్నారు బూర్జి కోటేశ్వరరావు.



కోటేశ్వరరావు పెన్నుతో గీసిన చిత్రాలు



కాంగ్రెస్ నాయకుడు తులసీరెడ్డి నుంచి సత్కారం పొందుతూ (ఫైల్)



నాటక ప్రదర్శనలో.. (ఫైల్)



చిత్రాలను పరిశీలిస్తున్న సినారె

అంతా మా ఇష్టం..

- అధికారుల హెచ్చరికలు బేఖాతర్
- ఇదంతా హుళక్కే అంటూ విమర్శలు
- తంపరలో ఆగని అక్రమ రొయ్యల సాగు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు



తంపరలో అక్రమంగా సాగవుతున్న రొయ్యల సాగు

అధికారులు హెచ్చరికలు వారికి బేఖాతరు. అక్రమంగా చెరువుల్లో రొయ్యల సాగు చేస్తే విషప్రయోగం చేసి సాగును నాశనం చేస్తామని అధికారులు హెచ్చరించినా పట్టించుకోని తెగువ వారిది. అయితే ఈ చెరువుల వల్ల తమ పంట భూములు చౌడుబారిపోతున్నాయని, అలాగే ఎగువ నుంచి వచ్చిన నీటి ప్రవాహానికి చెరువుల అడ్డకట్టలు తెగి పంటలు ముంపుబారిన పడుతున్నాయని స్థానిక రైతులు వాపోతున్నారు. దీనిపై అధికారులు ఒక్క అడుగు ముందుకేసి అక్రమార్కులపై హూంకరించారు. ఇదంతా పైపై విరుపులేనని ప్రజలు తేల్చిపారేయడం కొసమెరుపు. ఆ కథాకమామీషు ఏమిటో చూడండి..

(సంతబొమ్మాళి)

'తంపరలో అక్రమంగా సాగవుతున్న రొయ్యల చెరువులు ఈ ఏడాది జూలై 31లోగా తొలగించాలంటూ రెవెన్యూ అధికారులు ఆక్రమణదారులకు గడువిచ్చారు. అలాగే ఆగస్టు ఒకటి తర్వాత రొయ్యల చెరువులు తంపరలో ఉంటే విషప్రయోగం చేసి రొయ్యలను చంపుతామంటూ కూడా హెచ్చరించారు. అయితే ఇవేవీ ఆ అక్రమార్కుల దగ్గర పనిచేయలేదు. ఇదంతా మామూలే అనుకుని యథేచ్ఛగా వారి సాగును వారు కొనసాగిస్తున్నారు. సంతబొమ్మాళి మండలంలో సముద్రానికి ఆనుకొని సువిశాలమైన తంపర భూములు ఉన్నాయి. కొంత మంది బడాబాబులు ఈ భూములను ఆక్రమించుకుని ఇష్టారాజ్యంగా రొయ్యల చెరువులు నిర్మించుకుని రూ.కోట్లు ఆర్జిస్తున్నారు. ఆకాశలక్కవరం, నౌపడా, మూలపేట, రాజాపురం, సున్నాపల్లి, మేఘవరం, కొల్లిపాడు, కుముందవానిపేట, కారిపేట, ఉదయపురం, ఆర్‌హెచ్‌పురం, జగన్నాథపురం, ఎం.కొత్తూరు, ఉమిలాడ తంపరను ఆనుకొని వేలాది ఎకరాల్లో అక్రమంగా రొయ్యలసాగు చేస్తున్నారు. రొయ్యల సాగు వల్ల ఎంతో విలువైన భూములు చౌడుదేరిపోతున్నాయని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సాగునీటికి ఇబ్బంది...

రొయ్యల సాగుతో చాలా గ్రామాల్లో సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతోందని రైతులు తమ గోడు వెల్లబుచ్చుకుంటున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీటి ప్రవాహానికి ఈ చెరువుల వల్ల అడ్డుకట్టలు పడిపోయి విలువైన పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయని వాపోతున్నారు. ఇదే విషయాన్ని గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు కూడా చేశారు. దీంతో టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రామారావు, టెక్కలి సీఐ కె.భవానీప్రసాద్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీసు సిబ్బంది అక్రమంగా రొయ్యల సాగు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి ఆక్రమణలు తొలగించారు. ఆ తర్వాత జూలై 31లోగా పూర్తిస్థాయిలో చెరువులు తొలగించాలని, సంతబొమ్మాళిలో అక్రమంగా రొయ్యలసాగు చేస్తున్న వారితో తహసీల్దార్ తేల్చి చెప్పారు. లేకుంటే విష ప్రయోగం చేసి రొయ్యలను చంపేస్తామని కూడా హెచ్చరించారు. జగన్నాథపురం తంపరలో ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించినా శిక్షార్హులంటూ బోర్డులు కూడా పాతారు. ఈ హెచ్చరికలను రొయ్యల సాగుదారులు కనీసం పట్టించుకునే దాఖలాలు కనిపించడం లేదు. ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా ఆక్రమణదారుల్లో మార్పు రాకపోవడం విశేషం. అయితే ఇదంతా రెవెన్యూ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడం వల్లే రొయ్యల సాగుదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. అనాధికారికంగా రొయ్యలసాగుతో ఆక్రమణదారులు లక్షలాది రూపాయలు ఆర్జిస్తుంటే రేయింబవళ్లు శ్రమించే రైతన్నకు ముంపు భయం వెంటాడుతోంది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు అక్రమంగా సాగుచేస్తున్న రొయ్యల చెరువులను తొలగించి తమకు న్యాయం చేయాలని మండల రైతులు విన్నవించుకుంటున్నారు.



రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

భక్తుల ఇలవేల్పు జగన్నాథస్వామి

భక్తి

(కోటబొమ్మాళి)

కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా హరిశ్చంద్రపురంలో కొలువైన జగన్నాథస్వామి నిత్య పూజలందుకుంటున్నాడు. ఈ గ్రామం మీదుగా కాలిబాటన పూరీకి వెళ్తున్న కొంత మంది బ్రాహ్మణులు ఇక్కడ కొద్ది రోజులు విడిది చేశారు. ఈ గ్రామ ప్రజలకు భక్తి ప్రపత్తులు కలిగించాలనే ఉద్దేశంతో ఇక్కడ జగన్నాథస్వామి ఆలయాన్ని నిర్మించారు. అలాగే ఒక చెరువును కూడా తవ్వించారు. అయితే తిరిగి వచ్చేటప్పుడు మళ్లీ ఇక్కడ పూజాదికాలు నిర్వహిస్తామని చెప్పి పూరీ వెళ్లిన ఆ బ్రాహ్మణులు తిరిగిరాలేదు. అప్పటి నుంచి ఈ ప్రాంత ప్రజలు ఈ జగన్నాథస్వామి ఆలయాన్ని పూరీగా భావించి ప్రతి ఏడాది జూన్‌లో వారం రోజుల పాటు రథయాత్ర నిర్వహించి భక్తిశ్రద్ధలతో కొలుచుకుంటున్నారు.



భక్తుల పూజలందుకుంటున్న జగన్నాథస్వామి

13న టెక్కలిలో జిల్లాస్థాయి చెస్‌పోటీలు

శ్రీకాకుళం సిటీ: జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13న ఆదివారం ఉదయం 9:30 గంటలనుంచి టెక్కలిలో జిల్లాస్థాయి ఓపెన్, పాఠశాలస్థాయి చదరంగం పోటీలు నిర్వహించనున్నట్టు ఆ సంఘ జిల్లాకార్యదర్శి సనపల భీమారావు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందినవారికి రూ. 3వేలు నగదు, మెమెంటోలు బహూకరిస్తామన్నారు. పవర్‌స్టార్ అభిమానుల సౌజన్యంతో భోజనసౌకర్యాలు కల్పిస్తారన్నారు. అన్ని వయస్సులవారు పాల్గొనవచ్చున అండర్ -11 క్రీడాకారులకు రాష్ట్రస్థాయి ఎంపికలు నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9912559735కు సంప్రదించాలన్నారు.

పాముకాటుతో వ్యక్తికి అస్వస్థత

రేగిడి: మండలంలోని సంకిలి గ్రామానికి చెందిన ఉర్లాపు రమణ గురువారం పాముకాటుతో అస్వస్థతకు గురయ్యాడు. ఉదయం పొలం పనులకు వెళ్లడంతో పాముకాటు వేసింది. దీంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. తోటి కూలీలు పరిస్థితిని గమనించి కుటుంబ సభ్యులకు విషయాన్ని చేరవేశారు. 108 వాహన సహాయంతో పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించడంతో అక్కడ వైద్యులు చికిత్స చేసి, పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

మూడు లారీలు, ట్రాక్టర్, జేసీబీ సీజ్

సాపురం(శ్రీకాకుళం రూరల్): ఇసుక అక్రమంగా తరలిస్తున్న 3 లారీలు, ఒక జేసీబీ, ఒక ట్రాక్టర్‌ను రెవెన్యూ సిబ్బంది గురువారం సాపురం సమీపంలో సీజ్ చేశారు. రాగోలు, గూడేం, సాపురాం సమీపంలో ఇసుక పోగులు పోసి అక్రమ రవాణా చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో ఆర్ఐ లింగరాజు ఆధ్వర్యంలో గురవారం సాయంత్రం ఆకస్మిక దాడులు నిర్వహించగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, లోడింగ్ చేస్తున్న జేసీబీ, మూడు లారీలు పట్టుబడ్డాయి. వీటిని రూరల్ పోలీసులకు అప్పగించారు. వీఆర్వోలు వరలక్ష్మి, ప్రసాద్, అప్పలనాయుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కదం తొక్కిన విద్యార్థులు

- విద్యారంగ సమస్యలపై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా
- జిల్లా వ్యాప్తంగా మూతపడిన విద్యాసంస్థలు



నినాదాలు చేస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం సిటీ: విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో గురువారం బంద్ చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి ఎం.కనకారావు, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.వినోద్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఎం.యుగంధర్, పీడీఎస్‌యూ జిల్లాకార్యదర్శి వై.పద్మావతి ర్యాలీలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న కారణంగా పాఠశాలలు, వసతిగృహాలు మూసివేయడం దారుణమన్నారు. మౌలిక వసతులు కల్పించి విద్యారంగాన్ని పటిష్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగుమీడియం ఎత్తివేయాలన్న ప్రతిపాదన వెంటనే విరమించుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాలు, రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. పెరిగిన ఫీజులకు అనుగుణంగా ఉపకారవేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మెస్, కాస్మోటిక్ చార్జీలు చాలక, పౌష్టికాహారం అందక అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, లెక్చరర్స్, నాన్‌టీచింగ్ స్టాఫ్‌ని వెంటనే భర్తీ చేయాలన్నారు. ర్యాలీలో పలు నినాదాలు చేశారు. విద్యాలయాలకు వెళ్లి మూసివేయించారు. ఈ ఆందోళనా కార్యక్రమాల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి ఎం.అరుణ, జిల్లాకమిటీ సభ్యులు టి.రాజశేఖర్, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆంధ్రా - ఒడిశా మధ్య రాకపోకలకు అంతరాయం



వర్షాలకు కొట్టుకుపోయిన తాత్కాలిక వంతెన

భామిని: మండలంలో బత్తిలి నుంచి ఒడిశాలోని గుణుపూర్ తదితర ప్రాంతాలకు బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఒడిశాలోని జగన్నాథపురం సమీపంలో బల్లగెడ్డపై నిర్మించిన తాత్కాలిక వంతెన వర్షాలకు కొట్టుకుపోయింది. దీంతో గురువారం బత్తిలి నుంచి గుణుపూర్, రాయగఢ, గుమడ, పర్లాకిమిడి తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగించాల్సిన బస్సులు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొంత మంది జగన్నాథపురం వరకు నడిచివెళ్లి గుణుపూర్ ఇతరప్రాంతాలకు రాకపోకలు సాగించారు. బల్లగెడ్డపై ఒడిశా సర్కార్ చేపడుతున్న వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సరిహద్దు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ వంతెన లేక గుణుపూర్, భామినిలో చదువుతున్న విద్యార్థులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అరసవల్లి హుండీ లెక్కింపులో 'చేతివాటం'పై విచారణ



ఉద్యోగితో మాట్లాడుతున్న ఎస్ఐ చిన్నంనాయుడు

అరసవల్లి: అరసవల్లిసూర్యనారాయణ స్వామివారి దేవస్థానంలో బుధవారం జరిగిన ఘటనపై పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. గురువారం శ్రీకాకుళం ఒకటో పట్టణ ఎస్ఐ చిన్నంనాయుడు ఆలయ సిబ్బందిని విచారించారు. హుండీ లెక్కింపులో ఎంతమంది పాల్గొన్నారు. ఎవరెవరు, ఎక్కడి నుంచి వచ్చారు.. వారి పేర్లు, వివరాలు నమోదు చేశారా.. అని ప్రశ్నించారు. హుండీ లెక్కింపులు జరుగుతున్నప్పుడు ఉపయోగించే రిజిస్టర్‌లను పరిశీలించారు. సీసీ ఫుటేజీని అందుబాటులో ఉంచాలని ఆలయ సిబ్బందిని ఆదేశించారు. చేతివాటం ప్రదర్శించి దొరికిన ముగ్గురు వివరాలను రిజిస్టర్ నుంచి సేకరించారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ

మందస:దివ్యాంగులు ఫిజియోథెరపీ వినియోగించుకోవాలని వైద్యుడు బాలకృష్ణ తెలిపారు. స్థానిక విద్యావనరుల కేంద్రంలో గురువారం చిన్నారులకు ఫిజియోథెరపీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐఈడీలు ప్రసాదరావు, అంబిక పాల్గొన్నారు.


ఫిజియోథెరపీ నిర్వహిస్తున్న వైద్యుడు

పశుగ్రాసం పెంపకానికి ప్రోత్సాహం
వెలుగు పథకం జిల్లా మేనేజర్ రామ్మోహనరావు



మందస:వెలుగు ద్వారా పశుగ్రాసం పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆ పథకం జిల్లా మేనేజర్ సీహెచ్. రామ్మోహనరావు తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం సీసీలు, సీఎఫ్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో బాలిగాం, భిన్నల, కుంటికోట, పొత్తంగిల్లో గడ్డి పెంపకానికి 14 మంది రైతులకు ఎంపికచేసినట్లు తెలిపారు. ఎకరా భూమి ఉన్న రైతులు గడ్డి పెంపకానికి దరఖాస్తు చేసుకుంటే రూ.లక్ష వరకు ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. ఎకరాలో మేలు రకం గడ్డి పెంచుకుంటే లక్ష కిలోల వరకు పచ్చగడ్డి వస్తుందని, రైతులు సొంతానికి వాడుకోవడంతోపాటు అమ్ముకోవడానికి వీలు ఉంటుందని తెలిపారు. ఎకరా విస్తీర్ణం, నీటి సదుపాయం ఉన్న రైతులు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. ప్రతి పంచాయతీలో ఉద్యానవనశాఖ ద్వారా మొక్కల పెంపకానికి వాటిని సంరక్షిచుకోవడానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ఎ.లలిత పాల్గొన్నారు.

నేడు రైతుసేవలో రెవెన్యూశాఖ

మందస/హరిపురం:మండలంలోని భైరిసారంగపురం, ఆర్కెపురం, సందిగాం, కొంకడాపుట్టి, కిల్లోయి గ్రామాల్లో శుక్రవారం రైతుసేవలో రెవిన్యూశాఖ గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్యామసుందరరావు ఒక ప్రకటనలో తెలిపారు.రెండు బృందాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ సదస్సుల్లో సమస్యలను రైతులు పరిష్కరించుకోవాలని కోరారు.

ప్రతి రైతుకూ అడంగల్ అవసరం

అనంతరగిరి(పూండి):భూమి ఉన్న ప్రతి రైతుకు అడంగల్ పత్రాలు అవసరమని, రైతుల భూముల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచుకోవాలని తహసీల్దార్ ఎస్.రమణయ్య తెలిపారు. గురువారం వజ్రపుకొత్తూరు మండలంలోనిఅనంతగిరి, వెంకటాపురం, ఉంద్రుకుడియా, బెండి గ్రామాల్లో రైతులతో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమల అమ్మకాలు, కొనుగోలు, రుణాలు పొందడానికి అడంగల్ అవసరమని తెలిపారు.కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్‌కుమార్, రవి, ప్రసాద్, సర్వేయర్ తిరుపతిరావు పాల్గొన్నారు.

పేదలకు వరం చంద్రన్న బీమా

అమలపాడు(పూండి):చంద్రన్నబీమా పేదలకువరమని అమలపాడు సర్పంచ్ దున్నతులసి తెలిపారు. ఇటీవల మృతిచెందిన బచ్చల చిన్నారావు భార్య రాములమ్మకు రూ.ఐదువేలు చంద్రన్నబీమా నగదు అందజేశారు.కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీసభ్యుడు షణ్ముఖరావు, సీఎఫ్‌వో పద్మవేణమ్మ, భీమామిత్ర లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

రుబెల్లా, తట్టు టీకాలు వేయించండి

పూడిజగన్నాథపురం(పూండి):రుబెల్లా, తట్టు టీకాలు వేయించాలని వజ్రపుకొత్తూరు పీహెచ్‌సీ వైద్యాధికారి మద్దిల సంపతరావు తెలిపారు. గురువారం వజ్రపుకొత్తూరు మండలంలోని పూడిజగన్నాథపురం, కొండపూరు, దుక్కవానిపేట, బెజ్జివానిపేట, మురిపింటివానిపేట, గొల్లజగన్నాథపురం,నూకలవానిపేట,చిన్నపల్లిఊరు, దున్నవానిపేట, గర్తవానిపేట పాఠశాలల్లో రుబెల్లా, తట్టువ్యాధులకు సంబంధించి ఎంఆర్ టీకాలు వేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో జామి శ్యామలరావు, ఏఎన్ఎం కృష్ణవేణి, దుంపల ధర్మారావు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమమే ధ్యేయం
జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి శ్రీదేవి

కుంటికోట(హరిపురం): బీసీ సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థుల సంక్షేమమే వార్డెన్లు ధ్యేయంగా పనిచేయాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీదేవి తెలిపారు. మందస మండలంలోని కుంటికోట వైటీసీలో గురువారం ఏర్పాటుచేసినశిక్షణ కార్యక్రమంలో వార్డెన్ల విధులు, బాధ్యతలు వివరించారు.జాబ్‌చార్ట్, మెనూ ప్రకారం విధులు నిర్వహించి భోజనాలు పెట్టేలా ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. విశ్రాంత ఎస్టీవో డి.సింహాచలం బిల్లులు నిర్వహణ, కార్యాలయ పనులు శిక్షణ ఇచ్చారు. విద్యార్థుల మెస్ బిల్లుల నుంచి సిబ్బంది జీతాల బిల్లులు ఎలా నిర్వహించాలో వివరించారు. కార్యక్రమంలో జిల్లా హెచ్‌ఆర్‌డీ మేనేజర్ మోహనరావు, వైటీసీ మేనేజర్ రామునాయుడు, బీసీ సంక్షేమ శాఖ వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.

నీటి తొట్టెలు నిరుపయోగం


దేవుపురంలో నిర్మించిన పశువుల నీటి తొట్టె


సిరిపురం-మహాదేవిపురంలో ఇలా నిరుపయోగం

- వాటర్‌షెడ్ పథక లక్ష్యానికి తూట్లు
- పశువులు లేని గ్రామాల్లో నిర్మాణం
- ఇదీ పలాస నియోజకవర్గంలో దుస్థితి

మారుమూల గ్రామాల్లో పశువుల దాహార్తి తీర్చేందుకు నిర్మించిన పశువుల తొట్టెలు నిరుపయోగంగా మారాయి. వాటర్‌షెడ్ పథక లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నాయి. నీటి సదుపాయం లేక కొన్ని.. నాణ్యతా లోపంతో మరికొన్ని.. పశువులు లేని చోట ఇంకొన్ని ఇలా పలాస నియోజకవర్గంలో 490కిపైగా నిర్మించగా, కనీసం పదికూడా వినియోగంలో లేని దుస్థితి నెలకొంది.

హరిపురం:పలాస నియోజకవర్గంలో మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో పదేళ్ల కిందట 58 నీటితొట్టెలు నిర్మించారు. లక్షలాది రూపాయలు వెచ్చించి బహాడపల్లి, నారాయణపురం, దున్నూరు, బిన్నల, గంగువాడ, బేతాళపురం తదితర గ్రామాల్లో నిర్మించి తొట్టెలు నిరుపయోగంగా మారాయి. రెండేళ్లగా వాటర్‌షెడ్ పథకం కింద మూడు మండలాల్లో 490 నీటి తొట్టెలను నిర్మించారు.ప్రస్తుతం నిర్మించిన నెలరోజులకే కొన్ని శిథిలమై, నీటి సదుపాయం లేక మరికొన్ని నిరుపయోగంగా మారి దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. వీటిలో అధికంగా నీటి సౌకర్యంలేక వృథాగా మిగిలిపోయాయని స్థానికులు చెబుతున్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు నిధుల వినియోగించి జేబులు నింపుకొనేందుకు తప్ప వీటితో ఎటువంటి ప్రయోజనం లేదని వాపోతున్నారు.

రూ. కోట్లు వృథా..

కొండలోగాం, అంబుగాం వాటర్‌షెడ్ పరిధిలో అధిక సంఖ్యలో నీటితొట్టెలు నిర్మించారు. ఆయా ప్రాంతాల పరిధిలో స్థానికనాయకులు కాంట్రాక్టర్లగా అవతారం ఎత్తిదొరికినంత నొక్కేశారన్న ఆరోప ణలు వినిపిస్తున్నాయి. ఒక్కో నీటితొట్టెకు రూ.25 వేలు నిధులు ఖర్చు చేశారు. ఈలెక్కన సుమారు రూ.కోటీ ఇరవై ఐదు లక్షలకుపైగా వీటికోసం ఖర్చుచేశారు. కట్టాం.. బిల్లులు చేసుకున్నాం.. అనే మాట తప్ప ఎక్క

డా ఉపయోగించిన దాఖలాలు లేవు.ఇప్పటికైనా అధికారులు స్పందిం చి పూర్తిస్థాయిలో పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్లతో ఆయా నీటి తొట్టెలకు మరమ్మ తులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

పరిశీలించి చర్యలు..



నీటి తొట్టెలు నిర్మించిన తర్వాత అన్ని సదుపాయాలు కల్పించాలి. నాణ్యతా లోపంలేకుండా నీటి సదుపాయం కల్పిస్తే రైతులు, పశువులకు, ఉపయోగకరం. మారుమూల ప్రాంతాల్లో నిర్మిస్తే ప్రయోజనం ఉండదు. మండలంలో అన్ని గ్రామాలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

-పి.చంద్రకుమారి, ఎంపీడీవో, మందస

నిరుపయోగంగా...



గ్రామాల్లో నిర్మించిన నీటితొట్టెలు ఎటువంటి ప్రయోజనంలేకపోగా.. నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాల్లో పట్టుమని పది పశువులు లేని చోట వేలాది రూపాయల వ్యయంతో వీటిని నిర్మించగా, వృథాగా మారాయి. ప్రతి గ్రామంలోనూ నిరుయోగంగా ఉన్నవే దర్శనమిస్తున్నాయి.

-ఎస్.శీలమ్మ, ఎంపీటీసీ, జిల్లుండ

నాయకులే కాంట్రాక్టర్లు...



నీటితొట్టెల పేరుతో అధికారులు, గ్రామస్థాయి నాయకులు కాంట్రాక్టర్ల అవతారమెత్తి నిధులు వ్యయంచేసి రూ.లక్షల్లో జేబులు నింపుకొన్నారు. దీంతో ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో చేపట్టిన పథకం నీరుగారిపోయింది. గ్రామాల్లో పదుల సంఖ్యలో ఇవి దర్శనమిస్తున్నాయి.

-కర్రి గోపాలకృష్ణ, సర్పంచ్, జీఆర్‌పురం

అధికారులు పరిశీలించి...



నిధులు వచ్చాయి.. నిర్మించాలి.. నిర్మించారు.. కానీ అవి ఎంతవరకు రైతులకు ఉపయోగపడుతున్నాయో.. కనీసం అధికారులు పరిశీలించడంలేదు. వాటర్‌షెడ్ పథకం కింద వేలాది రూపాయలు దుర్వినియోగమయ్యాయి. వీటిపై జిల్లాస్థాయి అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాలి.

-సీహెచ్ గణపతి, పితాతొళి









పొదుపు సంఘానికి రుణం పంపిణీ

రాజమ్మకాలనీ(పలాస):స్థానిక 22 వార్డుకు చెందిన భారత మాత పొదుపు సంఘానికి రూ.నాలుగు లక్షల రుణాన్ని చైర్మన్ కోత పూర్ణచంద్రరావు గురువారం అందజేశారు.మహిళల ఆర్థిక పురోగాభివృద్ధికి ఈ రుణం ఎంతోగానో ఉపయోగపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో బల్లయ్య, బల్లశ్రీను,పృధ్వి పాల్గొన్నారు.



మహిళా సంఘానికి రుణం అందజేస్తున్న పూర్ణచంద్రరావు

16న అగ్రిగోల్డ్ బాధితుల బస్సుయాత్ర

పలాస: అగ్రిగోల్డ్ బాధితులు ఈనెల 16న రాష్ట్ర అగ్రిగోల్డ్ ఖాతాదారులు, ఏజెంట్లసంఘం పిలుపు మేరకు బస్సుయాత్ర నిర్వహించనున్నట్లు ఆసంఘ నాయకులు ఈవీ నాయుడు, ఎం.జయసింహ, ఎం. లక్ష్మణమూర్తి, నాయకులు సీహెచ్.కాళిదాసు, కె.లోకనాధం, రమేష్ చంద్రపాత్రో, లక్ష్మీనారాయణపాత్రో, జి.ఈశ్వరరావు, కొంచాడ దుర్యోధనరావు, ఎన్.ధనుంజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇచ్ఛాపురం నుంచి ఈ యాత్ర ప్రారంభిస్తున్నామని, సోంపేట, పలాస, టెక్కలి, శ్రీకాకుళం, పాలకొండ పట్టణాల్లో సమావేశాలు కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

రుణాలకు ఇంటర్వ్యూలు

వజ్రపుకొత్తూరు:బీసీ, ఎస్సీ, ఎస్టీ సబ్సిడీ రుణాలకు గురువారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 614 మంది దరఖాస్తు చేసుకోగా, 326 మంది హాజరైనట్లు ఎంపీడీవో తిరుమలరావు తెలిపారు. 2016-17, 2017-18 సంవత్సరాలకుగాను మండలానికి 135 యూనిట్లు మంజూరయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ వసంతరావు, అక్కుపల్లి, వజ్రపుకొత్తూరు, దేవునల్తాడ, పల్లిసారధి, పూండి బ్యాంక్ మేనేజర్లు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా నమోదు చేయండి

వజ్రపుకొత్తూరు:అర్హులందరికీ చంద్రన్నబీమామంజూరు చేయాలని ఎంపీపీ గొరకల వసంతరావు కోరారు.గురువారం వెలుగు భవనం కార్యాలయంలో ఏపీఎం ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ మహిళా రుణాలను సకాలంలో చెల్లించే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ రమణారావు, టీడీపీ మండలాధ్యక్షుడు గోవింద పాపారావు, ఎంపీటీసీ సభ్యుడు ఇరోతు హేమంతరాజు పాల్గొన్నారు.

శివాజీని విమర్శించే స్థాయి సీదిరికి లేదు

వజ్రపుకొత్తూరు:పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీని విమర్శించే స్థాయి వైసీపీ నాయకుడు సీదిరి అప్పలరాజుకు లేదని ఎంపీపీ గొరకల వసంతరావు, టీడీపీ మండలాధ్యక్షుడు గోవింద పాపారావు తెలిపారు.గురువారం వజ్రపుకొత్తూరులో వారు విలేఖరులతో మాట్లాడుతూ మండల ఎల్లలు కూడా తెలియని అప్పలరాజు అభివృద్ధిపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మూడేళ్లలో జరిగిన అభివృద్ధి చూసి ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారని, ఇటువంటి విమర్శలు చేసేముందు వాస్తవాలు తెలుసుకోవాలని హితవుపలికారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు హేమంతరావు పాల్గొన్నారు.

పాముల మణి పేరుతో దోపిడీ

తర్లాగడిఊరు(వజ్రపుకొత్తూరు):పాముకాటువేస్తే కాటు వద్ద మణి ఉంచితే విషం పీల్చుకొని ప్రాణాపాయం తప్పించవచ్చని ఓ ముఠా కొద్దిరోజులుగా తర్లాగడిఊరు, ధర్మపురం, గరుడభద్ర, మర్రిపాడు, అక్కుపల్లి తదితర తీరప్రాంతాల్లో దోపిడీకి పాల్పడుతోంది. ఒక్కోక్కరి నుంచి రూ.రెండు వేలు వసూళ్లు చేస్తోంది. ఇప్పటికే మోసపోయిన కొంతమంది అవమానానికి గురవుతామోనని ఈ విషయం బయటకు చెప్పడం లేదు. వాస్తవానికి పాము తలలో ఎటువంటి మణి ఉండదని, జంతు సంరక్షణ అధికారులు చెబుతుండగా ఈ ముఠా మాత్రం పాము తలనుంచి మణి తీస్తు అమ్ముతున్నారని స్థానికులు చెబుతున్నారు.

ఎంఆర్ వ్యాక్షిన్‌తో సంపూర్ణ ఆరోగ్యం

గాంధీనగర్(పలాస):రుబెల్లా, మిజెల్స్(ఎంఆర్) వ్యాక్షిన్ పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు దోహదంచేస్తాయని వెంకటాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి కె.మనోహర్ తెలిపారు. గురువారం స్థానిక గాంధీనగర్ లిటిల్ కిడ్స్ ప్లేస్కూల్‌లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందరికి ఆరోగ్యం అందించాలన్న ఉద్దేశంతో ఉచితంగా ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కరస్పాండెంట్ బోర శిరీషారెడ్డి, డైరక్టర్ బోర కృష్ణారావు పాల్గొన్నారు.



విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

విద్యా రంగం నిర్వీర్యం

- కార్పొరేట్ శక్తులతో చేతులు కలిపిన ప్రభుత్వాలు
- పీడీఎస్‌యూ నాయకులు
- ప్రశాంతంగా విద్యాసంస్థల బంద్

పలాస:కార్పొరేట్ శక్తులతో చేతులు కలిపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని పీడీఎస్‌యూ నాయకులు ఎస్.రంభ, డి.మల్లిక దుయ్యబట్టారు.గురువారం జంటపట్టణాల్లో పీడీఎస్‌యూఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయమంతమైంది.ఈ సందర్భంగా విద్యార్థులతోప్రభుత్వ జూనియర్‌కళాశాల నుంచి ఇందిరాచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేటువిద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కార్పొరేట్‌సంస్థల లబ్ధికోసంప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లు,రీయింబర్స్‌మెంట్, హాస్టళ్లలో మెస్‌చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.



పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఎవరు అవినీతిపరులో తేల్చుకుందాం రా..!

తాతయ్య ఆరోపణలపై ప్రతి సవాల్ విసిరిన యూనియన్ నాయకులు

పలాస:వ్యక్తిగత ద్వేషంతో కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి అంబటి కృష్ణమూర్తిని కొన్ని రాజకీయశక్తులతో చేతులుకలిపి బయటకు పంపించడానికే కోశాధికారిగా ఉన్న బొమ్మాళి తాతయ్య అవినీతి ఆరోపణలు చేస్తున్నారని క్యాష్యూ లేబర్, రైస్ మిల్లర్ల లేబర్ యూనియన్ అధ్యక్షుడు బొంపల్ల సింహాచలం, గౌరవాధ్యక్షుడు కోనేరు భీమారావు, ఆడిట్ కమిటీ సభ్యులు గంట లక్ష్మీనారాయణ, సలహాదారుడు ఇప్పిలి శ్రీరాములు,జె.రాజు,ఎస్.సత్యనారాయణ,వి.కృష్ణారావు, నర్తు వల్లయ్య, సప్ప ధనరాజు, పెంట అసిరినాయుడు, జోగి మోహనరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికుల సమక్షంలో ఎవరు అవినీతిపరులో తేల్చుకుందామని ప్రతిసవాల్ విసిరారు. కార్మికుల ఆమోదంతోనే యూనియన్ సంక్షేమం, అభివృద్ధి జరిగేదని, డబ్బులు మిగల్చడం వల్లే 2000లో రూ. మూడు లక్షల విలువైన స్థలాన్ని కొనుగోలుచేశామని, ప్రస్తుతం దాని విలువ రూ.90 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. వచ్చిన రాబడిలో రూ.30 లక్షలు కార్యాలయం నిర్మాణం, పాత కార్యాలయం మరమ్మతుల కోసం వెచ్చించినట్లు పేర్కొన్నారు. 1995లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో జీడి కార్మికులు మృతి చెందగా రూ.60వేలు వరకు ఖర్చు చేశామని తెలిపారు. బాలకార్మిక పాఠశాల నిర్వహించిన సమయంలో డీఆర్‌డీఏ స్వయంగా వాటి నిధుల ఖర్చులు చూసుకొనేదని, వాటి వ్యవహారంలో కార్మిక సంఘానికి సంబంధం లేదన్న విషయం తాతయ్యకు తెలియకపోవడంపై విచారం వ్యక్తంచేశారు. కార్మికుల పుస్తకాలు మాయం చేయాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేశారు.

సొమ్ము స్వాహా అన్యాయం...

కార్మికసంఘ కార్యదర్శి కృష్ణమూర్తిపై కోశాధికారి తాతయ్య చేసిన పత్రికా ప్రకటన చూసి తాము ఆశ్చర్యానికి గురయ్యామని, ఈవ్యవహారంలో సొమ్ము లు స్వాహా చేయడం అన్యాయమని క్యాష్యూలేబర్ అసోసియేషన్, సీఐటీయూ నాయకులు పి.రాజారావు, అంబటి ఆనందరావు, ఎన్.గణపతి ఒక ప్రకటనలో తెలిపారు. యూనియన్ రిజిస్ట్రేషన్ లేకుండా స్వతంత్ర సంఘంగా రూ.లక్షలు వసూళ్లు చేసి దుర్వినియోగం చేయడం న్యాయం కాదని వారు పేర్కొన్నారు.

భూ వివరాలు కంప్యూటర్‌లో పొందుపరచండి

కేదారిపురం(పలాస):రైతులు తమ భూములను కంప్యూటర్‌లో పొందుపరుచుకోవాలని పలాస తహసీల్దార్ కళ్యాణచక్రవర్తి కోరారు. గురువారం రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా కేదారిపురంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రతిరైతు భూమి కంప్యూటర్‌లో పొందుపరచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.ఫల్గుణరావు, ఆర్ఐ వి.గిరిరాజు, వీఆర్వో సింహాచలం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళ్యాణచక్రవర్తి

రైతు సమస్యల పరిష్కారవేదిక ...

పితాతోళి(హరిపురం): రెవెన్యూ సదస్సులు రైతుల సమస్యల పరిష్కారానికి వేదికలని తహసీల్దార్ డి.శ్యామసుందరరావు తెలిపారు.మందస మండలంలోని పితాతొలి, డబారు, పుచ్చపాడు, సింగుపురం, నువాగాంల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.కార్యక్రమంలోఆర్‌ఐలు అమర్‌నాథ్,సునంద, భోగేశ్వరరావుపాల్గొన్నారు.

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--ఫిదా

రవిశంకర్-నక్షత్రం

భాస్కరరామ-జయజానకి నాయక

శ్రీవెంకటేశ్వర-నేనే రాజు నేనే మంత్రి

అన్నపూర్ణ-లై

మందస

మహేంద్ర...లై



యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

సాయికాలనీ(పలాస):సామాజిక స్పృహ లక్ష్యంగా పనిచేయాలని యూటీఎఫ్ జిల్లా నాయకుడు ఎల్.వెంకటాచలం తెలిపారు.గురువారంసాయికాలనీ పాఠశాల ఆవరణలో యూటీఎఫ్ 44వ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పి.సంజయ్‌కుమార్, ఎల్.డిల్లేశ్వరరావు, ఎం.కిరణ్ కుమార్, జి.మధుసూధనరావు, జి.నాగేశ్వరరావు, బి.నాగేశ్వరరావు, తిరుపతిరావు, పి.శశిధరవర్మ, బి.అశ్వని పాల్గొన్నారు.

204 మందికి వైద్య పరీక్షలు

సొండిపూడి(హరిపురం): మందస మండలంలోని హరిపురం క్లస్టర్ పరిధిలో సొండిపూడి, సిద్దిగాంల్లో గురువారం 204 మందికి వైద్యసేవలు అందజేశారు. కార్యక్రమంలోవైద్యాధికారి రామచంద్రమహంతి, వైద్యసిబ్బంది మోహనరావు, వెంకట్, ప్రదీప్, నారాయణరావు పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రయోజనం

రట్టి(హరిపురం):ప్రతిపక్ష నేత, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ప్రకటించిన నవరత్నాలతో ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని వైసీపీ జిల్లా ప్రధానకార్యదర్శి మెట్ట కుమారస్వామి తెలిపారు. గురువారం మందస మండలంలోని బేతాళపురం పంచాయతీ రట్టిలో ఏర్పాటుచేసిన సమావేశంలో తొమ్మిది అంశాల గురించి వివరించారు. అనంతరం బేతాపురం పంచాయతీ బూత్‌కమిటీ అధ్యక్షుడిగాతుంబనాధంతో పాటుపదిమంది సభ్యులను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో నాయకులు సింహాద్రి, కూర్మారావు పాల్గొన్నారు.



నవరత్నాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న మెట్టకుమారస్వామి

దేవునల్తాడలో నేస్తరిక సంబరాల సందడి



నేస్తరికాలు కట్టుకుంటున్న దృశ్యం

దేవునల్తాడ(పూండి):వజ్రపుకొత్తూరు మండలంలోని దేవునల్తాడలో నేస్తరిక సంబరాలు గురువారం సందడిగా జరిగాయి. పూర్వీకుల నుంచి గ్రామస్తులంతా ఆరోగ్యం, గొడవలు లేకుండా ఐక్యంగా ఉండేందుకు నేస్తరిక సంబరాలు నిర్వహిస్తుండడం ఆనవాయితీగా వస్తోంది.ఏటా శ్రావణమాసంలో నాలుగో గురువారం ఈ వేడుకను గ్రామపెద్దలు ముహుర్తాన్ని ఖరారు చేసి నిర్వహించడం విశేషం. మొఖరు(బావబావమరుదులు), మిత్రవ్వలు(అక్కాచెల్లెలు వరుస), బొన్నిలు(వదినలు) అని సంబోధిస్తు నేస్తరికాలు చేస్తారు. ఈ వరుసకు వచ్చిన వారే నేస్తరికాలు చేయడం విశేషం.ఈ నేస్తరికాల సంబంధాలు విడదీయరాని స్నేహంగా ఉండిపోతాయి. బుడగొట్ల, రామారావుపేట, నాగళ్ల నాగేశ్వరరావుపేట ఇళ్ల మధ్యే నేస్తరికాల సంబరాలు ప్రారంభం కాగా తర్వాతకాలంలో గ్రామంలో అన్ని ఇళ్లల్లో పెద్దల సహకారంతో జరుగుతున్నాయి. ఐక్యమత్యానికి, సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ఈ సంబరాలకు 50 ఏళ్ల చరిత్ర ఉందని సర్పంచ్ సీదిరి చిరంజీవులు, మాజీ సర్పంచ్ అమర అప్పారావు తెలిపారు.

రేపు అంతర్జాతీయ యువజనోత్సవాలు

శ్రీకాకుళం సిటీ:ఎచ్చెర్ల మండలంలోని చిలకపాలెం శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ యువజన దినోత్సవం నిర్వహించనున్నట్లుసెట్‌శ్రీ ముఖ్యకార్యనిర్వహణాధికారి బీవీ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా యువత - శాంతినిర్మాణం అంశంపై చర్చ, 2కె రన్, పోస్టర్ డిజైనింగ్, వక్తృత్వపోటీలు, యువత భవిష్యత్ లక్ష్యంపై ముఖాముఖి, యువత -శాంతి నిర్మాణం, సామరస్యం అంశంపై భావవ్యక్తీకరణ, నృత్యం, సంగీతం, నాటికలు, జీవనశైలిపై సాంస్కృతిక కార్యక్రమాలు, రక్తదానం, అవయవదానం, మత్తుమందుల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహనకార్యక్రమాలు నిర్వహించను న్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు చెందిన యువతపెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయండి

● **దళితహక్కుల పరిరక్షణ సమితి డిమాండ్**

శ్రీకాకుళం సిటీ:ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు బేసి మోహనరావు డిమాండ్ చేశారు. గురువారం శ్రీకాకుళంలోని ఇల్లీసుపురంలో అంబేద్కర్ సమావేశ మందిరంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణాల చేతుల్లో చాలామంది దళిత భూములు ఉన్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. దళితులపై దాడులుచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వృద్ధాప్య, వితంతు పింఛన్లు ఇవ్వకపోవడంతో ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, కళాశాలలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సీట్లు పెంచాలని డిమాండ్‌చేశారు. ఈ సమస్యలపై నివేదిక తయారుచేసి ఐక్యఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సమితిప్రతినిధులు బడియా కామరాజు, అపోలు ప్రతాప్, గవరయ్య, కలివరపు సింహాచలం, సూర్యనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోహనరావు

పోలీసు ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారని దాడి

నారాయణవలస(కోటబొమ్మాళి):మండలంలోని నారాయణవలస వారపుసంతలో జరుగుతున్న పశువుల అక్రమ రవాణాతో పాటు పలు అక్రమాలపై కొంతమంది పోలీసులకు ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారని సంత కాంట్రాక్టర్లు కొంతమంది అనుమానితులైన యువకులపై దాడిచేసినట్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందింది. ఈ మేరకు స్థానిక ఎస్‌ఐ జి.నారాయణస్వామి ఆధ్వర్యంలో గురువారంరాత్రి దర్యాప్తు ప్రారంభించారు. అయితే టెక్కలి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకుడు హనుమంతు ఉదయభాస్కర్ ఈ విషయంపై స్పందిస్తూ సంత ప్రాంతానికి చేరుకొని నిందితులను శిక్షించాలని డిమాండ్‌చేస్తూ అధికారులపై ఒత్తిడి తెచ్చారు. ఈ మేరకు స్థానిక ఎస్‌ఐ నారాయణస్వామి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సిఫారసులకు చెల్లు చీటీ

పారదర్శకతతోనే స్వాతంత్ర్య దినోత్సవం అవార్డుల ఎంపిక : కలెక్టర్ ఆదేశం

శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని అందజేసే అవార్డుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ధనుంజయరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. సిఫారసులకే పెద్దపీటవేస్తున్నారని బహిరంగంగా విమర్శలొస్తున్న నేపథ్యంలో ఈఏడాది శాఖల వారీగా అవార్డుల ఎంపికలో కచ్చితంగా ఉత్తమ సేవలందించే వారికే ప్రాధాన్యం ఇవ్వాలన్న ఉద్దేశంతో ఉన్నారు. ఈ ఏడాది సిఫారసులకు కాలం చెల్లిందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల నుంచి ఉత్తమసేవకుల జాబితా కలెక్టరేట్‌లో హెచ్ సెక్షన్‌కు చేరుతున్నాయి. వందలాది సంఖ్యలో కాకుండా వడపోత జరగనుందని ఉద్యోగులు చెబుతున్నారు.

ఒడిశాలో ఆంధ్ర ఎండీఎం గుడ్లు



పర్లాకిమిడి: ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు సరఫరా చేస్తున్న గుడ్లు ఒడిశాలో విక్రయిస్తున్నారు. పర్లాకిమిడి మున్సిపాల్టీలోని ఆరో వార్డులో ఎవరో గుర్తుతెలియని ఓ దళారి కారుచౌకగా అమ్మిన ఘటన గురువారం చోటు చేసుకొంది. ఒక గుడ్డు రూ.ఐదుకు కాగా వారు మాత్రం రూ.2.50కే అమ్మడంతో ప్రజలు ఎగబడి కొనుగోలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐసీడీఎస్ విభాగం సరఫరాచేసినట్లు ఈ గుడ్లపై రాసిఉంది.

విద్యార్థి ఆత్మహత్య

పర్లాకిమిడి:స్థానిక చిత్రికవీధికు చెందిన చందవన్ రథో బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పాత పట్నంలో కిరణ్మయి కళాశాలలో చందవన్‌రథో ఇంటర్ ద్వితీయసంవత్సరం చదువుతున్నాడు. ఆత్మహత్యాహత్యానికి పాల్పడిన చందవన్‌రథోను స్థానికులు గమనించి వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందాడని వైద్యులు నిర్ధారించారు. కుమారుడు మృతదేహాన్ని చూసి రోదిస్తున్న తండ్రిని ఆపడం ఎవరితరమూకాలేదు. చందవన్‌రథో మృతికి గల కారణాలు తెలియరాలేదు.

మానవ మనుగడకు చెట్లు దోహదం

పర్లాకిమిడి: చెట్లు మనిషికి ప్రాణవాయువునిచ్చి మనుగడకు దోహదపడతాయని ప్రభాన స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు అట్టాడ అప్పారావు తెలిపారు.గురువారం మాత్యపడలోగల శ్రీ అరవిందపాఠశాలలో అడాప్టెడ్ గ్రీన్ గజపతి అనే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇదే పాఠశాలలో గతంలో చదువుకొన్న కొంతమంది విద్యార్థులుస్వగ్రామానికి సాయం చేయాలనే దృక్పథంతో ఎడాప్టెడ్ గజపతి గ్రీన్ గజపతి అనేకార్యక్రమాలను చేపట్టారు. వీరంతా ప్రభాన స్వచ్ఛంద సేవాసంస్థతో ఒప్పందం కుదుర్చుకొని మూడుసంవత్సరాలలో 15 పాఠశాలల్లో మొక్కలునాటి గ్రీన్ గజపతిగా తీర్చిదిద్దాలనే ఈకార్యక్రమం చేపట్టామని తెలిపారు. కార్యక్రమాలలో ప్రిన్సిపాల్ ఈ.అరవిందో దాస్ పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న దృశ్యం

మార్కెట్‌కు శ్రావణశోభ

పర్లాకిమిడి: పర్లాకిమిడిలో మార్కెట్‌లో గురువారం శ్రావణ శుక్రవారం శోభ కనిపించింది. పూలు, పండ్లు కొనుగోలుకు వచ్చిన మహిళలతో మార్కెట్ కిటకిటలాడింది. గిరాకీ పెరగడంతో వ్యాపారులు అధిక ధరకు వి క్రయించారని మహిళలు వాపోయారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో కొత్త ఒరవడి

● జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహణ ● జిల్లాగ్రంథాలయ సంస్థ కార్యదర్శి సత్యనారాయణ

(శ్రీకాకుళం సిటీ)

గ్రంథాలయ వారోత్సవాలను ఈ ఏడాది కొత్తతరహాలో నిర్వహించనున్నట్టు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మారిశెట్టి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. నవంబరు 14 నుంచి 20 వరకు నిర్వహించే జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. పాఠశాల స్థాయి పోటీలు అక్టోబరు 6న, మండలస్థాయి పోటీలు 13న, జిల్లా స్థాయి పోటీలు 27న నిర్వహించనున్నట్టు ఆయన చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలు నవంబరు 11,12 తేదీల్లో ఉంటాయని తెలిపారు.

మూడుస్థాయిల్లో....

పాఠశాల పోటీలను మూడు స్థాయిల్లో నిర్వహిస్తామని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. సబ్ జూనియర్లు (నాలుగు నుంచి ఐదో తరగతి వరకు), జూనియర్లు (6, 7 తరగతులకు), సీనియర్లు (8, 9, 10 తరగతులు) విభాగాలుగా విభజించామన్నారు. ఉపాధ్యాయులకు నిర్వహించే పోటీలకు సంబంధించి 8 అంశాలపై గ్రేడ్-2 హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మూడు కేటగిరీల్లో పోటీలు నిర్వహించాల్సి ఉందన్నారు. అలాగే రాష్ట్రస్థాయి ఉత్తమ పాఠశాలకు (పోటీల్లో ఎక్కువమంది పాల్గొని గెలుపొందిన పాఠశాల) మొదటి బహుమతి రూ.50 వేలు, రెండో బహుమతి రూ.25వేలు, మూడో బహుమతి రూ. 10వేలు, విలువైన పుస్తకాలు, విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు ప్రదానం చేస్తామని ఆయన తెలిపారు. వివిధస్థాయిల్లో (మండల, జిల్లా, రాష్ట్ర) నిర్వహించే పోటీల్లో గెలుపొందిన ఉపాధ్యాయులకు ప్రీలోడెడ్ ట్యాబ్లెట్ పీసీలను ముఖ్యమంత్రి, మానవవనరుల శాఖామంత్రి చేతులమీదుగా అందజేస్తామన్నారు. గ్రంథాలయ సిబ్బంది ఆయా మండలాల్లో ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులను కలిసి ఈ వివరాలు అందించాలన్నారు. వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తోడ్పడాలని ఆయన కోరారు.

నేటి నుంచి లైఫ్‌స్కిల్స్ తరగతులు

శ్రీకాకుళం సిటీ: లైఫ్‌స్కిల్స్(జీవన నైపుణ్యాలు) తరగతులను శుక్రవారం నుంచి వారంరోజుల పాటు నిర్వహించనున్నట్టు ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విద్యాలయం కోర్సు సమన్వయకర్త బీకే జ్యోతి తెలిపారు. శ్రీకాకుళం నగరం చినమండలవీధిలోని తమ సంస్థ భవనంలో ఈ తరగతులు జరుగుతాయని చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తరగతులు కొనసాగుతాయన్నారు. 17 నుంచి 29 సంవత్సరాల యువత అర్హులని చెప్పారు. బుద్ధి కుశలత(థింకింగ్ స్కిల్స్), సామాజిక కుశలత(సోషల్ స్కిల్స్), సఫలీకృత సంభాషణ కుశలత(నెగోషియబుల్ స్కిల్స్), ఆదర్శజీవన విధానం(ఎగ్జింప్లరీ లైఫ్ స్టైల్) తదితర వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అంశాలపై శిక్షణ ఇస్తామని ఆమె తెలిపారు. దీనికోసం ఎటువంటి ఫీజు చెల్లించవలసిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. మధ్యాహ్నభోజన సదుపాయం కల్పిస్తామన్నారు. ఆసక్తిగల యువత చేరాలన్నారు. మరింత సమాచారానికి 08942-220777, 9490042255 నెంబరులలకు సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

నగరంలోని అసిస్టెంట్ డివిజినల్ ఇంజినీర్ ఆపరేషన్స్ కార్యాలయంలో సీజీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నట్టు ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజినీర్ డి.సత్యనారాయణ, వినియోగదారుల సమస్యల పరిష్కారవేదిక చైర్మన్ దుంపల ధర్మారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు జరిగే ఈ సదస్సులో వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారానికిసూచనలు ఇస్తామన్నారు.

అనుమతుల్లేని వ్యాపార సంస్థల నుంచి విక్రయాలు వద్దు

నరసన్నపేట: అనుమతులు లేని వ్యాపార సంస్థల నుంచి విక్రయాలు చేపడితే అదనంగా పన్ను చెల్లించాల్సి ఉంటుందని రాష్ట్ర పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. అనసూయ అన్నారు. గురువారం స్థానిక కల్యాణ మండపంలో వ్యాపారులకు జీఎస్టీ విధానంపై అవగాహన కల్పించారు. జీఎస్టీలో సూచించిన విధంగా పన్నుల విధింపులో కేంద్రం వాటా అయిన సీజీఎస్టీ, రాష్ట్ర పన్ను ఎస్‌జీఎస్టీలను వేర్వేరుగా బిల్లింగ్ విధించి ఇన్‌వాయిస్ ధరలను వినియోగదారులకు ఇవ్వాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఏడాదికి రూ.75లక్షల టర్నవర్ చేస్తున్న వ్యాపారులు ప్రతి మూడు నెలలకు రిటర్న్లు సమర్పించాలన్నారు. జీఎస్టీ పేరుతో అధిక ధరలకు విక్రయిస్తూ బిల్లులు ఇవ్వకుండా చేసిన వ్యాపారాలు తమ దృష్టికి వచ్చాయన్నారు. జీఎస్టీ విధానంపై డిప్యూటీ కమిషనర్ కింజరాపు వెంకటరమణ వ్యాపారులకు ఉదాహరణలతో సహ వివరించారు. జీఎస్టీ అధికారులు అప్పారావు, పద్మజనాయుడు, డి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే అశోక్ జన్మదిన వేడుకలు

రామయ్యపుట్టుగ(కవిటిరూరల్): మండలంలోని రామయ్యపుట్టుగలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ జన్మదిన వేడుకలను గురవారం ఘనంగా నిర్వహించారు. ప్రగడపుట్టుగ రామేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే అశోక్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తండ్రి ప్రకాష్, అశోక్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేశారు. కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం, సోంపేట మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు అశోక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బెలగాం షిరిడీ సాయి ఆలయంలో పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.



రామయ్యపుట్టుగలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అశోక్

గర్భిణులు జాగ్రత్తలు పాటించాలి

● పేడాడ సుజాత, ఎంబీబీఎస్, గైనకాలజిస్టు, పొందూరు



డాక్టర్ సుజాత

రాజాం: గర్భిణులు ప్రసవ సమయం వరకూ పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ పేడాడ సుజాత తెలిపారు. పొందూరు మెయిన్‌రోడ్డులోని పీవీవీఎస్ రామ్మోహన్‌రావు మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో స్త్రీ, ప్రసూతి, సంతాన, సాఫల్య వైద్యనిపుణురా లు, లైప్రోస్కోపిక్ సర్జన్‌గా పని చేస్తున్న సుజాత 'ఆంధ్రజ్యోతి'తో గురువారం మాట్లాడారు. గర్భిణులు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. గర్భం దాల్చిన మొదటి మూడు నెలల్లో డేటింగ్ స్కాన్ ద్వారా నిర్ధారించుకోవాలన్నారు. ఆ తరువాత ఏడో నెల వరకు ప్రతి నెలా వైద్యున్ని సంప్రదించాలని ఆమె సూచించా రు. ఎనిమిది, తొమ్మిది నెలల్లో ప్రతి పదిహేను రోజులకు తనిఖీలు చేయించుకోవడం ఉత్తమమన్నారు. తొమ్మిదో నెల వచ్చిన తరువాత ప్రతి వారం డాక్టర్ల సూచనల మేరకు తప్పనిసరిగా మందులను వాడాల్సిన అవసరం ఉందని డాక్టర్ సుజాత చెప్పారు. గర్భిణులకు తొమ్మిది నెలలు కీలకమే అయినప్పటికీ మొదటి మూడు నెలలు... చివరి మూడు నెలలు జాగ్రత్తలను పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దూర ప్రయాణాలు పూర్తిగా మానుకోవడం మంచిదన్నారు. బరువులు ఎత్తడం చేయకూడదన్నారు. తీసు కున్న ఆహారంలో ఆకు కూరలు, పప్పు దినుసులు, గుడ్లు, పాలు ఉండే టట్టు చూసుకోవాలని తెలిపారు. మొదటి మూడు నెలలు డేటింగ్ స్కాన్ జరిపిన విధంగానే ఐదో నెలలో బిడ్డ తాలుకా అవయవాలను సమీక్షించేందుకు టిఫా స్కాన్, ఏడో నెలలో గ్రోతింగ్ స్కాన్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. గర్భిణులలో 90 శాతం మందికి బీపీ, షుగర్ వచ్చే అవకాశం ఉందని ఆమె చెప్పారు. దీనికి ఖంగారు పడాల్సిన అవసరం లేదని, ఆ సమయంలో వాటికి సంబంధించిన మందుల వాడకంతో పూర్తిగా నయమయ్యే అవకాశం ఉందని ఆమె వివరించారు. ప్రసవం అనంతరం బీపీ, షుగర్‌ల సమస్య ఉండదన్నారు. బీపీ, షుగర్‌ల విషయమై తగు సమయంలో డాక్టర్‌ను సంప్రదించకపోతే కొంతమందికి పిట్స్ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. గర్భిణులు తెలిసితెలియని వైద్యం చేయించుకో వద్దని, వైద్యుల సలహాలను తప్పనిసరిగా తీసుకోవాలని ఆమె సూచించారు.



ప్రగతి పథంలో...


సర్కార్ బడి

- విద్యార్థుల నమోదులో ఇద్దివానిపాలెం పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు
- 'ప్రైవేట్'కు దీటుగా విద్యా బోధన
- స్కూల్ అభివృద్ధికి గ్రామస్థులు, ఉపాధ్యాయుల కృషి

కవిటి: కవిటి మండలం.. మత్స్యకార గ్రామమైన ఇద్దివానిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రగతి పథంలో దూసుకెళ్తోంది. పచ్చని వాతావరణం, చక్కటి క్రీడాస్థలంతో విద్యార్థులను విశేషంగా ఆకర్షిస్తోంది. క్రమశిక్షణ గల ఉపాధ్యాయులు ప్రైవేట్‌కు దీటుగా విద్యనందిస్తుండగా, జిల్లాలోనే అత్యధిక శాతం విద్యార్థులు కలిగి ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలగా కూడా ఇది గుర్తింపు పొందింది. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఆ స్కూల్ సరికొత్త రికార్డును నమోదు చేసింది. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, గ్రామస్థుల కృషితో భారీగా విద్యార్థులు చేరారు. వేసవి సెలవుల్లో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించారు. దీంతో ఆ స్కూల్ విద్యార్థులతో కళకళలాడుతోంది.

పాఠశాలలో 1 నుంచి 8 తరగతులకు సంబంధించి 390 మంది విద్యార్థులు ఉన్నారు. కంప్యూటర్ విద్య, నవోదయ, ఎన్ఎంఎంఎస్, పోటీ పరీక్షలకు అవసరమైన జనరల్ నాలెడ్జ్, కరెంట్ ఎఫైర్స్ వంటివి వాటిపై నిత్యం చిన్నారులకు తర్ఫీదు ఇస్తున్నారు. టీవీ ద్వారా వీడియో తరగతులూ నిర్వహిస్తున్నారు. మొక్కలు, మధ్యాహ్న భోజనం కూరగాయల పెంపకం వంటివి కూడా ఇక్కడ చేపడుతున్నారు.

గ్రామస్థుల సహకారం మరువలేనిది




పాఠశాల అభివృద్ధికి గ్రామస్థుల సహకారం మరువలేనిది. విద్యార్థులకు తమవంతుగా టై, బెల్టులు అందజేస్తున్నారు. ఏటా విద్యావలంటీర్లను నియమిస్తూ.. విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నాం. ఇక్కడ పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమించాలని ఉన్నతాధికారులకు నివేదించాం.

-ఎం.మురళీప్రకాష్, ప్రధానోపాధ్యాయుడు, ఇద్దివానిపాలెం

పాఠశాల విద్యాభివృద్ధిలో భాగంగా ఏటా ముగ్గురు వలంటీర్లను నియమిస్తున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు.

గ్రామస్థుల సహకారంతో..

గ్రామస్థుల సహకారంతో సుమారు రూ. లక్ష విలువచేసే భోజనశాలను పాఠశాలలో ఏర్పాటు చేశారు. అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న ఈ పాఠశాలను కొన్ని సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి.



పాఠశాలలో కంప్యూటర్లు

వేధిస్తున్న సిబ్బంది కొరత

ఇద్దివానిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలను ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. ఒక స్కూల్ అసిస్టెంట్, 6 ఎస్‌జీటీలే పనిచేస్తున్నారు. పాఠశాలలో 390 మంది విద్యార్థులుండగా, కేవలం రెండు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. వాస్తవంగా ఇద్దివానిపాలెం నుంచి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో పాఠశాల ఉంది. దీంతో గతంలో విద్యార్థులు నానా అవస్థలు పడేవారు. అయితే ఉపాధ్యాయులు, గ్రామస్థుల సహకారంతో ప్రభుత్వం ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించింది.



గ్రామస్థులు నిర్మించిన భోజన శాల

ఆసక్తి చూపేలా.. ఆలకించేలా..!

- చిన్నారుల కోసం 'ఆనంద లహరి'
- జిల్లాలో ప్రారంభమైన కొత్త ఒరవడి
- 38 మండలాల్లో 72 పాఠశాలల్లో అమలు
- ప్రాథమిక విద్య బలోపేతమే లక్ష్యం



ఆనందలహరిలో విద్యార్థుల సృజన

(శ్రీకాకుళం సిటీ)

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే చిన్నారులకు చదువుపై ఆసక్తి పెంచేందుకు, ఉత్తమ విద్యా బోధన అందించేందుకు సర్వశిక్ష అభియాన్(ఎస్ఎస్ఏ) ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను అమలుచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా 'ఆనందలహరి అభ్యసన'(ఆల) అనే సరికొత్త కార్యక్రమానికి జిల్లాలో శ్రీకారం చుట్టారు. ప్రాథమిక స్థాయి బాలబాలికల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా ఈ నెల 8న ప్రారంభించారు. గార మండలం వమరవల్లి మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా విద్యాశాఖాధికారి డా.ఆబోతుల ప్రభాకరరావు, సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి ఎస్.త్రినాథరావు లాంఛనంగా ప్రారంభించారు. ఎస్ఎస్ఏ అధికారులు దీనిని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

మండలానికి రెండు పాఠశాలలు

జిల్లాలో ప్రతి మండలంలో రెండేసి చొప్పున ప్రాథమిక పాఠశాలలను 'ఆల' కార్యక్రమం కోసం ఎంపిక చేశారు. ఈ స్కూళ్లలో 1,2 తరగతుల్లో కనీసం 20 మంది బాలలు ఉండాలనే నిబంధన ఉంది. అయితే వీటిల్లో 'రుషీవ్యాలీ' తరహాలో బోధన అందించ నున్నారు. దీని నిమిత్తం ఒక్కో పాఠశాలలో ఇద్దరేసి ఉపాధ్యా యులకు శిక్షణ ఇచ్చారు. మండలానికి రెండు వంతున 38 మండలాల్లో మొత్తం 72 పాఠశాలల్లో జిల్లా వ్యాప్తంగా ఆనందలహరి ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని అమలుచేసే క్రమంలో ప్రతి రెవెన్యూ డివి జన్(శ్రీకాకుళం, పాలకొండ, టెక్కలి)లో రెండే సి చొప్పున మొత్తం ఆరు 'డెమో' పాఠశాలలను ఎంపిక చేశారు.



చిన్నారుల సామూహిక విద్యాభ్యాసం

● ప్రత్యేకతలు ఇవీ....

ఈ కార్యక్రమానికి ఎంపికైన పాఠశాలల్లో విద్యార్థులు వేర్వేరు చోట్ల కాకుండా ఒకే తరగతి గదిలో కూర్చుంటారు. బాలిబాలికలు ఆడుతూ పాడుతూ చదువుకునేందుకు అనువైన వసతులు కల్పిస్తారు. తొలిదశలో 1,2 తరగతుల విద్యార్థులకు మాత్రమే దీనిని అమలుచేస్తున్నారు. తర్వాత దశలవారీగా 3,4,5 తరగతుల వారికి విస్తరిస్తారు. ఒక్కో పాఠ్యాంశానికి సంబంధించి ఒక్కో విధమైన కార్డులను రూపొందించి విద్యార్థులకు పంపిణీ చేస్తారు. లేడర్ బేసిక్ విధానంలో బాలలకు పాఠ్యాంశాలను ఉపాధ్యాయులు వల్లిస్తారు.



ఆనందలహరిని అధికారికంగా ప్రారంభిస్తున్న అధికారులు (ఫైల్)

పర్యవేక్షణ ఇలా....

జిల్లాలో 'ఆల' కార్యక్రమం అమలు కోసం ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుంది. రుషీవ్యాలీ నుంచి ఎంపికైన శిక్షకుడు గోపాలకృష్ణను శ్రీకాకుళం జిల్లాకు పర్యవేక్షకుడిగా నియమించారు. జిల్లా నుంచి ఎంపిక చేసిన ఆరుగురు ఉపాధ్యాయులు మాస్టర్ ట్రైనర్లుగా శిక్షణ పొందారు. వీరంతా జిల్లాలోని ఆనందలహరి కింద ఎంపికైన పాఠశాలలను సందర్శిస్తారు. పపెట్‌షోలు, ప్లకార్డులు ప్రదర్శించడం, ఆనందలహరి మార్గదర్శకాల ప్రకారం అమలవుతున్నాయా లేదా అన్నది పర్యవేక్షిస్తారు. ఆయన ఇప్పటికే జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఈ కార్యక్రమం అమలుకు అవస రమైన ఏర్పాట్లు చేశారు. పాఠశాలల్లో తరగతి గదుల స్వరూపాల్లో కూడా మార్పులు చేశారు.

● మల్టీ గ్రేడ్, మల్టీ లెవల్ స్థాయిల్లో..

ప్రత్యేకమైన నిచ్చెన విధానం(ఐక్యరాజ్యసమితి ద్వారా గుర్తించిన కొత్త ఆవిష్కరణగా గుర్తింపు పొందినది) ద్వారా విద్యార్థులకు బోధన అందించ నున్నారు. మల్టీగ్రేడ్, మల్టీ లెవల్ స్థాయిల్లో తరగతి గదుల్లోని వాస్తవిక పరిస్థితులతో సమగ్రంగా వ్యవహరించడానికి సహకారమందిస్తారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చుకోగలిగిన తక్కువ ఖర్చుతో కూడిన సామగ్రి వినియోగంపై అవగాహన కల్పిస్తారు. స్థానికీకరించిన, సందర్భోచిత సామగ్రితో బోధనాభ్యసన చేస్తారు. త్వరితిగతిన నేర్చుకోవడానికి సాంకేతిక సహకారమందిస్తారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపిస్తూ మొత్తం తరగతిపై దృష్టి సారించడానికి ఉపాధ్యాయులకు అవకాశం ఉంది. మొత్తంగా విద్యార్థుల అభ్యసన స్థాయి సమాచారం సకాలంలో అందడంతో పాటు దిద్దుబాటు చర్యలు తీసుకునే వెసులుబాటు కల్పించారు.

అభ్యసన సామర్థ్యాలను మరింత పెంచేలా...



ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యం. దీనిలో భాగంగా 'ఆల' అనే వినూత్న కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రాథమిక స్థాయి నుంచి బాలబాలికల్లో చదువుపై ఆసక్తి కలిగించడం ప్రధాన ఉద్దేశం. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుచేయడం ద్వారా రాబోయే రోజుల్లో సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చేస్తాం. చిన్నారుల అభ్యసన సామర్థ్యాలను మరింతగా పెంపొందింపచేస్తాం.

- ఎస్.త్రినాథరావు, ప్రాజెక్టు అధికారి, సర్వశిక్ష అభియాన్



చోరీలకు చెక్!



- వివరాలు నమోదుచేస్తే ఇంటిలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు
- జిల్లాలో కొత్త తరహా ప్రయోగం
- నేరాల అదుపునకు ప్రత్యేక నిఘా
- కొద్దిరోజుల్లో హౌస్ మానటరింగ్ సిస్టమ్ అమలు
- చిత్తూరు, అనంతపురంలో విజయవంతం

శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఇటీవలే దొంగతనాలు జోరందుకున్న విషయం తెలిసిందే. తాళం వేసిన ఇళ్లనే దొంగలు లక్ష్యంగా చేసుకుని దోపిడీకి పాల్పడుతున్నారు. రోజురోజుకూ దొంగతనాల సంఖ్య పెరుగుతోండడంతో పోలీసులకు సవాల్‌గా మారింది. అయితే ఇక ఈ సమస్య కొద్దిరోజులు మాత్రమే. దొంగతనాలను అరికట్టేందుకు 'లాక్‌డ్ హౌస్ మానటరింగ్ సిస్టమ్' విధానాన్ని జిల్లాలో అమలు చేసేందుకు పోలీసులు కసరత్తు చేస్తున్నారు.

'లాక్‌డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్' అంటే?

ఎల్.హెచ్.ఎం.ఎస్(లాక్‌డ్ హౌస్ మానటరింగ్ సిస్టం) యాప్‌ను జాతీయ సమాచార వ్యవస్థ' సహకారంతో రాష్ట్ర పోలీసు శాఖ రూపొందించింది. ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి ప్రజలు తమ మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఏ జిల్లాలోనైనా ఆయా పరిధిలో ఉన్న నగరం, పట్టణం, వార్డులు, గల్లీలు, మండలాల్లో ఉన్న వారు ముందుగా తమ పేర్లను నమోదుచేసుకోవాలి. తాము నివసిస్తున్న ప్రాంతం, ఇళ్ల ఇతర విషయాల్ని కచ్చితంగా పొందుపరచాలి. ప్రతి ఒక్కరు ఉచితంగానే సభ్యులుగా చేరచ్చు. సభ్యులుగా ఉన్నవారు బయట ప్రాంతానికి వెళ్లాల్సి వస్తే.. తప్పకుండా యాప్‌లో పొందుపర్చాలి. పలానా రోజు నుంచి పలానా రోజు వరకు ఇంటికి తాళం వేస్తామని, కొన్నిరోజుల తర్వాత తిరిగొస్తామని యాప్‌లో వివరంగా నమోదు చేయాలి. ఇంటివద్ద నిఘా కల్పించాలని విన్నవించుకోవాల్సి ఉంటుంది. ఈ సమాచారం జాతీయ సమాచార వ్యవస్థ నుంచి నేరుగా జిల్లా పోలీసుశాఖకు అనుసంధానం అవుతుంది. దీంతో ఆయా ఇంటికి పోలీసులే వెళ్లి రహస్య ప్రాంతంలో సీసీ కెమెరాల్ని అమర్చివస్తారు. కెమెరాల్లో రికార్డు అయ్యే దృశ్యాల్ని ఎప్పటికప్పుడు పోలీసులు జిల్లా కార్యాలయం నుంచే పర్యవేక్షిస్తుంటారు. ఈ విషయం కేవలం ఆ ఇంటి యజమానికీ పోలీసులకు మాత్రమే తెలుస్తోంది. దొంగ ఇంటిలోకి చొరబడిన కొన్ని క్షణాల్లోనే పోలీసులు అక్కడకు చేరి పకడ్బందీగా పట్టుకుంటారు.



ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్

కొద్దిరోజుల్లో జిల్లాలో అమలు

కొద్ది రోజుల్లో జిల్లా అంతటా ఈ విధానాన్ని ఎస్పీ త్రివిక్రమవర్మ అమలుచేయనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ప్రభుత్వం నుంచి ప్రత్యేక లేఖతో తెప్పిస్తున్నారు. ఇప్పటికే ఎల్.హెచ్.ఎం.ఎస్ విధానాన్ని అనంతపురం, చిత్తూరు జిల్లాలో అమలవుతోంది. చోరీ జరిగిన కొద్దివ్యవధిలోనే దొంగలను అరెస్ట్‌చేస్తున్నారు. శతశాతం రికవరీ చేస్తున్నారు. అందుకే ఈవిధానాన్ని ఇక్కడ ప్రవేశపెడుతున్నారు.

కొద్ది రోజుల్లో అమలు



చిత్తూరు, అనంతపురంలో ఎల్.హెచ్.ఎం.ఎస్ విధానం విజయవంతమైంది. చిటికెలో దొంగను పట్టేసుకుంటున్నారు. ఆ విధానాన్నే ఇక్కడ అమలుచేస్తున్నాం. కొద్ది రోజుల్లో జిల్లా అంతటా అమలుకానుంది. జాతీయ సమాచార వ్యవస్థతో పోలీసు శాఖకు అనుసంధానం ఉంటుంది. ఎప్పటికప్పుడు తాళం వేసిన ఇళ్లల్లోనే నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. సేవలంతా ఉచితమే.

- త్రివిక్రమవర్మ, ఎస్పీ

గిట్టుబాటేదీ?

- కొండచీపుళ్లకు లభించని మద్దతు ధర
- దళారులతో మోసపోతున్న గిరిజనులు

సీతంపేట: ఏజెన్సీ ప్రాంతాల్లో కొండచీపుళ్లు తయారు చేసుకుంటున్న గిరిజనుల కష్టానికి తగిన ప్రతిఫలం లభించడం లేదు. ఎంతో వ్యయప్రయాసలకు గురవుతున్నా.. సరైన గిట్టుబాటు ధర లభించకపోవడంతో వారు లబోదిబోమంటున్నారు. ఒకదశలో చీపురు ధర రూ .40 నుంచి 60ల వరకు పలికినా.. అదంతా దళారుల జేబుల్లోకే వెళ్తోంది.

సేకరణ ఇలా..

కొండల మీద, దట్టమైన అడవులున్నచోట ఆదివాసీలు కొండచీపుళ్లు సేకరిస్తుంటారు. రోజంతా సేకరించిన వీటిని తిరిగి ఇంటికి తీసుకువచ్చి వారం రోజులపాటు ఎండ బెడతారు. అనంతరం చీపురుపుల్లలను నాణ్యతను బట్టి వేర్వేరు కట్టలుగా కడతారు. వాటిని సమీప వారపు సంతలకు తీసుకువెళ్లి విక్రయాలు చేస్తుంటారు. కొంతమంది ముందుగానే వారి కుటుంబ అవసరాల నిమిత్తం మైదాన ప్రాంత వ్యాపారుల వద్ద అడ్వాన్స్‌లు తీసుకుంటారు. దీంతో ముందస్తు ఒప్పందం మేరకు తక్కువ ధరలకే చీపుళ్లను విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదే సమయంలో మార్కెట్‌లో ధర ఎక్కువగా ఉన్నా .. వారికి మాత్రం గిట్టుబాటు కావడం లేదు. ఆదివాసీల వద్ద కొండచీపుళ్లను కొనుగోలు చేసిన మైదాన వ్యాపారులు విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి తదితర ప్రాంతాలకు తరలించి అధిక లాభాలను ఆర్జిస్తున్నారు. జీసీసీ ద్వారా కొండచీపుళ్లకు మద్దతు ధర కల్పించాలని వంబరిల్లి, జగతిపిల్లి, కొత్తగూడ, చాపరాయిగూడ, లక్కాయిగూడ, రాజన్నగూడ గిరిజన గ్రామస్థులు కోరుతున్నారు.



సంతల్లో విక్రయాలకు సిద్ధంగా ఉంచిన కొండచీపుళ్లు (ఫైల్)

మూగజీవాల

ఆకలి తీరుస్తూ..



ఆవుకు బిస్కెట్లను అందిస్తున్న యర్రబ్బాయి

టెక్కలి : ఈ చిత్రంలో కనిపిస్తున్న ఆయన పేరు కూచిపూడి నామేశ్వరరావు (యర్రబ్బాయి). వయసు 60 సంవత్సరాలు. టెక్కలి కొడాలి జంక్షన్‌లో నివాసం ఉంటున్నారు. అయితే ఏంటని అనుకుంటున్నారా! మూగజీవాలంటే ఆయనకు ఎంతో ప్రేమ. రోజూ ఏదో ఒక ఆహారం వాటికి పెడుతుంటారు. దీని నిమిత్తం నెలకు రూ.రెండు వేల వరకూ ఖర్చు చేస్తు న్నారు. రెండున్నర దశాబ్దాల కిందట ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారిగా ఈ ప్రాంతానికి వచ్చిన ఆయన ఎండ, వానతో సంబంధం లేకుండా మూగజీవాలకు ఆహారం అందిస్తున్నారు. ఒక్కోసారి ఆయన ఉండే చోటుకు ఆవులు రావడం విశేషం. మొత్తంగా మూగజీవాలకు నిత్యం అరటిపండ్లు, బిస్కెట్లు అందించి దాతృత్వాన్ని చాటుకుంటున్న ఆయన ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు.



విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్న జగదీశ్వరరావు

ఆదర్శ గురువు

- ఉద్యోగ విరమణ పొందినా.. పాఠ్యాంశాల బోధనలోనే...
- ఉచితంగానే సేవలందిస్తున్న వైనం
- మార్గదర్శకంగా నిలుస్తున్న ధనుకువాడ వాసి

ఎల్.ఎన్.పేట: సమాజంలో కొద్దిమంది మాత్రమే ఉచితంగా సేవలు అందించేందుకు ముందుకొస్తారు. అలాంటి కోవకు చెందిన వారే ధనుకువాడకు చెందిన సరిపల్లి జగదీశ్వరరావు. ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా విద్యార్థులకు బోధన చేస్తూ.. శభాష్ అనిపించుకుంటున్నారు. సహజంగా చాలామంది తమ సర్వీసు ఎప్పుడు ముగుస్తుందా? ఎంత వేగంగా విశ్రాంతి తీసుకుందామా! అని ఎదురుచూస్తుంటారు. అయితే దీనికి భిన్నంగా సాగుతూ.. ఆదర్శంగా నిలుస్తున్నారు సరిపల్లి. 1984లో ఉపాధ్యాయ వృత్తిలో చేరిన ఆయన యంబరాం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సోషల్ అసిస్టెంటుగా పనిచేస్తూ 2016, నవంబరు 30న ఉద్యోగ విరమణ చేశారు. అయితే ఉపాధ్యాయులకు బదిలీ చేయకుండా ఖాళీ అయిన పోస్టు భర్తీ కాదన్నది అందరికీ తెలిసిన విషయమే. దీంతో విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకున్న ఆయన అదే పాఠశాలలో సుమారు ఏడాదిన్నర కాలంపాటు ఉచితంగా సేవలందించి మార్గదర్శకంగా నిలిచారు.

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these
2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10
3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these
4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these
5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques
6. The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these
7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these
8. Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks
9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these
10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above
11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these
12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these
13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these
14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these
15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),

BANK PO/ CLERKS EXAM SPECIAL

c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above
16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above
17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above
18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these
19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen
20. Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these
21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these
22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines
23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these
24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these
25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above
26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these
27. Accepting the request of Dr. Arvind Pa nagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31. 08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan
28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above
29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Finan cial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these
30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Fina ncial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these
31. 1.71 crore assets of MGNREGS have be en geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are alrea dy on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been see ded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) b	5) b	9) a	15) e	21) d	27) b
2) a	6) a	10) e	16) e	22) b	28) e
3) a	7) a	11) d	17) e	23) b	29) d
4) b	8) e	12) a	18) d	24) b	30) a
		13) a	19) c	25) e	31) b
		14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజీల్), జూనియర్ అసిస్టెంట్ (మెటిరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటిరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటిరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు

2. కాగితం మీది పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ

3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%

4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం

5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం

6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్

7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు

8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం

9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్

10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్

11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్

12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్

13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు

14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ

15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టీఎన్‌టి

16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్

17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం

18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు

19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్

20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్

21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) ఫెహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు

22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్

23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కిరోసిన్ సి) టర్పంటైన్ డి) డీజిల్

24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్

25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్


వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం

27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమ్ డి) బెంజాల్డిహైడ్

28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్

29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు

30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యూమినాన్

31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్

32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్

33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు

34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs

35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్

36. యాంటీఫ్రీజ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్

37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్

38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్

39. సిల్వర్ హాలైడ్‌లను ఫొటోగ్రాఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది

40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్

41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.

42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్

43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ

44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హెక్సేన్ డి) సైక్లోనైట్

45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం ఫాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్

46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా

47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) ఫాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్

48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు

49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి

50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

		15) డి	24) ఎ	33) ఎ	42) సి
1) ఎ	8) డి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
2) బి	9) సి	17) సి	26) డి	35) సి	44) డి
3) సి	10) బి	18) సి	27) ఎ	36) సి	45) సి
4) బి	11) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
5) ఎ	12) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
6) డి	13) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
7) సి	14) బి	22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డీఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగాల్లో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబీబీఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబీఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జులై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

చిన్నారులకు ఎంఆర్ టీకా

ఇచ్ఛాపురంరూరల్‌:లొద్దపుట్టి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌ను గురువారం వేశారు. 9 నెలల చిన్నారి నుంచి 15 ఏళ్ల పిల్లల వరకు ఈ టీకా వేస్తు న్నట్టు ఏఎన్‌ఎం భారతి తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రమణరాజు, వైద్య సిబ్బంది విక్రమ్‌, శ్యామ్‌, సుశీల, తదితరులు పాల్గొన్నారు.



రుణాలను సద్వినియోగం చేసుకోండి

కవిటి: నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వం అందజేస్తున్న బీసీ, కాపు, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్‌ రుణాలను సద్వినియోగం చేసుకోవా లని ఎంపీపీ బి.కిరణ్‌కుమారి తెలిపారు. గురువారం మండల పరిషత్‌ కార్యాలయంలో రుణాల మంజూరు కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. కాపు కార్పొరేషన్‌ రుణాలు 20 యూనిట్లకు గాను 30 మంది దరఖాస్తు చేసుకున్నారు. బీసీ రుణాలు 161 యూనిట్లకు గాను 570 మంది దర ఖాస్తు చేశారు. 85 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎస్సీ కార్పొరే షన్‌ 8 యూనిట్లకు 50 దరఖాస్తు వచ్చాయి. ఎస్టీ రుణాలకు దర ఖాస్తులు రాలేదు. మొత్తం 161 మందికి యూనిట్లు మంజూరైనట్టు ఇన్‌చార్జి ఎంపీడీవో డి.సుదర్శనరావు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ పి.శేఖర్‌, ఎస్‌బీఐ, ఏపీజీవీబీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కంచిలిలో ఇంటర్వ్యూలు..

కంచిలి:బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్‌ రుణాల కోసం శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటలో తెలి పారు. లబ్ధిదారులు ఒరిజనల్‌ ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు.

అధికారుల కోసం ఎదురుచూపు

ఇచ్ఛాపురం రూరల్‌ : మండలంలో బీసీ కార్పొరేషన్‌ రుణాల కోసం గురువారం ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూలకు రావాలని దరఖా స్తుదారులను అధికారులు ఆహ్వానించారు. దీంతో దరఖాస్తుదారులు సమయానికి కార్యాలయానికి చేరుకున్నారు. అయితే, ఆ సమయంలో అధికారులు ఎవరు లేకపోవడంతో లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ పనిచేస్తున్న దిగువస్థాయి సిబ్బందిని అడిగితే విశాఖ నుంచి రైలు వస్తే అధికారులు కార్యాలయానికి వస్తారని సమాధానం చెప్పారు. దరఖాస్తుదారులు 11.45 గంటలకు వరకు పడిగాపులు కాశారు. ఆ తరువాత అధికారులు రావడంతో ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యారు. 154 మంది దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థికసాయం



బియ్యం అందిస్తున్న టీడీపీ నాయకులు

కంచిలి: జలంత్రకోట పంచాయతీ తుట్టాసాయి అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం అందించిన రూ.5వేల నగదు, 25 కేజీల బియ్యం చొప్పున ఐదుగురికి మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ బంగారు కురయ్య, జన్మ భూమి కమిటీ సభ్యులు కామేష్‌రెడ్డి, రామారావు గురువారం పంపిణీ చేశారు. ఐఏవై పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేయిస్తామని వారు హామీనిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మురళీమోహన్‌ పట్నాయక్‌, సనపల కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో 'సంస్కార భారతి' సత్తా

సోంపేట: డాక్టర్‌ బీఆర్‌ అంబేద్కర్‌ యూనివర్సిటీ పరిధిలోని రెండు, నాలుగు సెమిస్టర్‌ డిగ్రీ ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో సోంపేట సంస్కారభారతి కళాశాల విద్యార్థులు సత్తాచాటా రు. ద్వితీయ సెమిస్టర్‌(ఎంపీసీ)లో పండా రాజానందిని 9.56 పాయిం ట్లు, తామాడ ధనలక్ష్మి 9.36, పూనా రమ్య 9.12 పాయింట్లు పొందారు. ఎంపీసీఎస్‌లో సవలం రాధిక 9.2, పూనా కావ్యశ్రీ 8.72, సీబీజెడ్‌లో కర్రి లలిత 8.5 గ్రేడ్‌లు సాధించారు. చతుర్థ సెమిస్టర్‌(ఎంపీసీ)లో సాయి శ్వేత పాణిగ్రాహి 8.8, దశముఖుల ప్రసన్నలక్ష్మి 8.5, జీరు సుజాత 8.5, ఎంపీసీఎస్‌లో తెలుకల హేమలత 7.9, రఘుపాత్రుని అంకిత, బెందా ళం లక్ష్మీబాయి 7.8, సీబీజెడ్‌లో గోకిడి సరిత 8.0 పాయింట్లు పొందారు. కృష్ణసాయి డిగ్రీ కళాశాలలో ద్వితీయ సెమిస్టర్‌లో జె.జ్యోతి 9.4, టి.ప్ర త్యూష 8.9, ఎన్‌.పుష్పమాల 8.8 గ్రేడ్‌లు సాధించారు.

కృష్ణసాయి విద్యార్థుల ప్రతిభ

కంచిలి : స్థానిక కృష్ణసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు ద్వితీయ సె మిస్టర్‌లో ప్రతిభ కనబరిచారు. ముపాన దినేష్‌ (ఎంపీసీ)8.4, పైడిశెట్టి కావ్యశ్రీ(ఎంపీసీఎస్‌) 8.0, మద్దిలి పుష్ప 7.9, నిమ్మాన సునీల్‌ (ఎంపీసీ) 7.8, తెలుకల లక్ష్మి (ఎంపీసీ)7.8, తులసీ బెహరా (ఎంపీసీఎస్‌) 7.8 పాయింట్లతో ఉత్తీర్ణత సాధించారు. వీరిని ప్రిన్సిపాల్‌ జె.జయప్రకాష్‌, కరస్పాండెంట్‌ తమ్మినేని రామారావు, డీన్‌ బి.ప్రకాష్‌రావు, అధ్యాపకులు అభినందించారు.

ఫిర్యాదులపై అశ్రద్ధ వద్దు

- ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
- పెండింగ్‌ పెడితే చర్యలు
- జీతాల్లో కోత తప్పదు
- మున్సిపల్‌ ఆర్‌డీ రమేష్‌



మాట్లాడుతున్న ఆర్‌డీ రమేష్‌

ఇచ్ఛాపురం: ప్రజా ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని, అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని మున్సిపల్‌ ఆర్‌డీ కె.రమేష్‌.. అధికారులను హెచ్చ రించారు. గురువారం ఇచ్ఛాపురం వచ్చిన ఆయన మున్సిపల్‌ కౌన్సిల్‌ హాల్‌లో అధికారులతో సమీక్షిం చారు. సీనియర్‌ సిటిజన్‌ సర్వీస్‌ కేంద్రాలకు వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదే శించారు. ఎవరి విభాగంలో అయినా ఫిర్యాదులు పెండింగ్‌ ఉ న్నాయని తెలిస్తే వారి జీతాల్లో కోత ఉంటుందని హెచ్చరించారు. ఈ విధానం సెప్టెం బరు నుంచి అమలులోకి వస్తుందన్నారు. బి ల్డింగ్‌ నిర్మాణాల కోసం ఆన్‌లైన్‌లో ఎన్ని దరఖాస్తులు వ చ్చాయి? ఎన్ని పూర్తిచేశారు? అని బిల్డింగ్‌ ఇన్‌స్పెక్టర్‌ పణికుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో నిరాశ్ర యులు ఎంతమంది ఉన్నారో గుర్తిం చారా? సర్వే జరిగిందా లేదా అని ప్రశ్నించారు. ఎన్‌టీఆర్‌ గృహ నిర్మాణానికి ఎన్ని దరఖాస్తులు వచ్చాయని ఆర్‌డీ అడిగారు. 13, 14వ ఆర్థిక సంఘ నిధులు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ గ్రాంటులపై ఆరా తీశారు. ప్రతీ మంగళ, గురువారాల్లో పుర ఫిర్యా దులను ఎలా స్వీకరించాలి? ఎలా పరిష్కరిం చాలనే దానిపై రెండు నెలల పాటు అధికారులకు ప్రత్యేక శిక్షణ అందిస్తా మన్నారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లా డారు.అన్నిశాఖల్లో చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని వాటిని అధిగమి స్తామని తెలిపారు. పురయాప్‌, మున్సిపల్‌ వెబ్‌ సైట్‌లోని ఫిర్యాదులనె వెంటనే పరి ష్కరిస్తున్నట్టు చెప్పారు. అంగన్‌వాడీ ప్రీస్కూళ్ల అభివృద్ధి కోసం విరాళాలు సేకరిస్తున్నామన్నారు. అలాగే, మున్సి పల్‌ సాధారణ నిధులు నుంచి కేటాయించి అంగ న్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు. మున్సిపల్‌ పాఠశాలల్లో ఇంగ్లీష్‌ మీ డియం తరగతులను ప్రైవేటు స్కూళ్ల కు దీటుగా నిర్వహించాలన్నారు. పురుషోత్తపురం పైప లైన్‌ ద్వారా రెండు నెలల్లో ప్రజలకు తాగునీరందిం స్తామన్నారు. డంపింగ్‌ యార్డు పనులు కూడా త్వ రలో పూర్తి కానున్నాయని తెలిపారు. కార్య క్రమంలో మున్సిపల్‌ కమిషనర్‌ రవిబాబు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

చెత్త రహిత గ్రామాలకు కృషి

● డీపీవో కోటేశ్వరరావు



ర్యాలీ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

ఎం.ఎస్‌.పల్లి(కంచిలి): చెత్తరహిత గ్రామాలను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి కోటేశ్వరరావు తెలిపారు. గురువా రం మఠంసరియాపల్లిలో స్వచ్ఛభారత్‌ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ఎన్‌.మీనా కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డీపీవో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో సేకరించిన చెత్తను సేకరించి చెత్త సంపద కేంద్రానికి తరలించాలని కోరారు.స్వచ్ఛభారత్‌పై విద్యార్థులు తమ తల్లిదండ్రులు, గ్రామస్థులకు అవగాహన కల్పించాల న్నారు. కంచిలి మండలంలో స్వచ్ఛభారత్‌ కార్యక్రమం సంతృప్తిగా ఉన్నట్టు ఆయన చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌ బాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌ బాస్కర్‌నాయక్‌, ఈవోపీఆర్డీ వసంతకుమారి, ప్రధానోపాధ్యాయుడు విజయపట్నాయక్‌, ఉపాధ్యాయులు బాస్కర్‌పాడి, కా ర్యదర్శులు వెంకయ్య, శ్రీనివాసరెడ్డి, కామేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



ప్లేట్లు చూపిస్తున్న బారువ చిన్నారులు

బారువ (సోంపేట): బారువ గాంధీపేట పాఠశాల విద్యార్థులకు గు రువారం ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీని వాసరావు, జన్మభూమి కమిటీ సభ్యులు సానా రాజేష్‌ ఖన్నా, పి.కేశవరావు, చరణ్‌, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్‌ : సన్యాసిపుట్టుగ ప్రాథమికో న్నత పాఠశాలకు చెందిన 118 మంది విద్యార్థులకు గురువారం ప్లేట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పం చ్‌ నీలాపు చంద్రయ్య, ప్రధానోపాధ్యాయుడు కె.శ్యామ్‌ సుందర్‌, కె.జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు.

'రుణాలు సకాలంలో చెల్లించి లబ్ధిపొందండి'



మాట్లాడుతున్న ఎంపీపీ రామకృష్ణ

కోటబొమ్మాళి: రుణాలు సకాలంలో చెల్లించి మరింత లబ్ధిపొందాలని, ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చా లని ఎంపీపీ తర్ర రామకృష్ణ, ఎంపీడీవో ఎ.రేణుక అన్నారు. గురువారం మండల కార్యాలయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ల రుణాలకు ఎంపికలు నిర్వహించి మాట్లాడారు. రుణం తీసుకున్న వారిలో కొందరు సబ్సిడీ తీసుకుని దాన్ని వృథా చేస్తుండడంతో ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదన్నారు. మండలంలో 200 రుణాలు లక్ష్యం కాగా, 1,567 దరఖాస్తులు అందా యని, అర్హులందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. రుణం కావాల్సిన వారి నేరుగా తమనే సంప్రదించాలని వివిధ బ్యాంకుల మేనేజర్లు సూచించారు. ఎక్కడో ఉంటూ ఇక్కడ రుణానికి దరఖాస్తు చేస్తే మంజూరుచేసే ప్రసక్తే లేదని చెప్పారు. ఈ కార్యక్ర మంలో ఏఎంసీ చైర్‌పర్సన్‌ వెలమల విజయలక్ష్మి, వెల మల కామేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్‌ ఎగ్జిక్యూటివ్‌ అధికారి టి.రామకోటి, కో-ఆపరేటివ్‌ బ్యాంక్‌ మేనేజర్‌ ఎ.నర్సింగరావు, జర్జంగి ఏపీజీవీబీ మేనేజర్‌ బి.కరుణ తదితరులు పాల్గొన్నారు.

'ప్రకృతి వ్యవసాయంతో లాభాలు'

లక్ష్మీపురం(సంతబొమ్మాళి): ప్రకృతి వ్యవసాయంతో రైతులు అధిక లాభాలు సాధించవచ్చునని మండల వ్యవసాయాధి కారి పూజారి సత్యనారాయణ అన్నారు. గురువారం లక్ష్మీపురంలో రైతులకు శిక్షణ ఇచ్చారు.

వైద్య సమాచారం

● కవిటి మండలం మాణిక్యపురం పీహెచ్‌సీ పరిధిలోని తలతంపర, తలగాన పుట్టుగ గ్రామాల్లో శుక్రవారం చందన్న సంచార వైద్య సేవలు అందించనున్నట్టు సంబంధిత అధికారులు తెలిపారు. రోగులను పరీక్షించి మందులు అందజేసా ్తమని, ఈ సేవలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.

గ్యాస్‌ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 10 న గ్యాస్‌ బుకింగ్‌ చేసుకునే పట్ట ణ వినియోగదారులకు 11న, రూరల్‌ ప్రాంత వినియోగదారులకు 12న సిలిండ ర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీ ప్రతిని ధులు తెలిపారు.

● ఇచ్ఛాపురం సిద్ధభైరవి గ్యాస్‌ ఏజెన్సీ ద్వారా మండలంలోని బొడ్డబడ, కొళిగాం, పాయితారి, కీర్తిపురం, బొడ్డకాళి, హరి పురం, తేలుకుంచి, మశాఖపురం గ్రామా లతో పాటు మున్సిపాల్టీలోని 18,19,20 వార్డుల్లో శుక్రవారం గ్యాస్‌ సరఫరా గ్యాస్‌ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధి వెంకటేష్‌ తెలిపారు.

సినిమాలు

సోంపేట
శ్రీనివాస.. లై
శివ...... నేనే రాజు..నేనే మంత్రి

ఇచ్ఛాపురం
పూర్ణ.... జయజానకీ నాయక
శ్రీమణికంఠ.... నక్షత్రం

కవిటి
మహాలక్ష్మి.. నక్షత్రం
అశోక్‌..... లై

ఆంధ్రజ్యోతి
13
ఇచ్ఛాపురం
శుక్రవారం 11 ఆగస్టు 2017
ఇచ్ఛాపురం ● సోంపేట ● కంచిలి ● కవిటి

బెల్లుపడలో రెవెన్యూ సదస్సు

ఇచ్ఛాపురం : పట్టణంలోని బెల్లుపడ కాలనీలో రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమం గురువారం నిర్వహించారు. తహసీల్దార్ సురేష్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. పట్టాదారు పాసుపుస్తకా లు, 1బీ, అడంగళ్‌లో తప్పులుంటే సరి చేయించుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్

బిల్లుల కోసం నిరీక్షణ

● ఏడాది గడుస్తున్నా అందని ఇంకుడు గుంతల బిల్లులు
● లబ్ధిదారుల ఆందోళన

ఇచ్ఛాపురంరూరల్: ఉపాధి హామీ పథకం ద్వారా తవ్విన ఇంకుడు గుంతలకు సంబంధించిన బిల్లులు లబ్ధిదారులకు అందలేదు. ఈ బిల్లుల కోసం వారు ఏడాదిగా ఎదురు చూస్తున్నారు. మండలంలో కొఠారి, డొంకూరు, ఈదుపురం, కేశుపురం, తదితర గ్రామాల్లో ఏడాది క్రితం ఇంకుడు గుంతలు నిర్మించారు. అధికారులు ఒత్తిడి తేవడంతో అప్పు చేసి మరీ వీటిని నిర్మించామని లబ్ధిదారులు చెబుతున్నారు.అయితే ఏడాది గడుస్తున్నా పైసా కూడా మంజూరు చేయలేదని వాపోతున్నారు. ప్రభుత్వం ఒక్కో ఇంకుడు గుంత నిర్మాణానికి 1,715 రూపాయలు కేటాయించింది. మీటరు వెడల్పు.. నాలుగు అడుగుల లోతు గుంత తవ్వేందుకు ఒక రోజు వేతనంగా రూ.147 అందిస్తామని అధికారులు చెప్పారు. మిగిలిన మొత్తాన్ని మెటీరియల్‌కు చెల్లిస్తామన్నారు. దీంతో లబ్ధిదారులు తొందరగా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపడితే అధికారులు బిల్లులు అందిస్తారనే నమ్మకంతో అప్పుచేసి తవ్వారు. అయితే చాలామందికి ఇప్పటికీ బిల్లులు అందలేదు. ఒక్క కొఠారి గ్రామంలోనే 50 మంది వరకు ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బిల్లులు అందజేయాలని వారు కోరుతున్నారు.



బిల్లులు అందలేదని చెబుతున్న కొఠారి మహిళలు

అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు


బైరిపురంలో అంగన్‌వాడీ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బైరిపురం(కవిటి రూరల్): గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించేందుకు తెలుగుదేశం పార్టీ ఎంతోగానో కృషి చేస్తోందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. బైరిపురంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.7లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెందాళం ప్రకాష్, ఎంపీటీసీ సభ్యుడు కామరాజు, నాయకులు సదానంద్ రౌళో, ఎస్‌వీ రమణ, చిన్నబాబు, కడియాల వెంకటరావు, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం


యూటీఎఫ్ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఉపాధ్యాయులు

బెలగాం(కవిటి రూరల్): బెలగాంలో యూటీఎఫ్ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర నాయకుడు సురేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే అత్యధిక సభ్యులు కలిగిన ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ అని తెలిపారు. నిరంతరం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతుందన్నారు. యూటీఎఫ్‌ను మరింత బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల నాయకులు ఎం.చిరంజీవి, జానకిరావు, సింహాచలం, వై.రాము, ఆది, మనోజ్, అశోక్, జగదీష్, నాయుడు, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: పట్టణంలో యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యూటీఎఫ్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సుశీల అన్నారు. జిల్లా కార్యదర్శి లండ బాబూరావు, గౌరవాధ్యక్షులు శ్రీనివాసరావు, ధనుంజయ, ప్రధాన కార్యదర్శి ప్రకాశరావు, హేమసుందర్, తేజ, కూర్మారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

బొరివంక(కవిటి రూరల్): పదో తరగతిలో పదికి 10 పాయింట్లు సాధించిన విద్యార్థులకు బొరివంక బాలగణపతి ఉద్యానం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఆరిబెలగాం జడ్పీ హెచ్ఎస్‌కు చెందిన శ్రీకాంత్, సురేష్, జోగారావు, రాజపురం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన లిఖిత్, కవిటి జెహెచ్ఎస్‌కు చెందిన వెంకటేష్‌కు ఎంఈవో ధనుంజయ, సర్పంచ్ శ్రీరాంప్రసాద్ ప్రోత్సాహకాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు విజయ్ కృష్ణ, యూత్ క్లబ్ సభ్యులు సనపల శ్రీపతి, పురుషోత్తం, బలగ జోగులు, దుద్ధి విజయగోపాలరావు, బైరి తిరుపతి, గున్న పద్మకుమార్, దుద్ధి సంతోష్, శంకర్‌రావు పాల్గొన్నారు.

ఈదుపురం పాఠశాల సమస్యలు పరిష్కరిస్తా

ఇచ్ఛాపురం : ఈదుపురం జిల్లా పరిషత్ పాఠశాలలో సమస్యలు పరిష్కరిస్తామని టెక్కలి ఉప విద్యాశాఖ అధికారి బి.అప్పలస్వామి తెలిపారు. రెండు రోజుల కిందట పాఠశాల సీలింగ్ కూలడంతో పాడైన ఫ్యాన్స్, కంప్యూటర్లు, ఇతర సామగ్రిని ఆయన గురువారం పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, గణేష్ పాల్గొన్నారు.

నగదురహిత వినియోగదారులకు ఫోన్లు పంపిణీ

సోంపేట:నగదురహితంగా లావాదేవీలు చేపట్టిన 16మందికి గురువారం సెల్‌ఫోన్లను అందించారు. అధికారులు వీరిని లాటరీ ద్వారా ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, తహసీల్దార్ ఆర్.గోపాలరత్నం, డిప్యూటీ తహసీల్దార్ ఆర్.శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు, చిత్రాడ శేఖర్, కె.రాఘవదాసు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే అశోక్ జన్మదిన వేడుకలు


ఎమ్మెల్యే అశోక్‌కు శుభాకాంక్షలు చెబుతున్న కంచిలి టీడీపీ నాయకులు

కవిటి : మండల కేంద్రంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కోదండరామాలయంలో అర్చకులు యోగానందస్వామి ఆధ్వర్యంలో అశోక్ పేరుపై ప్రత్యేక పూజలు జరిపించారు. పలువురు ఉద్యోగులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కంచిలి :కవిటి మండలం రామయ్యపుట్టుగలో నిర్వహించిన ఎమ్మెల్యే అశోక్ జన్మదిన వేడుకకు స్థానిక టీడీపీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బంగారు కురయ్య, జన్మభూమి కమిటీ సభ్యులు బి.కామేష్ రెడ్డి, మాదిన రామారావు, సనపల కామేశ్వరరావు, హరిబాబు, సర్పంచ్‌లు పురుషోత్తంరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: టీడీపీ పట్టణ అధ్యక్షుడు కాళ్ల ధర్మారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అశోక్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్వేచ్ఛావతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణలోనే కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు అందజేశారు.


ఇచ్ఛాపురంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ

కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ధర్మారావు, నందికి జాని, యూత్ అధ్యక్షుడు చాట్ల లోహిదాస్‌రెడ్డి, తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు చాట్ల తులసీదాస్‌రెడ్డి, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుజ్జు జగన్నాథరెడ్డి, సూపర్‌బజార్ చైర్మన్ కొండా శంకర్‌రెడ్డి, లీలారాణి, యూత్ కార్యదర్శి జిలాని, గోపాలాచారి, ధర్మరాజు, కోటి, విశ్వనాథంరెడ్డి, పురుషుబిసాయి, అర్జున, ఎర్రయ్యరెడ్డి, దట్టి శంకర్, కృష్ణ, పాపారావు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్ :మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దక్కత డిల్లీరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్వేచ్ఛావతి ఆలయంలో ఎమ్మెల్యే పేరుతో పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, జన్మభూమి కమిటీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

బ్యాంకుల ప్రైవేటీకరణ వద్దు


కవిటి ఎస్‌బీఐ వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు

కవిటి : బ్యాంకుల ప్రైవేటీకరణ ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కవిటి ఎస్‌బీఐ వద్ద ఉద్యోగులు గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి డి.సంతోష్ మాట్లాడుతూ, యునైటెడ్ ఫోరం బ్యాంకు యూనియన్ పిలుపు మేరకు ఈ నెల 22న ధర్నా చేయనున్నట్టు తెలిపారు. ప్రైవేటీకరణ ఆలోచన మానుకోవాలని, మొండి బకాయిదారులపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు రవికుమార్, సురేష్, దేవరామ్, శ్రీవత్సవ్, సింహాచలం, త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: స్థానిక ఎస్‌బీఐ బ్యాంచ్ సిబ్బంది భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు. బ్యాంకులను ప్రైవేటీకరించవద్దని కోరారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి బ్రాంచ్ మేనేజర్ గోవిందరావు, కార్యదర్శి ఎస్‌రాజేష్, రమేష్, పవన్, శ్రీధర్ నాయక్, రాజేష్ పాల్గొన్నారు.


ఇచ్ఛాపురంలో నిరసన వ్యక్తంచేస్తున్న ఎస్‌బీఐ సిబ్బంది

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పించన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19 మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

క్షణ క్షణం..

(హిరమండలం)

వంశధార రిజర్వాయర్ ప్రాంతం రోజురోజుకూ నివురుగప్పిన నిప్పులా మారుతోంది. సమస్యలు పరిష్కరించాకే పనులు చేపట్టాలని నిర్వాసితులు... చిన్నచిన్న సమస్యలను అధికారులతో మాట్లాడి సామరస్యంగా పరిష్కరించకోవాలని, పనులు అడ్డుకుంటే ఊరుకోమని పోలీసులు.. ఇలా ఎవరి వాదన వారిదే. ఫలితంగా పరిస్థితి చక్కబడకపోగా... రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతోంది.

పనులు ప్రారంభం.. అడ్డగింత

భారీ పోలీసు బందోబస్తు మధ్య హిరమండలం మండలం గార్లపాడు సమీపంలో అసంపూర్తిగా ఉన్న రిజర్వాయర్ గట్టు మూసే పనులను గురువారం అధికారులు చేపట్టారు. విషయం తెలుసుకున్న నిర్వాసితులు అడ్డుకునేందుకు రావడంతో ఈ ప్రాంతం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. సమస్యలు పరిష్కరించకుండా పనులు ఎలా చేస్తారని సర్పంచ్‌తో పాటు గ్రామస్థులు అధికారులను నిలదీశారు. దీంతో రెవెన్యూ అధికారులతో మాట్లాడిస్తామంటూ వారందరినీ మభ్యపెట్టి తీసుకువెళ్లిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతేకాకుండా వారందరినీ వేర్వేరు వాహనాల్లో వివిధ పోలీసు స్టేషన్లకు తరలించడంతో నిర్వాసితుల నుంచి మరింత వ్యతిరేకత రాజుకుంటోంది.

గార్లపాడు సమీపంలో అసంపూర్తిగా ఉన్న రిజర్వాయర్ గట్టు పనులు చేపట్టేందుకు గతంలో పలుమార్లు వంశధార అధికారులు ప్రయత్నించారు. దీని నిర్మాణం చేపడితే గ్రామానికి రహదారి సౌకర్యం లేకుండా పోతుందని, అన్ని సమస్యలకూ పరిష్కారం చూపాకే పనులు చేపట్టాలని గ్రామస్థులు అధికారులను కోరారు. అయినప్పటికీ ఈ ఏడాది జనవరిలో ఈ పోలీసు బలగాల మధ్య పనులు చేపట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఆ సమయంలో నిర్వాసితులు ఆందోళనకు దిగి భారీ విధ్వంసం సృష్టించారు. అప్పటి నుంచి ఈ పనులు చేసేందుకు గుత్తేదారు ముందుకు రాలేదు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంశధార రిజర్వాయర్ పనుల నత్తనడకపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వేగవంతం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవో పలుమార్లు నిర్వాసితులతో సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తామని, పనులకు సహకరించాలని కోరినప్పటికీ వారు అంగీకరించలేదు. ముందుగా సమస్యలు పరిష్కరించాకే పనులకు అంగీకరిస్తామని తేల్చి చెప్పడంతో గత్యంతరం లేని పరిస్థితుల మధ్య పోలీసు బలగాలను వినియోగించి పనులు పూర్తిచేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ మేరకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ వచ్చారు. నాలుగు రోజులుగా నిర్వాసిత గ్రామాల సమీపంలో పోలీసు బలగాలను మోహరించి పరిస్థితిని అంచనా వేశారు. డీఐజీ శ్రీకాంత్, ఎస్పీ త్రివిక్రమవర్మ నిర్వాసితులతో సమావేశం నిర్వహించి, సమస్యలపై అధికారులతో చర్చించి సామరస్యంగా పరిష్కరించుకోవాలని, చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఫలించని చర్చలు

ఈ నెల 7 న నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేసి తులగాం, గార్లపాడు ప్రాంతాల్లో పనులకు అంగీకరించాలని కలెక్టర్ ధనుంజయరెడ్డి కోరారు. ఆయా గ్రామాల్లో నిలిపివేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని కూడా హామీ ఇచ్చారు. అయితే నిర్వాసిత గ్రామ నేతలు మాత్రమే సమావేశానికి హాజరు కావడంతో, గ్రామాల్లోకి వచ్చి ప్రజలతో మాట్లాడాలని వారు కలెక్టర్‌కు సూచించారు. దీంతో బుధవారం గార్లపాడులో పాలకొండ ఆర్డీవో ఆధ్వర్యంలో నిర్వాసితులతో సమావేశం నిర్వహించగా నిర్వాసితులంతా అధికారులను అడ్డుకుని నిలదీశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పనులకు అంగీకరించబోమని తేల్చి చెప్పడంతో అధికారులు పోలీసు బలగాలను రంగంలోకి దించారు.

వ్యూహాత్మకంగా

పోలీసులు గురువారం ఉదయం నుంచే వ్యూహాత్మకంగా వ్యవహరించారు. నిర్వాసిత గ్రామాల సమీపంలో ఏర్పాటు చేసిన బలగాలను గార్లపాడు వద్ద రిజర్వాయర్ గట్టు పనులు చేపట్టే ప్రాంతానికి తరలించారు. ఉదయం 9 గంటలకు డీఎస్పీ సుబ్రమణ్యం సిబ్బందికి పలు సూచనలిచ్చారు. పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న వారిని కూడా వాహనాల్లో రిజర్వాయర్ వద్దకు తరలించారు. ఉదయం పది గంటల ప్రాంతంలో భారీ బందోబస్తు మధ్య యంత్రాలతో గట్టు నిర్మాణ పనులు ప్రారంభించారు. కొంత సేపటికి గార్లపాడు సర్పంచ్ నారా అరుణతో పాటు మరికొంత మంది మహిళలుడీఎస్పీ సుబ్రమణ్యం వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరించకుండా పనులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. గ్రామంలోకి అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరించాకే పనులు చేపడతామని హామీ ఇచ్చిన అధికారులు ఇప్పుడు బందోబస్తు మధ్య పనులు చేసేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. రెవెన్యూ అధికారులను ఇక్కడకు తీసుకురావాలని కోరారు.

చర్చలని పిలిచి.. అరెస్టులు

దీంతో పోలీసులు ఆర్డీవోతో మాట్లాడిస్తామని పనులు అడ్డుకునేందుకు వచ్చిన వారిని తీసుకువెళ్లి వారందరినీ అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి వాహనాల్లో పాతపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న గార్లపాడు, చిన్నకొల్లివలస గ్రామస్థులు పనుల వద్దకు చేరుకొని అధికారులను నిలదీశారు. మహిళలను ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. ఈ సమయంలో పోలీసులకు, నిర్వాసితులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పరిస్థితి విషమించడంతో పోలీసులు ఆందోళనకు దిగిన నిర్వాసితులను అదుపులోకి తీసుకొని వాహనాల్లో వేర్వేరు ప్రాంతాల్లోని పోలీసు స్టేషన్లకు తరలించారు. దీంతో భయపడిన నిర్వాసితులు వెనక్కి తగ్గారు. పనులు జరుగుతున్న ప్రాంతానికి దూరంగా ఉండి అధికారుల తీరుపై ధూషణలకు దిగారు. ఆ సమయంలోనూ వారందరినీ అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. వెంటబడి పట్టుకునేందుకు యత్నించారు. దీంతో నిర్వాసితులు పరుగులు తీశారు. పరిస్థితి పూర్తిగా పోలీసుల అదుపులోకి వెళ్లిపోవడంతో గ్రామాల్లోని వారెవరూ ఆ ప్రాంతానికి రావడానికి సాహసించలేదు. పోలీసులు అదుపులోకి తీసుకున్న సుమారు 50 మందిని పాతపట్నం, బూర్జ, ఆమదాలవలస పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

శభాష్ పోలీస్: ఎస్పీ

మధ్యాహ్నం ఎస్పీ త్రివిక్రమవర్మ పనులు చేపట్టిన ప్రాంతాన్ని పరిశీలించి, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసుల పనితీరును అభినందించారు. పనులు పర్యావేక్షిస్తున్న పాతకొండ ఆర్డీవో గున్నయ్య, తహసీల్దారు కాళీప్రసాదరావుల నుంచి వివరాలు తీసుకున్నారు. ఈఈ సీతారంనాయుడు ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహిస్తున్నారు.

అరెస్టులు అన్యాయం

సమస్యలు పరిష్కరించకుండా పనులు ఎలా చేస్తారని ప్రశ్నించేందుకు వచ్చిన నిర్వాసితులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్లకు తరలించడం అన్యాయమని నిర్వాసితులు అవేదన వ్యక్తం చేశారు.మహిళలతో పాటు సుమారు 50 మందిని అదుపులోకి తీసుకొని కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు.

పరిహారం ఇమ్మంటే నిర్బంధించారు



పోలీసుస్టేషన్ వద్ద నిర్వాసితులు

ఆమదాలవలస: వంశధార ప్రాజెక్టు నిర్మాణంలో గార్లపాడుకు చెందిన భూములన్నీ కోల్పోయామని న్యాయం చేసి ప్యాకేజీ అందించాలని కోరినా పోలీసులు మాట వినకుండా 45 మందిని జీపుల్లో ఎక్కి తరలించారని నిర్వాసితులు సురవరపు సింహాచలం, గవర గోవిందరావు, కొల్లి జగన్నాథం అన్నారు. గురువారం ఆమదాలవలస పోలీసుస్టేషన్‌లో 11 మంది నిర్వాసితులను నిర్బంధించారు. డీపట్టా భూములు కొల్పోయామని వాటికి ఇళ్లస్థలాలు ఇవ్వాలని శ్మశానవాటిక లేదనే తదితర సమస్యలపై రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని, దీంతో సర్వం కోల్పోయామన్నారు. పోలీసులు నిర్బంధించడానికి తాము చేసిన నేరమేమిటో చెప్పాలని, జిల్లా ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆమదాలవలస పోలీసు స్టేషన్‌లో వీరితో పాటు మడపాన అప్పారావు, ఎం.పాపారావు, వంజరాపు కలవయ్య, ఇ.తవిటినాయుడు, ఇ.కృష్ణరావు, అగతమూడి జయమ్మ, బి.కృష్ణవేణి, గేదెల లక్ష్మీ ఉన్నారు. జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు వీరిని ఇక్కడ ఉంచామని సీఐ నవీన్‌కుమార్ బదులిచ్చారు.

బూర్జ పోలీస్‌స్టేషన్‌లో...

బూర్జ: వంశధార నిర్వాసితులను బూర్జ పోలీస్ స్టేషన్‌లో ఉంచారు.పనులను అడ్డుకునేందుకు వీరు మూకుమ్మడిగా ప్రయత్నిస్తున్న తరుణంలో పోలీసులు 15 మందిని బూర్జ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పాతపట్నంలో...

పాతపట్నం: గార్లపాడు సర్పంచ్ ఎన్.అరుణకుమారితో పాటు 11 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని పాతపట్నం పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. వీరిలో ఐదుగురు మహిళలు కాగా, ఆరుగురు పురుషులున్నారు. వారిలో ఓ గర్భిణి కూడా ఉన్నట్టు సమాచారం. అదుపులోకి తీసుకున్న వారికి మధ్యాహ్న భోజనం, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ వారంతా నిరసనలో భాగంగా తిరస్కరిస్తున్నట్టు తెలుస్తోంది.

వైద్యులకూ ఇక పరీక్షే

(మొదటి పేజీ తరువాయి)

సర్కారు ఆసుపత్రి వైద్యుల్లో జవాబుదారీతనం ఏర్పడనుంది. జిల్లాలో 80 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలున్నాయి. ఇకపై ప్రతి పీహెచ్‌సీలో పనిచేసే వైద్యాధికారికి ప్రభుత్వం నెలవారీ గ్రేడ్లను ఇవ్వనుంది. జాతీయ ఆరోగ్యమిషన్, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ఆరోగ్యకార్యక్రమాలు పీహెచ్‌సీల్లో ఏ విధంగా నిర్వర్తిసున్నారు.. అమలు ఎలా ఎందో సంబంధిత పీహెచ్‌సీ వైద్యాధికారి నెలవారీ నివేదిక ఇవ్వాలి. వివరాలన్నీ పెరఫార్మెన్స్ కీ ఇండికేటర్‌లో నమోదవుతుంది. నెల రోజుల వ్యవధిలో ఎంతమంది రోగులను పరీక్షించారన్నదీ నమోదు చేయాలి. ఆసుపత్రిలో చేరిన రోగులకు అందిస్తున్న సేవలు, గర్భిణులను పరీక్షించి పరిస్థితి విషమం(హైరిస్క్)గా ఎంతమందిని గుర్తించారన్నదీ నమోదు చేయాలి. కచ్చితంగా నెలలో 2,500 మంది రోగుల్ని తప్పనిసరిగా వైద్యాధికారి తనిఖీచేయాల్సిందే. దీంతో బాటు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు, జననీ సురక్ష యోజనా ప్రోత్సాహకాల పంపిణీ, యధావిధిగా వ్యాక్సినేషన్, ఆసుపత్రిలో ప్రసవానికి వచ్చినవారికి డెలివరీ అనంతరం తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో ఇంటికి పంపడం, బిడ్డకు సంరక్షణగా అందిస్తున్న ఎన్టీఆర్ బేబీకిట్ల పంపిణీ ఇలా అన్ని అంశాలకు మార్కులను కేటాయిస్తారు. వీటి ఆధారంగానే గ్రేడ్‌ను కేటాయిస్తారు. నెలలో వైద్యాధికారి ఎన్నిరోజులు సెలవులో ఉన్నారు... ఆరోగ్య ఉప కేంద్రాలను ఎప్పుడెప్పుడు పరిశీలించి వైద్యసేవలందించారు... గ్రామాల్లో అంటువ్యాధుల ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలపై కచ్చితంగా వివరాలు పొందుపరచాలి. దీంతో వైద్యాధికారి నెలవారీ కదలికలు తరువాతి నెల పదో తారీఖులోగా జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయానికి అందజేయాలి. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించిన తేదీ, సమావేశంలో తీర్మానించిన అంశాలను సమగ్రంగా పొందుపరచాలి. దీని ఆధారంగా ఒక్కో కార్యక్రమానికి గరిష్ఠంగా ఐదు మార్కులు కేటాయిస్తారు. వంద మార్కులకు లెక్కిస్తారు. అత్యధిక మార్కులు సాధించినవారికి ప్రోత్సాహకాలను అందిస్తారు. ఈ విధానం ప్రతీనెలా కొనసాగుతుంది. ఈ నివేదిక నేరుగా వైద్యఆరోగ్యశాఖ కమిషనర్‌కు, ప్రిన్సిపల్ కార్యదర్శికి చేరుతుంది. మంచి గ్రేడ్ లభించిన వారికి ప్రోత్సాహకం, తక్కువ గ్రేడ్ లభించేవారికి పనితీరు మెరుగుపరచుకోవాలంటూ హెచ్చరికలు అందుతుంటాయి. దీంతో ప్రతి పీహెచ్‌సీ పరిధిలో ఇకపై వైద్యులు స్థానికంగా నివాసం ఉండటంతోపాటు రోగులకు మెరుగైన సేవలందే వీలుంది.

● సీహెచ్‌సీల మాదిరిగానే...

ఇప్పటివరకు సీహెచ్‌సీలకు మాత్రమే గ్రేడింగ్ ఉండేది. ఇటీవలే పీహెచ్‌సీలకు అమలుచేశారు. వైద్యాధికారి నివేదిక ఆధారంగానే మార్కులు కేటాయించి గ్రేడ్ ఇస్తాం. తక్కువ గ్రేడ్ వచ్చిన వైద్యాధికారిపై ప్రత్యేక దృష్టిసారిస్తాం. రోగులకు పారదర్శకంగా సేవలు లభించడంతోపాటు వైద్య ఆరోగ్య కార్యక్రమాలు సక్రమంగా అమలుకానున్నాయి. **- డా.సనపల తిరుపతిరావు, డీఎంహెచ్‌వో**

'నగరం'లో సినిమాలు

కీర్తిక	నక్షత్రం
కిన్నెర	నేనే రాజు నేనే మంత్రి
కీర్తన	జయ జానకి నాయక
సూర్యమహల్	లై
మారుతి	జయ జానకి నాయక
సన్‌మ్యాక్స్	జయ జానకి నాయక
సరస్వతి మహల్	లై
ఎస్‌వీసీ	ఫిదా
రామకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

జంతర్‌మంతర్

1. శఆయం ▸ ....
2. రుబవు ▸ ....
3. రువుత ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▸ ....
2. HROE ▸ ....
3. SWET ▸ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	F	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	F	V	X	E	H	L	I	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్

యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

కన్నులపండువగా.. సప్తాహం



భక్తులను ఆశీర్వదిస్తున్న బాబా



ఆకట్టుకున్న కోలాటం

(శ్రీకాకుళం సిటీ)
శ్రీకాకుళంలోని బొందిలీపురం షిర్డీసాయినాథుని సప్తాహం అత్యంత వేడుకగా నిర్వహించారు. షిర్డీసాయినాథుని చరిత్రను కళ్లకు కట్టినట్టు ప్రదర్శించారు. సాయిబాబా మహత్యాన్ని తెలియజేసిన ఈ ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. సాయిబాబా ఆశీర్వాదాలు, భక్తుల ఆలాపనలు, స్వామివారి మల్లయుద్ధాలు, ధూపదీప, నైవేద్యాలతో, కోలాట నృత్యాలతో కొనసాగింది. బొందిలీపురం మందిరం నుంచి చిన్నబజార్, స్టేట్‌బ్యాంక్ మీదుగా జీటీ రోడ్డు వరకు సాగింది. భారతదేశంలో ఎక్కడాలేని విధంగా ప్రప్రథమంగా 432వ సప్తాహ పారాయణ సందర్భంగా షిర్డీసాయినాథుని పాదుకులను ఊరేగించారు. మరాఠా వేషధారణలతో ద్వార పు కిషోర్ సాయివేషధారణ ఎంతగానో ఆకట్టుకుంది. ఒప్పంగి కోలాట నృత్యాలతో ఊరేగింపు కొనసాగింది. కార్యక్రమాల్లో సాయిభక్తులు కొం క్యాన మురళీధర్, ఏవో శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యశర్మ, సత్యనారాయణ, కృష్ణమోహన్, కొంక్యాన శివశంకర్, వెంకటరావు పాల్గొన్నారు.



మహిళల భక్తి గీతాల ఆలాపన



భక్తులతో కుస్తీ పడుతున్న షిర్డీ సాయిబాబా

శివసాగర్ బీచ్ అభివృద్ధికి రూ.75 లక్షలు

● జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు

శివసాగర్‌బీచ్(వజ్రపుకొత్తూరు): జిల్లాలో పర్యాటక కేంద్రాల్లో ఒకటిగా ఉన్న శివసాగర్ బీచ్ అభివృద్ధికి రూ.75 లక్షలు విడుదలైనట్టు జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎన్.నారాయణరావు తెలిపారు. గురువారం ఆయన శివసాగర్ బీచ్‌ను సందర్శించి బీచ్ అభివృద్ధికి గల అవకాశాలు పరిశీలించారు. ఈ నిధులు పర్యాటకుల సందర్శనార్థం తీరంలో బెంచీలు, విశ్రాంతి భవనాలు, మరుగుదొడ్లు, పక్కా రహదారుల నిర్మాణానికి వెచ్చిస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్ర పర్యాటక శాఖ నిధులు విడుదల చేసిందని, టెండర్లు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. వజ్రపుకొత్తూరు సర్వేయర్ కె.తిరుపతిరావును కలసి తీరంలో భూములు సర్వేచేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ సూరాడ మోహనరావు, టీడీపీ నేతలు కాస మాధవరావు, ఎ.ఈశ్వరరావు, కోనేరు కామేశ్వరావు పాల్గొన్నారు.



శివసాగర్ బీచ్‌లో పర్యాటక అధికారి నారాయణరావు తదితరులు

మంత్రి ప్రకటనతో బీచ్‌కు మహర్దశ..

అక్కుపల్లిలో మత్స్యకారుల బీసీ గురుకుల పాఠశాల ప్రారంభానికి గత నెలలో వచ్చిన రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శివాజీని స్థానిక నాయకులు కలసి శివసాగర్ బీచ్‌ను అభివృద్ధి చేయాలని వినతిపత్రం అందించారు. దీనిపై స్పందించిన మంత్రి బీచ్ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి ప్రకటించిన నెల రోజుల్లోనే బీచ్ అభివృద్ధికి రూ.75 లక్షలు విడుదల కావడంపై స్థానికులు హర్షం ప్రకటించారు.

కిలిమంజారో పర్వతారోహణకు వంగర యువతి

వంగర: వంగర మండలంలోని మరువాడకు చెందిన గేదెల చిన్నమ్మడు ఆఫ్రికాలో కిలిమంజారో పర్వతారోహణకు ఎంపికయ్యారు. ఈమె తల్లిదండ్రులు కొన్నేళ్ల కిందట ప్రమాదవశాత్తూ మృతిచెందడంతో బంధువుల ఆశ్రయం పొందింది. అనంతరం జిల్లా యువజన సర్వీసు శాఖ సహకారంతో డార్జిలింగ్‌లోని హిమాలయాస్ మౌంటెనింగ్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ తీసుకుంది. అక్కడ మంచి నైపుణ్యత కనబరిచిన ఈమె 2016లో చైనా సరిహద్దు ప్రాంతమైన బీసీరాం పర్వత అధిరోహణలో మంచి ప్రతిభ కనబరిచింది. దీంతో ప్రోత్సాహకాలు అందుకున్న చిన్నమ్మడు .. కిలిమంజారో పర్వతారోహణకు ఎంపికైంది.

శిక్షణ పొందడంతో పాటు విదేశాలకు వెళ్లడానికి స్థోమత లేని చిన్నమ్మడుకు సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శివశంకర్ గిరిజనాభివృద్ధి సంస్థ నుంచి రూ.3.50 లక్షలు పారితోషికం అందజేశారు. దీంతో చిన్నమ్మడు గురువారం సాయంత్రం ముంబై నుంచి కిలిమంజారో పర్వతారోహణకు బయల్దేరింది.



ముంబై ఎయిర్‌పోర్టులో చిన్నమ్మడు

పీర్ గ్రూప్ ఎంపిక సత్వరమే చేపట్టండి

● జేసీ-2 రజనీకాంతరావు

డేఅండ్ నైట్ జంక్షన్ : జిల్లాలో కిశోర వికాసం కార్యక్రమం అమలుకు అవసరమైన పీర్ గ్రూప్ ఎంపిక యుద్ధప్రాతిపదికన చేపట్టాలని జేసీ-2 రజనీకాంతారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంపై ఏర్పాటైన జిల్లా స్థాయి సంఘ సమావేశం గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ-2 మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అమలుకు విధి, విధానాలు రూపొందించాలని సూచించారు. కిశోర్‌వికాస్ కార్యక్రమంపై బాలికలకు అవగాహన కల్పించాల్సి ఉన్నందున వారి వివరాలను సేకరించాలని సభ్యులను ఆదేశించారు. తొలి దశలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కేజీబీవీ వసతిగృహాల్లో విద్యనభ్యసిస్తున్న వారి వివరాలు సేకరించాలని సూచించారు. పీర్ గ్రూప్‌లకు శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ ట్రైనీలను కూడా ఎంపిక చేయాలన్నారు. వీరికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. పీర్ గ్రూప్‌లు కిశోర్ బాలికలు ఉండే చోటుకు వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పిస్తారు. ఇది చాలా పెద్ద కార్యక్రమయని ఎంతమాత్రం నిర్లక్ష్యం తగదన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ కె.లీలావతి, శిశు సంరక్షణాధికారి కేవీ రమణ, డీఎంహెచ్‌వో ఎస్.తిరుపతిరావు, డీఈవో ఎ.ప్రభాకరరావు, సర్వశిక్షఅభియాన్ పీవో ఎస్.త్రినాథ రావు, సోషల్ వెల్ఫేర్ డీడీ ధనుంజయరావు, ఏఎస్‌డబ్ల్యూవో కె.శ్రీదేవి, కమ్యూనిటీ మెడిసిన్ ప్రొఫెసర్ డా.నాగేంద్రనాయుడు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ-2 రజనీకాంతరావు

ఎస్‌డబ్ల్యూ పీసీ నిర్మాణాలు త్వరగా చేపట్టండి

సింధువాడ (సరుబుజ్జిలి): మండలంలోగల అన్ని పంచాయతీల్లో ఎస్‌డబ్ల్యూ పీసీ నిర్మాణాలు త్వరగా చేపట్టాలని ఈవోపీఆర్‌డీ ఎం.విజయభాస్కర్ అన్నారు. మండలంలోగల సింధువాడ పంచాయతీలో గురువారం చెత్త నుంచి సంపదతయారీ కేంద్రాల నిర్మాణాలకోసం స్థల పరిశీలన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు మూడు షెడ్‌ల నిర్మాణాలు చేపట్టామని, త్వరలో రొట్టవలసలోను, సింధువాడ పంచాయతీలో స్థల పరిశీలన చేశామన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోవింద వెంకట శివానందమూర్తి (బాబు), పంచాయతీ కార్యదర్శి పి.విజయలక్ష్మి, ఎన్‌ఆర్ ఈజీఎస్ సిబ్బంది, గ్రామస్థులు హాజరయ్యారు.

ఆంధ్రజ్యోతి 12
ఆమదాలవలస
శుక్రవారం 11 ఆగస్టు 2017
ఆమదాలవలస ● సరుబుజ్జిలి ● బూర్జ ● పొందూరు

కట్టెలతో వంట.. ఏటా ఇదే తంట

- మారేనా మధ్యాహ్న భోజన పథకం తీరు..?
- ఆరుబయటే వంటలు, శిథిల భవనాల్లో పాట్లు
- వంట ఏజెన్సీలకు తప్పని కష్టం



శిథిల భవనంలో అన్నం వార్చుతున్న నిర్వాహకులు, (ఇన్‌సెట్‌లో) పైన పగులిచ్చిన రేకులు

ఆమదాలవలస/రూరల్: శిథిల భవనాలు.. ఆరుబయటే వంటలు.. కట్టెల పొయ్యితో తంటాలు.. కొన్నిచోట్ల స్థలంకూడా లేని వైనం.. ఇదీ మధ్యాహ్న భోజన పథకం తీరు.. పురపాలక సంఘంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం తీరు అధ్వానంగా తయారయ్యింది. గ్యాస్ పొయ్యిలు లేకపోవడంతో కట్టెలతోనే చేతులు కాల్చుకునే పరిస్థితి దాపురిస్తోంది. పురపాలక సంఘంలో 29 ప్రాథమిక, 9 యూపీ, 5 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 2,591 మంది విద్యార్థులు ఉన్నారు. మండలంలో ప్రాథమిక పాఠశాలు 52, ఉన్నత పాఠశాలలు 7, యూపీ పాఠశాలు11 వీటిలో సుమారుగా 3,200 మంది విద్యార్థులున్నారు. అయితే పురపాలక సంఘంలో పరిశీలిస్తే సగానికి పైగా పాఠశాలల్లో వంటగదులు లేవు. కొన్నిచోట్ల నిర్మాణానికి స్థలాలు లేవు. మరికొన్ని చోట్ల శిథిల భవనాలే గతి. మన్నయ్యపేట, సొట్టవానిపేటతో పాటు పలు పాఠశాలల్లో వంట గదుల నిర్మాణానికి సరైన స్థలాలు లేకపోవడం ఆశ్చర్యకరం.



కట్టెల పొయ్యిపై వంట చేసిన దృశ్యం

పాఠశాల గదుల్లోనే..

మండలంలో వెదుళ్ళవలస, కొత్తవలస, కొర్లకోట గ్రామాల్లో వంట గదులు ఉన్నా వాటిలో వంటచేయడానికి వీలులేకపోవడంతో ఏజెన్సీవారు ఆరు బయటనే వంట చేయాల్సి వస్తోంది. తొగరాం ఉన్నత పాఠశాలకు వంటగది లేకపోవడంతో పాఠశాల గదుల్లోనే వంట సాగిస్తున్నారు. వర్షం పడితే ఇంటి వద్దనే వంటలు చేసి తీసుకుని రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ప్రకటనలకే పరిమితం..

నిత్యం వంట ఏజెన్సీలకు వంట శాలలు నిర్మిస్తాం.. గ్యాస్ పొయ్యిలు అందిస్తాం.. అని చెబుతున్న పాలకులు ప్రకటనలకే పరిమితం చేస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబందించి మౌలిక సదుపాయల కల్పనపై దృష్టి సారించాల్సిన విద్యాశాఖ, సర్వశిక్షా భియాన్ అధికారుల జాడే లేదు. దీంతో వంట నిర్వాహకులు అవస్థలు ఎదుర్కొంటున్నారు.

వంట గది నిర్మించండి



వర్షం పడితే వంట గది నీటితో నిండిపోతుంది. ఇంతవరకు గ్యాస్ పొయ్యిలు అందించలేదు. కట్టెల పొయ్యిపైనే వంట చేస్తున్నాం. అలాగే వంట గది నూతన నిర్మాణం చేపడితే బాగుంటుంది.

- మెట్ట ఈశ్వరమ్మ, వంట ఏజెన్సీ సభ్యురాలు, ఆమదాలవలస

ప్రతిపాదనలు పంపించాం



అవసరమైన చోట్ల వంట గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. అనేక పాఠశాలల్లో వంటగదులు అవసరమని నా దృష్టికి వచ్చింది. వీటిపైన పూర్తిస్థాయిలో పరిశీలన జరిపి జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు అందించాం. నిర్మాణానికి మంజూరు పత్రాలు అందుతున్నా.. నిధులు విడుదల కాకపోవడంతో జాప్యం జరుగుతోంది.

- బి.చంద్రశేఖర్, మండల విద్యాశాఖాధికారి

రైతు సమస్యల పరిష్కారానికి చర్యలు

పెద్దసవలాపురం (సరుబుజ్జిలి): గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ప్రభాకర్‌జేమ్స్ అన్నారు. మండలంలోగల కొత్తకోట, పెద్దసవలాపురం గ్రామాల్లో గురువారం నిర్వహించిన రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే ఏఎంసీ చైర్మన్ పల్లి భాస్కరరావు పెద్దసవలాపురం గ్రామంలో నిర్వహించిన రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. కొత్తకోట, పెద్దసవలాపురం గ్రామాల్లో వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో డీటీఎం ఎన్ ప్రసాద్, సర్వేయర్ పీవీ సూర్యనారాయణ, ఆర్‌ఐలు, అన్ని శాఖల సిబ్బంది, గ్రామసర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

'అర్హు లందరికీ ఇళ్లు అందిస్తాం'

ఆమదాలవలస: పురపాలక సంఘంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ తమ్మినేని గీత సహాయంతో ఇళ్లు అందిస్తామని మున్సిపల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం ఇళ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉంటే మేలు చేకురుతుందని అన్నారు. పథకాలపై అవగాహన లేకపోతే పక్కదారి పట్టేందుకు అవకాశాలుంటాయని చెప్పారు. పురపాలక సంఘంలో దాదాపుగా 2,000 మంది ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం కార్యచరణ రూపొందించిందని, ఇప్పటికే తిమ్మాపురం వద్ద 512 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. ప్రధాని మంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ గృహకల్ప ద్వారా ఇళ్లు అందిస్తామని అన్నారు. దాదాపుగా 1,200 మంది సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకున్నారని లబ్ధిదారులు ఇచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పొందుపర్చామని ప్రతి లబ్ధిదారుడి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలన జరిపామని అందులో 196 మందికి పక్కా ఇళ్లు ఉన్నట్లు



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రాము

గుర్తించామని వివరించారు. పక్కా గృహ నిర్మాణంలో అపోహలు నమ్మవద్దని, 300 స్కేర్ పీట్ స్థలంలో ఇంటి నిర్మాణానికి రూ.500, 365 స్కేర్ ఫీట్ స్థలానికి రూ.50 వేలు, 430 స్కేర్ ఫీట్ స్థలంలో రూ.1లక్ష లబ్ధిదారుడి వాటా చెల్లించాల్సి ఉందని తెలిపారు. దీనికి పీఎంఎవై, ఎన్టీఆర్ గృహ కల్పన కింద రూ.3 లక్షలు ప్రభుత్వం వివిధ దశల్లో అందిస్తుందని, మిగిలిన బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు అవకాశాలున్నాయని తెలిపారు. కార్యక్రమంలో టీపీవో పి.కనకరావు, టీపీఎస్ జి.సీతారాం, కౌన్సిలర్ సంపతిరావు మురళీరావు, పీవీకే రాజు తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్ రుసుం చెల్లించలేదని ప్రయాణికుడిపై దాడి

- పోలీసులకు ఫిర్యాదు

ఆమదాలవలస: ఆమదాలవలస రైల్వేస్టేషన్‌లో పార్కింగ్ నిర్వహిస్తున్న వ్యక్తి ఒక ప్రయాణికుడిపై దాడి పాల్పడ్డాడు. శ్రీకాకుళం డీఎస్‌వో కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్‌ఐ వై.అనంతకుమార్ విశాఖ ఎక్స్‌ప్రెస్‌కు వెళ్లేందుకు తన కుటుంబ సభ్యులతో కారుతో మెట్టక్కివలస వైపు నుంచి రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు. ఇటువైపున ఉన్న పార్కింగ్ స్థలం సమీపంలో కారును పార్కు చేశాడు. పార్కింగ్ నిర్వాహకుడు తరుణసాయి పార్కింగ్ రుసుం చెల్లించాలని ఆర్‌ఐను పట్టుపట్టారు. ఇటువైపు వాహనాన్ని పార్కింగ్ చేస్తే ఎటువంటి రుసుం చెల్లించాల్సి అవసరంలేదని చెప్పినా, సదురు ఆ వ్యక్తి చెల్లించాల్సిందేనని భీష్మించి కూర్చున్నాడు. ఈ క్రమంలో సాయితరుణ తన సోదరునికి ఫోన్ చేసి విషయాన్ని తెలియజేశాడు. దుర్గాప్రసాద్ అక్కడికి చేరుకిని ఆర్‌ఐతో వాగ్వాదానికి దిగారు. తన కుటుంబ సభ్యులను విశాఖ ఎక్స్‌ప్రె స్‌కు ఎక్కించి వస్తానని అనంతకుమార్ ముందుకు సాగుతుండగా పార్కింగ్ నిర్వాహకులు దాడికి పాల్పడ్డారు. ఇంతలో రైలు కదలి వెళ్లి పోవడంతో ఆర్‌ఐ కుటుంబ సభ్యులు ఎక్కలేకపోయారు. దీంతో ఆర్‌ఐ జీఆర్పీ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా రెవెన్యూ సంఘం ప్రధాన కార్యదర్శి బి.ప్రకాష్ స్థానిక రెవెన్యూ అధికారులు దిగ్భ్రాంతి చెందారు. ఈ ఘట నపై జీఆర్పీ పోలీసులకు, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అవినీతి నిర్మూలనే క్విట్ ఇండియా నిర్వచనం



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

ఆమదాలవలస రూరల్: పూర్తి స్థాయి అవినీతి నిర్మూలనే క్విట్ ఇండియా ఉద్యమానికి పూర్తి నిర్వచనమని బీజేపీ రాష్ట్ర మజ్దూర్ మోర్చ ఉపాధ్యక్షుడు పేడాడ సన్యాసప్పారావు అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 75 ఏళ్లు పురస్కరించుకుని పట్టణంలోని ఒన్‌వే జంక్షన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద బీజేపీ నాయకులు గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సాధనలో క్విట్ ఇండియా ఉద్యమం కీలక పాత్ర పోషించిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బెండి రవికాంత్, పేడాడ సూరపునాయుడు, చింతాడ అప్పారావు పాల్గొన్నారు.

క్రీడలతో మనో వికాసం

- మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత



క్రీడలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ఆమదాలవలస: క్రీడలు మనోవికాసం కలిగిస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన మున్సిపల్ స్థాయి క్రీడలను ఆమె గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో తమ్మినేని విద్యాసాగర్, ప్రధానోపాధ్యాయులు బి.రాజగోపాలరావు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించండి

- ఈవోపీఆర్‌డీ విజయభాస్కర్

వీరమల్లిపేట (సరుబుజ్జిలి): గ్రామల అభివృద్ధికి గ్రామస్థులందరూ సహాయసహకారాలు అందించాలని ఈవోపీఆర్డీ ఎం.విజయభాస్కర్ అన్నారు. మండలంలోగల దత్తత గ్రామాలైన సింధువాడ, వీరమల్లిపేటల్లో గ్రామస్థులతో ఆయన గురువారం అవగాహన నిర్వహించారు. గ్రామస్థులతో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య నివారణ చర్యలు నిర్వహించాలని, బావుల్లో, చేతిపంపుల చుట్టూ బ్లీచింగ్ చేసి క్లోరినేషన్ చేయించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవింద వెంకట శివానందమూర్తి, పంచాయతీ కార్యదర్శి పి.విజయలక్ష్మి, హెల్త్ సిబ్బంది, గ్రామస్థులు హాజరయ్యారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో చిన్నారులకు ఆరోగ్యం



ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమంలో పాల్గొన్న ఈవోపీఆర్డీ

వీరమల్లిపేట (సరుబుజ్జిలి): ఎంఆర్ (మీజిల్స్, రుబెల్లా) వ్యాక్సిన్‌తో చిన్నారులకు ఆరోగ్య రక్షణ కలుగుతుందని స్థానిక సర్పంచ్ గోవింద వెంకట శివానందమూర్తి (బాబు) అన్నారు. గ్రామంలో గురువారం నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ఎం.విజయభాస్కర్, పంచాయతీ కార్యదర్శి పి.విజయలక్ష్మి, హెల్త్ సిబ్బంది, పలువురు గ్రామస్థులు హాజరయ్యారు.

ఉత్తమ మోడల్ పాఠశాలగా పొందూరు

పొందూరు: వావిలపల్లిపేట మోడల్ పాఠశాల రాష్ట్రంలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైంది. జిల్లా విద్యాశాఖాధికారి నుంచి పాఠశాలకు సమాచారం అందింది. ఈఅవార్డును స్వాతంత్ర్యదినోత్సవం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా ప్రిన్సిపాల్ మార్తాతిలకం అందుకోనున్నారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలకు ఏర్పాట్లు

రణస్థలం : స్థానిక రాధాగోవింద మందిరంలో ఈనెల 15న నిర్వహించనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేపడుతున్నారు. ఉదయం 5 గంటలకు మంగళహారితితో ప్రారంభమై, హరినామ సంకీర్తన, భాగవత ప్రవచనం, హరినామ సంకీర్తణ, శ్రీల ప్రభుపాద వారి అభిషేకాలు జరగనున్నాయని ఆలయ సేవా భక్త బృందం తెలిపారు. సాయంత్రం 3.30కు ఉట్లోత్సవం కార్యక్రమం చేపడుతున్నట్టు వారు అన్నారు. అనంతరం తలసి హారతి నిర్వహించనున్నామని, భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ను కొనసాగించండి

● ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు

డి.మత్స్యలేశం(ఎచ్చెర్ల): మండలం డి.మత్స్యలేశంలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గనగళ్ల అప్పారావును కొనసాగించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అప్పారావు 2008 నుంచి 2015 వరకు ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయకునిగా పనిచేశారు. ఆ పంచాయతీలో 75 శాతం పనులు చేపట్టలేదన్న కారణంతో ఆయన్ను తొలగించారు. సామాజిక తనిఖీల్లో వీరిపై ఎటువంటి ఫిర్యాదులు లేకపోతే విధుల్లోకి తీసుకోవాలని 2016 నవంబర్‌లో అప్పటి కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ఉత్తర్వులు అమలు కాకపోవడంతో అప్పారావు హైకోర్టును ఆశ్రయించారు. అప్పారావును తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

అగ్నిప్రమాదాలపై అవగాహన అవసరం


అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగహన కల్పిస్తున్న దృశ్యం

కోష్ఠ (రణస్థలం) : అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని అగ్నిమాపక అధికారి కే.అన్నాజీరావు అన్నారు. మండలం కోష్ట గ్రామంలో సక్సెస్ పాఠశాలలో గురువారం అగ్నిప్రమాదాల నివారణపై మాక్‌డ్రిల్ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు గ్యాస్‌పై వంటచేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాల్లో గాయపడిన వారిని ఏవిధంగా సురక్షిత ప్రాంతానికి తరలించాలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వి.భాస్కరరావు, ఏ. సత్యనారాయణ, జనార్ధనరావు, మోహన్‌రావు, ఎస్.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పోరాటానికి కృషి

రణస్థలం : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూనియన్‌ద్వారా కృషి చేస్తానని, సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని యూటీఎఫ్ నాయకుడు డి.కిషోర్ అన్నారు. గురువారం యూటీఎఫ్ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పాఠశాల నిర్వహన, విద్యార్థుల పరీక్షా ఫలితాల్లో మండలానికి మంచి గుర్తింపుతెస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పి.అప్పారావు, డి.కోటేశ్వరరావు, రామావతారం, సువర్ణ రాజు, వెంకటేశ్వరి, అన్నపూర్ణ, కరణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దేశ చరిత్ర, సంస్కృతి తెలుసుకోండి

చిలకపాలెం(ఎచ్చెర్ల) : భారతదేశానికి ఉన్న చరిత్ర, సంస్కృతి ప్రపంచంలో ఏ దేశానికి లేదని రీసోర్స్‌పర్సన్ డాక్టర్ రామజోగినాయుడు అన్నారు. స్థానిక శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌వైకే వలంటీర్ల శిక్షణ తరగతుల్లో భాగంగా భారత దేశ చరిత్ర, సంస్కృతిపై గురువారం ఆయన మాట్లాడారు. విశాలమైన భారతదేశానికి ఎంతో ఘన చరిత్ర వుందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం ప్రదర్శించడమే మన దేశ ప్రత్యేకతని ఆయన తెలిపారు. దేశం మనకేమి ఇచ్చేందేనకన్నా, దేశానికి మనం ఏమి చేశామని ప్రశ్నించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ఎన్‌వైకే ప్రతినిధి సీర సత్యనారాయణ, సోషల్ వర్కర్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఎచ్చెర్లలో పారిశుధ్య పనులు

ఎచ్చెర్ల: మండల కేంద్రం ఎచ్చెర్లలో సర్పంచ్ మెండ రాజారావు పర్యవేక్షణలో పారి శుధ్య పనులు గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా కాలువల్లో పేరుకుపోయిన పూ డికలను, రోడ్లపై ఉన్న వ్యర్థా లను తొలగించారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతిరావు పాల్గొన్నారు.

తోటపల్లి గండి పనులను పరిశీలించిన ఎస్ఈ

లావేరు : లావేరు వద్ద జరుగుతున్న తోటపల్లి కాలువ గండి పనులను ఎస్ఈ డోల తిరుమలరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలువ ద్వారా ఈనెల 12న రాష్ట్ర మంత్రి కిమిడి కళావెంకటరావు సాగునీటిని విడుదల చేయనున్నట్టు ఆయన తెలిపారు. దీని కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. శనివారం నుంచి లావేరు మండలానికి తోటపల్లి కాలువ ద్వారా సాగునీరు అందుతుందని ఆయన అన్నారు. ఈయన వెంట ఏఎంసీ చైర్మన్ ఐ.తోటయ్యాదొర, మండల ప్రత్యేకాహ్వానితులు ముప్పిడి సురేష్ తదితరులు ఉన్నారు.

బాలారిష్టాల్లో.. ఈఎస్ఐ ఆసుపత్రి

● అరకొర సౌకర్యాలే గతి
● వేధిస్తున్న సిబ్బంది కొరత
● కార్మికుల అవస్థలు
● పట్టించుకోని అధికారులు



వైద్యం కోసం క్యూలో ఉన్న రోగులు
పైడిభీమవరంలోని ఈఎస్ఐ ఆసుపత్రి

రణస్థలం : పైడిభీమవరంలోని ఈఎస్ఐ ఆసుప్రతి బాలారిష్టాల నడుమ కొట్టుమిట్టాడుతోంది. ఆసుపత్రి ఏర్పాటు చేసి ఏడేళ్లు గడుస్తున్నా సమస్యలు ఇప్పటికీ వెంటాడుతున్నాయి. కనీస సౌకర్యాలు లేక రోగులు అవస్థలు పడుతున్నారు. మరోవైపు సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. దీంతో కార్మికులు ప్రైవేట్ ఆసుప్రతులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఐదుగురు డాక్టర్లు ఉండాల్సి ఉండగా.. ప్రస్తుతం ఇద్దరితో నెట్టుకొస్తున్నారు. హైటెక్ అంబులెన్స్ కేటాయించినట్టు జీవోలో ఉన్నప్పటికీ నేటికీ అది అమలు కాలేదు. ఈ ఆసుపత్రి పరిధిలో వివిధ రంగాలకు చెందిన 1,50,000 మంది కార్మికులకు వైద్యసేవలు అందించాల్సి ఉంది. ఒకొక్క కార్మికుడు వేతనం నుంచి రూ. 1.75 శాతం, పరిశ్రమ యాజమాన్యం ఒక్కో కార్మికుడుకి రూ. 4.75శాతం ఈఎస్ఐ ఆసుపత్రికి జమచేస్తున్నారు. నెలకు సుమారు రూ. 73 లక్షల వరకు ఈ ఆసుపత్రికి అందుతోంది. రోజుకు 200 ఓపీలు వస్తున్నా.. పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో రోగులకు సరైన వైద్యసేవలు అందించలేకపోతున్నారు. అత్యవసర సమయంలో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని కార్మికులు వాపోతున్నారు. పైడిభీమవరం ఏపీఐఐసీకి సంబంధించిన స్థలంలో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటకు 2276 చదరపు అడుగుల స్థలం కేటాయించి మూడేళ్లు గడుస్తోంది. ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకోకపోవడంతో ఇప్పటికీ అద్దె భవనంలోనే విధులు నిర్వహిస్తున్నారు. కార్మికులు, పరిశ్రమల యాజమాన్యాల నుంచి నుంచి నెలకు లక్షల రూపాయలు అందుతున్నప్పటికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారని కార్మికుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈఎస్ఐ ఆసుపత్రికి కేటాయించిన స్థలంలో సొంత భవనం నిర్మాణం చేపట్టి, కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కొన్ని రోజులుగా ఆందోళనలు, ధర్నాలు చేపడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి కనీస స్పందన లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు చొరవ తీసుకొని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

సిబ్బందిని ఏర్పాటు చేయండి



పూర్తిస్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేసి, కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రోజుకు 200 మంది ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతున్నారు. పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందడం లేదు. మెరిగైన వైద్యం కోసం విశాఖపట్నం వెళ్ళాల్సి వస్తోంది.

- పి.తేజేశ్వరరావు, సీఐటీయూ నాయకులు

ఉపాధి పనుల పరిశీలన


పంట సంజీవని తవ్వకాలను పరిశీలిస్తున్న బృందం

పొన్నాడ(ఎచ్చెర్ల): మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకంలో భాగంగా చేపట్టిన పంట సంజీవిని కుంటలను కమిషనర్ ఆఫీష్ బృందం గురువారం పరిశీలించింది. పొన్నాడలో తవ్విన నీటికుంటలను బృందం సభ్యులు ఆఫీసు చీఫ్ అకౌంట్ ఆఫీసర్, ఏ.నాగమహేశ్వరరావు, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ ఏఎస్ఆర్‌కే మూర్తిలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. 2016-17లో రూ. 2.5కోట్లు వెచ్చించి ఉపాధి పనులు చేపట్టామని, ఈ ఏడాది ఇప్పటి వరకు రూ. 1.3 కోట్లతో పనులు చేపడుతున్నామని ఏపీవో సీహెచ్.సత్యనారాయణ ఈ బృందానికి వివరించారు. 100 పంట సంజీవని కుంటల తవ్వకాలు జరిగాయని తెలిపారు. అనంతరం బృంద సభ్యులు మాట్లాడుతూ ఉపాధి హామీ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. రికార్డుల్లో బ్యాంకు అకౌంటు నెంబర్, ఆధార్ కార్డు నెంబర్ వివరాలు నమోదు చేయాలన్నారు. పనులు జరిగే తీరు, వేతనాలు చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ పంచాది రాధ, క్లస్టర్ జేఈ టి.సురేష్ కుమార్, డుమా ఏపీవో శ్రీనివాస్, నారాయణపురం ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షుడు పంచిరెడ్డి సత్యనారాయణ, స్థానిక స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పంచిరెడ్డి క్రిష్ణారావు, కార్యదర్శి కె.శివచరణ్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైనవారికే రుణాల మంజూరు


దరఖాస్తులను పరిశీలిస్తున్న దృశ్యం

జి.సిగడాం: బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రుణాలు మంజూరు చేస్తామని ఎంపీపీ డొంక సూరీడమ్మ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పి మురళీమోహన్‌కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుణాలు పొందిన లబ్ధిదారులు యూనిట్లు స్థాపించి, ప్రతి నెలా వాయిదాలను ఆయా బ్యాంకులకు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు పి.శ్రీనివాసరావు, కే.పూర్ణిమ, వి.మాధవిలత, పార్టీ నాయకులు మక్క సాయిబాబునాయుడు, కుమరాపు రవికుమార్, నాయిన సింహాచలం, డొంక సవరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు గురువారం నిర్వహించారు. ఎంపీడీవో బీబీ మిశ్రో పర్యవేక్షణలో అభ్యర్థులు ఎంపిక ప్రక్రియ చేపట్టారు. మండలానికి 117 యూనిట్లు కేటాయించారని, 492 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకు శాఖల మేనేజర్ ఎస్ఎస్ఏ వెంకటేశ్వరరావు, అన్నాజీరావు, టి.రాజేష్, విశ్వనాధం, కృష్ణంనాయుడు, కేసీ దాస్ పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో ఆరోగ్యం


ఎంఆర్ వ్యాక్సిన్లు వేస్తున్న దృశ్యం

రణస్థలం : ఎంఆర్ వ్యాక్సిన్‌తో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, ప్రతి చిన్నారికీ ఈ వ్యాక్సిన్ వేయించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని వెంకటేశ్వర హైస్కూల్ డైరెక్టర్ డి.కిషోర్, ప్రిన్సిపల్ వి.రామ్‌ప్రసాద్ అన్నారు. స్థానిక వెంకటేశ్వర హైస్కూల్లో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం గురువారం చేపట్టారు. దీని ఖరీదు రూ. 4500 ఉంటుందని, ప్రభుత్వం ఉచితంగా వేస్తోందని, దీనిని 15 ఏళ్లలోపు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జీవో 64ను రద్దు చేయండి

ఎచ్చెర్ల: ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 64ను రద్దు చేయాలని స్థానిక కింజరాపు ఎర్రంనాయుడు కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు గురువారం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఎచ్చెర్ల కూడలి వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. వారు మాట్లాడుతూ జీవో నెం.64 వల్ల భవిష్యత్‌లో విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆ వేదన వ్యక్తంచేశారు. ఐసీఏఆర్ లేకపోవడం వల్ల నకిలీ విద్యా సంస్థలు, నకిలీ సర్టిఫికేట్లు పుట్టుకొచ్చే అవకాశముందన్నారు. తక్షణమే జీవోను వెనక్కి తీసుకోకపోతే పోరాటం ఉధృతం చేస్తామని వారు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
13
నరసన్నపేట
శుక్రవారం 11 ఆగస్టు 2017
। నరసన్నపేట । జలుమూరు । సారవకోట । పోలాకి

పట్టణాభివృద్ధికి ప్రణాళికలు



మాట్లాడుతున్న సర్పంచ్ చిట్టిబాబు

నరసన్నపేట: మేజర్ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించామని సర్పంచ్ గొద్దు చిట్టిబాబు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. వచ్చే ఏడాదిలో చేపట్టే పనులపై గ్రామసభలో తీర్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చీపురు మల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు గోవిందరావు, ఈవో మధుసూధనరావు, హౌసింగ్ ఏఈ మురళి తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే చోరీ

జలుమూరు: మండలంలోని జోనంకిలో ఓ ఇంటిలో పట్ట పగలే చోరీ జరిగింది. గ్రామానికి చెందిన కంచి కాంతమ్మ ఇంట్లో గురువారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి ఆరు అణాల బంగారు చెవి దుద్దులు, రూ.300 అపహరించారు. బాధితురాలి వివరాల మేరకు.. ఇంటికి తాళం వేయకుండా తలుపులు మూసి స్నానానికి వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటిలో చొరబడ్డారు. డ్రమ్ముతో ఉన్న బియ్యాన్ని చెల్లాచెదురుచేశారు. బీరువాలోని బట్టలు చిందరవందర చేశారు. ఎక్కడ ఏమీ దొరకకపోవడంతో దేవుని ఫొటోల వెనుక గల ఆరు అణాలు బంగారం చెవిదుద్దులు, రూ.300 అపహరించుకు పోయారు. ఈ విషయమై స్థానిక ఎస్ఐ ఎం.గోవింద వద్ద ఆన్‌లైన్ ప్రస్తావించగా దొంగలు పడ్డారనే సమాచారం తెలిసిందని ఆయా గ్రామాల్లో రాత్రి సమయంతో పోలీసు పహారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

మరుగుదొడ్లు లేనివారి జాబితా సిద్ధం చేయండి


మాట్లాడుతున్న డీఈవో ప్రభాకరరావు

జలుమూరు: గ్రామాల్లో మరుగుదొడ్లు లేనివారి జాబితా సిద్ధం చేసి సకాలంలో ఆన్‌లైన్‌లో పొందుపర్చకపోతే చర్యలు తప్పవని డీఈవో, మండల ప్రత్యేక అధికారి ఎ.ప్రభాకరరావు హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామాలవారీగా మరుగుదొడ్ల సర్వేపై సమీక్షించారు. మండలంలో ఏడువేల మంది లబ్ధిదారులకు మరుగుదొడ్లు అవసరమని గుర్తించినప్పటికీ ఆన్‌లైన్ చేయకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీడీవో పి.వాసుదేవరావు, ఈవోపీఆర్డీ అప్పలనాయుడు, వెలుగు ఏపీఎం అప్పలరామయ్య, పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విజయ గణపతి ఆలయ ప్రతిష్ఠకు అంకురార్పణ


పూజల్లో పాల్గొన్న కృష్ణదాస్ దంపతులు

తలసముద్రం(పోలాకి): మండలంలోని తలసముద్రంలో నూతనంగా నిర్మించిన విజయగణపతి ఆలయ శిఖర మూర్తి విగ్రహ ప్రతిష్ఠ గురువారం ఘనంగా జరిగింది. తొలిరోజున మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, వైసీపీ మహిళ విభాగ అధ్యక్షురాలు ధర్మాన పద్మప్రియ ఆలయ ధర్మకర్త దుప్పట్ల మదుసూధనరావు, ఎంపీటీసీ సభ్యురాలు బావన సుజాత తదితర పెద్దలు పాల్గొని పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సాయంత్రం గ్రామప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట యువజననాయకులు ప్రగడ సూరిబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బావన వైకుంఠరావు, మల్లేశ్వరరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పాఠశాల వసతుల పరిశీలన

ఈదులవలస(పోలాకి): మండలంలోని ఈదులవలస ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ ఏడీ గార పడగాలమ్మ గురువరం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని పాఠశాలల్లో మరుగుదొడ్లు, పరిశుభ్రతపై పరిశీలించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు ఈదులవలస వచ్చానని తెలిపారు. ఆమె వెంట ఎంఈవో శ్రీనివాస నాయక్ ఉన్నారు.

రైతులు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

నరసన్నపేట: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జడ్పీటీసీ సభ్యురాలు చింతు శకుంతల అన్నారు. దేశవానిపేటలో గురువారం నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, తహసీల్దార్ జల్లేపల్లి రామారావు, ఎంపీటీసీ సభ్యులు పీస కృష్ణ, గోవిందరావు, జామి వెంకట్రావు, బెవర రాము, వంశధార ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నరసన్నపేట: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో యూటీఎఫ్ చేస్తున్న కృషి ఏనలేనదని సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి రవీంద్ర అన్నారు. స్థానిక తమ్మయ్యపేట పాఠశాలలో గురువారం యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీరామమూర్తి, నడిమింటి అప్పలనాయుడు, కోరాడ వైకుంఠరావు, మండల శాఖ అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి హరినారాయణ పాల్గొన్నారు.

మురికి కూపాలుగా ఖాళీ స్థలాలు

● ఎక్కువైన దోమల బెడద ● పట్టణంలోని పలు ప్రాంతాల దుస్థితి..


మురుతీ నగర్‌లో నిల్వ ఉన్న మురికి నీరు

నరసన్నపేట: పట్టణంలోని మారుతీనగర్, శ్రీరాంనగర్, పెద్దపేట ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు మురికి కూపాలుగా తయారయ్యాయి. భారీ భవంతుల మధ్య పలు ఖాళీ ప్లాట్లు దర్శనమిస్తున్నాయి. అయితే అనేక ప్రాంతాల్లో కాలువలు లేకపోవడంతో మురుగునీరంతా ఈ స్థలాల్లో చేరుతోంది. గత కొన్నాళ్లుగా ఇదే పరిస్థితి నెలకొని ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఖాళీ స్థలాల యజమానులు సైతం తమ ప్లాట్లను ఎత్తు చేసుకోకపోవడంతో నివాసాల్లోని మురుగు నీరు అక్కడ చేరుతోంది. దీంతో దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు వ్యాప్తి చెంది స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ పాలకవర్గం స్పందించి దోమలకు నిలయంగా ఉన్నా ఖాళీ స్థలాల యాజమానులకు నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

యాజమానులకు నోటీసులు ఇవ్వండి



పట్టణంలో ఖాళీ స్థలాల్లో మురికినీరి చేరి.. దోమలతో నానా ఇబ్బందులు పడుతున్నాం. అలాంటి ప్లాట్‌లను గుర్తించి సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేయాలి.
- గొండు సత్యనారాయణ, నరసన్నపేట

డ్రైనేజీలు నిర్మించండి



శ్రీరామనగర్, మారుతీ నగర్, శ్రీనివాసనగర్ తదితర ప్రాంతాల్లో డ్రైనేజ్‌లు లేకపోవడంతో మురికినీరు ఖాళీస్థలాల్లోకి చేరుతుంది. దుర్వాసనతో పాటు, దోమలబెడదతో ఇబ్బందులు పడుతున్నాం.
- చింతు కృష్ణారావు, శ్రీరామనగర్, నరసన్నపేట

భూగర్భ డ్రైనేజీలు నిర్మిస్తాం



శ్రీరామనగర్, మారుతీనగర్, శ్రీనివాసనగర్ తదితర ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీలు నిర్మిస్తున్నాం. ఖాళీ ప్రాంతాలను ఎత్తు చేసుకోవాలని ఆయా పాట్లు యాజమానులకు నోటీసులు జారీ చేస్తాం.
- గొద్దు చిట్టిబాబు, సర్పంచ్, నరసన్నపేట

బీసీ కార్పొరేషన్ రుణాలకు రూ.97.50 కోట్లు

● ఈడీ రాజారావు



మాట్లాడుతున్న బీసీ కార్పొరేషను ఈడీ రాజారావు, పోలాకిలో మౌఖిక పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

జలుమూరు(సారవకోట): జిల్లాలో బీసీలకు కార్పొరేషన్ ద్వారా రూ.97.50 కోట్లు సబ్సిడీ అందివ్వడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు బీసీ కార్పొరేషన్ ఈడీ జి.రాజారావు తెలిపారు. సారవకోట, జలుమూరు మండల పరిషత్ కార్యాలయంలో కలసిన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో బీసీలకు 5,449 మందికి వ్యక్తిగత రుణాలు అందివ్వడానికి చర్యలు చేపట్టామన్నారు. అలాగే కాపులకు 1,200 యూనిట్లు, గ్రూపులుగా 110 యూనిట్లు రుణాలు అందివ్వడానికి ప్రణాళిక సిద్ధం చేసామన్నారు. ఇందులో వ్యక్తిగత రుణాలకు సబ్సిడీగా రూ.55.5 కోట్లు, కాపులకు రూ.12 కోట్లు, గ్రూపులకు రూ.30 కోట్లు సబ్సిడీ అందివ్వడానికి చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో జలుమూరు, సారవకోట ఎంపీడీవోలు పి.వాసుదేవరావు, ఈశ్వరరావు, తెలుగుదేశం నాయకులు బగ్గు గోవిందరావు, కత్తిరి వెంకటరమణ, సాధు చిన్నికష్ణంనాయుడు, తత్రలత్సుము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు మౌఖిక పరీక్షలు

పోలాకి: బీసీ, ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నిర్వహించిన మౌఖిక పరీక్షలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మౌఖిక పరీక్షకు 900 మంది అభ్యర్థులు హాజరైనట్టు కన్వీనర్, ఎంపీడీవో ఎల్.అలివేలు మంగమ్మ, లైజనింగ్ అధికారి రవికుమార్ చెప్పారు. మండల పరిధిలో నరసన్నపేట, పోలాకి, ప్రియాగ్రహారం, పిన్నింటిపేట, నరసన్నపేట రూరల్ ప్రాంతాల నుంచి 14 మంది బ్యాంకు ప్రతినిధులు, మేనేజర్లు.. అభ్యర్థుల నిజ ధ్రువపత్రాలు పరిశీలించి మౌఖిక పరీక్షలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు గొండురామన్న, ఎంపీపీ ప్రతినిధి తమ్మినాన భూషణరావు, ఏఎంసీ చైర్మన్ బైరి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

జలుమూరు: బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ రుణాల కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 620 మంది అభ్యర్థులు హాజరైనట్లు ఎంపీడీవో పి.వాసుదేవరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో గురువారం నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈనెల 15లోగా అర్హుత జాబితా సిద్ధంచేసి ఈనెలాఖరులోగా బ్యాంకు రుణాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో డీసీ కార్పొరేషన్ ఈడీ జి.రాజారావు, కమిటీ సభ్యులు బగ్గు గోవిందరావు పాల్గొన్నారు.

శిక్షించడం కంటే పనిచేయించడం ముఖ్యం

జలుమూరు: సరిగ్గా పనిచేయని వారిని శిక్షించడం కంటే పనిచేయించుకోవడం ముఖ్యమని డీఈవో ఆబోతుల ప్రభాకరరావు అన్నారు. స్థానిక ఎంఈవో కార్యాలయాన్ని గురువారం సందర్శించి సీఆర్పీల పనితీరుపై సమీక్షించారు. జిల్లా విద్యాశాఖాధికారి మండలానికి వస్తారని తెలిసికూడా సీఆర్పీలు కార్యాలయానికి రాకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. విధులు నిర్వహణలో అలసత్వం వహిస్తే ఊరుకొనేది లేదని హెచ్చరించారు. ప్రతీ సీఆర్పీ తమపరిధిలోగల పాఠశాలలను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే స్కూలు కాంప్లెక్సు పరిధిలో ప్రతిభ గల ఉపాధ్యాయులను ఎంపికచేసి ఎంఈవోద్వారా నివేదిక పంపించాలని సూచించారు. సమావేశంలో సీఆర్పీలు రవికుమార్, పి.వైకుంఠరావు, డిల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌ను తగిన మోతాదులో వేయాలి

● బెలమరలో వికటించిన వాక్సిన్

గజపతినగరం(పోలాకి): చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసేటపుడు మోతాదు చూసుకోవాలని వైద్యాధికారి శిమ్మ ఇందుసింహ సూచించారు. మబగాం పంచాయతీ గజపతినగరం పాఠశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బెలమరలో 18 నెలల చిన్నారికి ఎంఆర్ వ్యాక్సిన్ వికటించింది. బెలమరలో గురువారం గుప్పెడుపేట ఆరోగ్య సిబ్బంది ఎంఆర్ టీకా కార్యక్రమం నిర్వహించారు. అయితే చింతు లాస్య అనే చిన్నారికి వ్యాక్సిన్ వేసిన వెంటనే శరీరమంతా ఎర్రని దద్దుర్లు వచ్చాయి. దీంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. వెంటనే వైద్య సిబ్బంది అప్రమత్తమై నరసన్నపేట వైద్యశాలకు పంపించారు. సాయంత్రం వరకూ చిన్నారిని వైద్యశాల పర్యవేక్షణలో ఉంచాలని వైద్యులు సూచించారు. ఈ విషయంపై వైద్యాధికారి బలగ మురళిని వివరణ కోరగా ఒక్కోసారి అలా వికటిస్తుందని ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. చిన్నారి శరీరంపై ఏర్పడ్డ దద్దుర్లు వెంటనే తగ్గిపోయాయన్నారు. కార్యక్రమంలో విస్తరణాధికారి నల్లి రవికుమార్, సిబ్బంది ఇందిర, ధనలక్ష్మి, నారాయణమ్మ పాల్గొన్నారు.

జీడి మొక్కల పెంపకంపై అవగాహన

వనితమండలం (పోలాకి): జీడి తోటలు విస్తృతంగా పెరగాలంటే రైతులు వాటి కొమ్మలను తరుచుగా కత్తిరిస్తూ ఉండాలని డివిజనల్ ఉద్యానవన శాఖ అధికారిణి టి.అమరేశ్వరి సూచించారు. ఆమె జొన్నాం, వనితమండలం, మబగాం, గజపతినగరం, తలసముద్రం ప్రాంతాల్లోని జీడితోటలను గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా రైతులకు జీడి మొక్కల పెంపకంపై పలు సూచనలు చేశారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 6న బుక్‌చేసిన వారికి, ఈనెల 5న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు మంగళవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి - నేనే రాజు.. నేనే మంత్రి
రాజేశ్వరి - ఫిదా
శ్రీవెంకటేశ్వర - జయ జానకీ నాయక

ఆశ్రమం విద్యార్థులకు కళ్ల కలకలు

పొల్ల (సీతంపేట రూరల్): పొల్ల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కళ్ల కలకల వ్యాధితో బాధపడుతున్నారు. వర్షాలు కురవడం, వాతావరణంలో మార్పులు రావడంతో ఒకరి నుంచి మరొకరికి కలకల వ్యాధి చిన్నారులందరికీ సోకి ఇబ్బందులకు గురౌతున్నారు. ఈ ఆశ్రమపాఠశాలలో 310 మంది విద్యార్థులుండగా ప్రస్తుతం 30 మంది వరకు ఈ వ్యాధి సోకింది. వైద్యాధికారులు స్పందించి వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.



కళ్ల కలకలతో బాధపడుతున్న విద్యార్థులు

పౌష్టికాహారం అందించేందుకే 'అనురాగ హస్తం'

సీతంపేట: గిరిజనులకు పౌష్టికాహారం అందించేందుకే 'గిరి అనురాగ హస్తం' పథకం అమలు చేస్తున్నామని ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ తెలిపారు. గురువారం ఐటీడీఏ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ.. ఏజెన్సీలో అనేక మంది గిరిజనులు క్షయ, హెచ్ఐవీలతో బాధపడుతున్నారని, అదేవిధంగా తల్లులు మృతి చెందడంతో చిన్నారులు పౌష్టికాహారం అందక ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. క్షయవ్యాధిగ్రస్థులు మందులు వాడుతున్న సమయంలో రూ.250 విలువ చేసు చోడిపిండి, కిలో కందిపప్పు, అర కిలో రాజ్మ, 250 మి.లీ. టెట్రా పాల ప్యాకెట్లు. పది కోడి గుడ్లతో కూడిన అదనపు పౌష్టికా హారాన్ని అందించనున్నట్టు చెప్పారు. ప్రసవ సమయంలో గర్భిణితో ఆసుపత్రికి వచ్చిన సహాయకురాలికి మూడు రోజుల పాటు భోజన సౌకర్యం కల్పించనున్నామన్నారు. నవజాత శిశువులకు 400 గ్రాముల లాక్టోజన్ ప్యాకెట్, ఆరు నెలల వరకు పాల పౌడర్ ప్యాకెట్లను సరఫరా చేస్తామన్నారు.

గిరి జాగృతి పథకం కింద ప్రతి గిరి జన గ్రామానికి వార్తాపత్రికలు వెళ్లే విధంగా చూస్తున్నామన్నారు. ఆయనతోపాటు ఐటీడీఏ మేనేజర్ నాగేశ్వరరావు, పరిపాలనాధికారి ఆనందరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సెక్టోరియల్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న పీవో శివశంకర్

స్వాతంత్ర్య దినోత్సవానికి ఏర్పాట్లు

సీతంపేట: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15న ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వేడుకలకు ఏర్పాట్లు చేయాలని ఐటీడీఏ పీవో ఎల్. శివశంకర్ ఆదేశించారు. గురువారం ఐటీడీఏ కార్యాలయంలో వివిధశాఖలకు చెందిన సెక్టోరియల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నామన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పథకాల స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పరిధిలో 10వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు చేతి గడియారాలను అందజేయనున్నామని చెప్పారు. పది, ఇంటర్, డిగ్రీలో ప్రథమ, ద్వితీయ శ్రేణుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నగదు పారితోషికాన్ని అందించనున్నామన్నారు. సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం. రోజారాణి, ఈఈ కె.అశోక్, డిప్యూటీ డీఈవో జి.రామ్మోహన్‌రావు, ఐటీడీఏ మేనేజర్ నాగేశ్వరరావు, పరిపాలనాధికారి ఆనందరావు, ఎంపీడీవో రాధాకృష్ణన్, సీడీపీవో నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

భామిని: ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేకాధికారి గార రమణమ్మ కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం రుణ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టారు. గతంలో ఆన్‌లైన్‌లో ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వారి ధ్రువపత్రాల పరిశీలన చేశారు. మండలంలో బీసీలకు 83, కాపు కార్పొరేషన్‌కు 20, ఎస్సీలకు 54, ట్రైకార్‌కు 34 యూనిట్లు మంజూరైనట్టు చెప్పారు. ఈ యూనిట్లకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రుణం మంజూరు చేస్తుందన్నారు. ఈ పథకాలను సక్రమంగా వినియోగించుకుంటే రెండేళ్ల తరువాత సబ్సిడీ వర్తింపజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నిమ్మల మాస, బ్యాం కర్లు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి కృషి



రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

పాలకొండ టౌన్: పట్టణాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ పి.బాలాజీప్రసాద్, అభివృద్ధి కమిటీ సమన్వయకర్త పల్లా కొండలరావు తెలిపారు. గురువారం పోస్టాఫీసు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నెయ్యిల వీధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని వార్డుల్లో సీసీ రోడ్లతో పాటు కాలువల నిర్మాణం చేపడుతున్నామన్నారు. కార్యక్ర మంలో కౌన్సిలర్ సీహెచ్ నాగరాజు, బాసూరు కాంతారావు, గంటా సంతోష్, తుమ్మ గుంట శంకర్, పామోటి రాము, లోకనాథ చౌదరి, ఏఈ సురేష్, బొడ్డు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సమాచారమ్

● నేడు ఇంటర్వ్యూలు

వీరఘట్టం: ఎంపీడీవో కార్యాలయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రుణాలకు లబ్ధిదారుల ఎంపికకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఇన్‌చార్జి ఎంపీడీవో వై.శివ ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటలకు దరఖాస్తుదారులు ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని కోరారు.

● 14న రుణ లబ్ధిదారుల ఎంపిక

పాలకొండ రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 14న ఉదయం 10 గంటలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో తిరుపతిరావు తెలిపారు. లబ్ధిదారులు వారి ఒరిజనల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు.

రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యం

దశుమంతపురం (వీరఘట్టం): రైతుల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఇందులో భాగంగానే ప్రస్తుతం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తహసీల్దార్ ఎంవీ రమణ అన్నారు. గురువారం దశుమంతపురంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ సమస్యలు, అడంగల్ సవరణ తదితర సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కూరంగి నారాయణమ్మ, ఆర్ఐ సన్యాసిరావు పాల్గొన్నారు.

సినిమాలు

పాలకొండ

శ్రీరామ కళామందిర్: లై

వెంకటగౌరి: ఫిదా

వీరఘట్టం

బీఎంఆర్ థియేటర్: నేనే రాజు.. నేనే మంత్రి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

భామిని: నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాటుపడుతూ అనేక పథకాలను అమలు చేస్తున్నారని, వీటిని అర్హులందరికీ అందించేందుకు కృషి చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ కోరారు. తెలిపారు. మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బూత్ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేపి పార్టీ పటిష్టతకు చర్యలు చేపట్టాలన్నారు. జన్మభూమి కమిటీలు రద్దయిన నేపథ్యంలో వాటి స్థానంలో కొత్త కమిటీలకు ఆసక్తి చూపించిన వారిని గుర్తించాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన ప్రారంభించడంతోపాటు వాటిని పూర్తి చేసే బాధ్యతను గ్రామస్థాయి నాయకులు స్వీకరించాలన్నారు. సమావేశంలో నాయకులు భూపతి ఆనందరావు, ఎం.జగదీశ్వర రావు, వలురౌతు ప్రకాశరావు, కృష్ణచంద్రదొర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నిమ్మక జయకృష్ణ

'జగన్ వ్యాఖ్యలు సమర్థించడం తగదు'

వీరఘట్టం: నంద్యాల ఉప ఎన్నికల ప్రచార సభలో సీఎం చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపాలని ప్రతిపక్ష నేత జగన్ చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే కళావతి సమర్థించడం తగదని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ అన్నారు. గురవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పరిపాలనా దక్షతతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ప్రజల అభిమానాన్ని పొందడం వైసీపీ నాయకులకు మింగుడు పడడం లేదన్నారు. నంద్యాల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఘన విజయం సాధించడం తథ్యమన్నారు. సమావేశంలో వీరఘట్టం, పాలకొండ టీడీపీ మండల అధ్యక్షులు రౌతు దామోదరరావు, వావిలపల్లి రాజారావు, పార్టీ నాయకుడు వెలగాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అవసరం మేరకు బస్సులు నడపండి

పాలకొండ రూరల్: గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చే పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అనుకూలంగా బస్సులను నడపాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు నిమ్మక అప్పన్న డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెస్ చార్జీలను పెంచాలని, స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలన్నారు. పాలకొండ ఎస్టీ పోస్టుమెట్రిక్ వసతి గృహానికి సొంత భవనం నిర్మించాలన్నారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో సమగ్రమైన ఫీజు నియంత్రణ అమలు చేయాల న్నారు. కళాశాల వసతిగృహ విద్యార్థులకు మెస్ చార్జీలు రూ.2 వేలు, హైస్కూల్ వసతి గృహ విద్యార్థులకు రూ.1500 పెంచాలన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ధర్నా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఏవో వీర్రాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సురేష్, రమేష్, చిరంజీవి పాల్గొన్నారు.



డిగ్రీ కళాశాల వద్ద ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

రూ.1.10 కోట్లతో గొడౌన్ల నిర్మాణం

వీరఘట్టం: టెక్కలి, కోటబొమ్మాళిల్లో రూ.1.10 కోట్లు వ్యయంతో గొడౌన్ల నిర్మాణం చేపడుతున్నామని మార్కెటింగ్‌శాఖ ఏడీ వై.శ్యామ్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. మరో నెల రోజుల్లో పనులు పూర్తవుతాయన్నారు. భామిని, పొందూరుల్లో తమ శాఖకు చెందిన స్థలాలను లీజుకు ఇవ్వడం జరిగిం దన్నారు. రైతుబంధు పథకం కింద 150 మంది రైతులకు రూ.1.05 కోట్లు రుణాలు అందజేశామన్నారు. ఈ ఏడాది మార్కెట్ కమిటీ సెస్ రూ.25 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా జూలై నెలాఖరు నాటికి రూ.4.50 కోట్లు వసూలైందన్నారు. లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి ఆత్మీయ సత్కారం

వీరఘట్టం: చినగోర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేసి ఇటీవల బదిలీ అయిన అన్నాజీరావును గురువారం పాఠశాలలో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం పీలా గణేష్, బి.దుర్గాప్రసాద్, పి.అనిల్, ఎస్.బాబ్జీ, కేసీనాయుడు, గోవింద రావు, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

వీరఘట్టం: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే యూటీఎఫ్ ధ్యేయమని జిల్లా కార్యదర్శి కొండ పల్లి గౌరునాయుడు అన్నారు. స్థానిక రెగ్యులర్ పాఠశాల ఆవరణలో గురువారం యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిం చారు. మండల ప్రధాన కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ ఈ ఏడాది డిసెంబర్ 9, 10, 11 తేదీల్లో జరగనున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సంఘ సీనియర్ నాయకులు జి.త్రినాథనాయుడు యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలశాఖ కార్యవర్గ సభ్యులు ఎం.ముకుంద రావు, ఎస్.నానిబాబు, ఎస్.గణేష్, గోవిందరావు, కె.గోవిందరావు, దుర్గాప్రసాద్, మురళీధర్, రవికుమార్ పాల్గొన్నారు.



పతాకావిష్కరణ చేస్తున్న నాయకులు

'జగన్ ఫ్యాక్షన్ బుద్ధి మరిమారదు'

మెళియాపుట్టి: వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యాక్షన్ బుద్ధి మరిమారదని పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తి అన్నారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడతూ నంద్యాలలో ఓడిపోతామనే భయంతో రోజుకో విధంగా మాట్లాడుతున్నారని చెప్పారు. మొన్న చంద్రబాబునాయుడును నడిరోడ్డుపై తుపాకితో కాల్చిచంపినా తప్పులేదన్న జగన్ ఇప్పుడు ఉరితీయాలనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జగన్‌కు పుట్టుకతో వచ్చిన ఫ్యాక్షనిజం పోదని అన్నారు. జగన్ చుట్టూ ఫ్యాక్షనిస్టులు ఉండాలే తప్ప, ఇతరులకు తోవలేదని, ఇది అర్థం చేసుకోవాలన్నారు.

'రుణాలను వినియోగించుకుంటేనే ఆర్థికంగా ఎదుగుదల'

మెళియాపుట్టి: కార్పొరేషన్ ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని యూనిట్లు ఏర్పాటుచేసుకుంటే ఆర్థికంగా ఎదుగుదల కనిపిస్తుందని ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు చెప్పారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించి మాట్లాడారు. తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తే బ్యాంకులు ఇతరులకు రుణాలు ఇస్తాయన్నారు. కొందరు యూనిట్లు ఏర్పాటు చేయకపోడంతో రుణాలు తిరిగి చెల్లించలేకపోతున్నారని, దీనివలన బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదని అన్నారు. సుమారు 300 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ప్రసాద్‌పండా, మండల కమిటీ సభ్యులు అనపాన రాజశేఖరరెడ్డి, బి.దినకరరావు, భాస్కర్‌గౌడో, గోపి తదితరులు పాల్గొన్నారు.



మెళియాపుట్టి, పాతపట్నంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

పాతపట్నంలో తగ్గిన స్పందన

పాతపట్నం: కార్పొరేషన్ రుణాల ఎంపికకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు స్పందన పెద్దగా కనిపించలేదు. వివిధ కార్పొరేషన్‌ల నుంచి 267 యూనిట్లు మంజూరవగా 1208 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఇంటర్వ్యూలకు 334 మంది మాత్రమే హాజరయ్యారు. విశ్వబ్రాహ్మణులకు ఒక్క యూనిట్టూ మంజూరు చేయకపోవడంతో అసంతృప్తి వ్యక్తమయింది.

రైతు ప్రయోజనాలకే 'రైతు సేవలో...'


మాట్లాడుతున్న తహసీల్దార్ అప్పారావు

ఎల్.ఎన్.పేట: రైతుల ప్రయోజనం కోసమే రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కె.అప్పారావు తెలిపారు. గురువారం మండలంలోని స్కాట్‌పేట, చిట్టిమండలం గ్రామాల్లో రైతు సేవలో... నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను రాతపూర్వకంగా అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తారని చెప్పారు. భవిష్యత్‌లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసేందుకు నిర్వహిస్తున్న ఈ సదసుసలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ జి.వి.నారాయణమూర్తి, ఆర్‌ఐలు కె.గోవిందరావు, వై.ఆర్.కె.బాబ్జి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికే...'

కొత్తూరు: రైతుల భూ సమస్యల్ని పరిష్కరించడానికే రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎం.సావిత్రి తెలిపారు. గురువారం ఆమె అడ్డంగి, పారాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి మాట్లాడారు. రైతు భూ రికార్డుల నమోదులో తప్పిదాలు ఉంటే వాటిని సరిచేసేందుకు ఈ సదస్సులు దోహదపడతాయన్నారు. రైతుల వద్దకే రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక సేవలు అందించేందుకు వస్తున్నట్లు చెప్పారు. ఈ గ్రామసభల ద్వారా పట్టాదారు పాసుపుస్తకాల్లో తప్పులను సరిచేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ కృష్ణారావు, వేణు, ఉప తహసీల్దార్ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

202 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు

వసప(కొత్తూరు): వసప కేజీబీవీలో గురువారం విద్యార్థినులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. కొత్తూరు సీహెచ్‌ఎన్‌సీ ఆప్తాలమిస్ట్ జానకిరామయ్య ఆధ్వర్యంలో గురువారం 202 మందికి నేత్ర పరీక్షలు చేసి వారిలో ఎనిమిది మందిని ఆపరేషన్ల నిమిత్తం ఎంపికచేశారు. కళ్లను రక్షించుకోవాల్సిన అవసరాన్ని వివరించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ శిబిరంలో ప్రత్యేకాధికారి జంపు లలిత, సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

యూత్ ప్యాకేజీ పంపిణీపై కలెక్టర్ ఆరా

కొత్తూరు: వంశధార ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాల్లో యూత్ ప్యాకేజీ పంపిణీ వివరాలపై కలెక్టర్ ధనుంజయరెడ్డి ఆరా తీస్తున్నారు. పలు గ్రామాలకు చెందిన వారు పాఠశాలల్లో పుట్టిన సర్టిఫికెట్లు చూపించి ఫోర్జరీలకు పాల్పడ్డారనే ఆరోపణలతో గ్రామాల వారీగా పుట్టిన తేదీలను పరిశీలిస్తున్నారు. ఇప్పటికే యూత్ ప్యాకేజీ పొందిన వారంతా సర్టిఫికేట్లతో పాటు సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలతో రావాలని కలెక్టర్ ఆదేశించినట్టు తెలిసింది. ఇరపాడు, అడవికొత్తూరు, కృష్ణాపురం గ్రామాల్లో ఫోర్జరీ సంతకాలు చేసి పుట్టిన సర్టిఫికేట్లు సమర్పించి యూత్ ప్యాకేజీ పొందినట్లు అధికారులు గుర్తించి వారిపై ఆరా తీస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాలు వెలువడడంతో సర్టిఫికేట్లు జారీ చేసిన ఉపాధ్యాయులు, రెవెన్యూ అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఈ వ్యవహారం ఎవరిమెడకు చుట్టుకుంటుందోనని భయపడుతున్నారు.

కట్టుదిట్టంగా భద్రతా చర్యలు


అధికారులు సిద్ధం చేసిన ఫైర్ ఇంజన్

హిరమండలం: వంశధార నిర్వాసితుల ఆందోళన కార్యక్రమాన్ని దృషిలో పెట్టుకొని పోలీసులు కట్టు దిట్టమైన భద్రతా చర్యలు చూపట్టారు. బ్యారేజీ సెంటర్, బస్టాండ్‌తో పాటు ఇతర ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అలాగే నిర్వాసితులు ఆందోళనకు దిగిన సమయంలో డ్రోన్ కెమెరాతో విజువల్స్ చిత్రీకరించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. ముందు జాగ్రత్తగా ఫైర్ ఇంజన్, 108 వాహనాన్ని పనులు జరిగే చోట సిద్ధంగా ఉంచారు.

'రోడ్ల పనులకు నిధులు హర్షణీయం'

పాతపట్నం: గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు పైల లక్ష్మయ్య హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ కాశీపురం నుంచి హరిద్వారం, పీటీరోడ్డు నుంచి ద్వారకాపురం, వీపీకాలనీలో, సీపీరోడ్డు నుంచి దశరధపురం, తంప నుంచి బగదల వరకూ రోడ్ల పనులకు నిధులు మంజూరైట్లు చెప్పారు. అలాగే పీటీరోడ్డు నుంచి పెద్దసరియాపల్లి, రొంపివలస నుంచి కొత్తూరు, సీపీరోడ్డు నుంచి తామర, సీపీరోడ్డు నుంచి తీమర, సీపీరోడ్డు నుంచి పేడూరు వరకూ రోడ్ల పనులకు నిధులు వచ్చాయని చెప్పారు. నిధులు మంజూరు చేయించిన మంత్రులు లోకేష్, అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే కలమటకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో టీడీపీ నాయకులు శివాల చిన్నయ్య, కర్రి అప్పారావు, బెన్న నాగేశ్వరరావు, డోల వెంకటరావు, కొల్లి చంద్రశేఖరరావు, నాగరాజు తదిరతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న లక్ష్మయ్య

కలప అక్రమ రవాణా

కొత్తూరు: మెట్టూరు-వసప రహదారి కలప అక్రమ రవాణాకు అడ్డాగా మారింది. రోజు నాటుబళ్లపై టేకు కలప తరలిస్తున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. వ్యాపారులు ఈ రహదారిలో టేకు కలప రవాణా చేస్తున్నా అటవీశాఖ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ అక్రమ రవాణాకు అడ్డుకట్టవేయాలని స్థానికులు కోరుతున్నారు.

'పశు వైద్య శిబిరాలను వినియోగించుకోండి'

మెళియాపుట్టి: పశువైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలని పాతపట్నం మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి అన్నారు. గురువారం జర్రిభద్ర, మురికిండిభద్రల్లో మార్కెట్‌కమిటీ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలుచేయాలనే ఉచితంగానే పశువులకు మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వం ఇవ్వనటువంటి నిధులు టీడీపీ హయాంలో పశుసంపద పెంచడానికి ఇస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇప్పిలి కృష్ణారావు, సర్పంచ్ సిహెచ్.మాధవరావు, బమ్మిడి జగన్నాథం, వట్టికూళ్ల చక్రి, దుంపల ఇందిర, భాస్కర్‌గౌడో, కదంబాల పైడిరాజు, వ్యవసాయ శాఖ ఏడీ లోకనాథం, పశువైద్యాధికారులు సిహెచ్.కిశోర్, రాజ్‌కిరణ్, మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ యర్రయ్య, గణపతి, వెంకట్రావు, రమేష్, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.


రైతులకు మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

అభివృద్ధి పనులకు రూ.50 వేల విరాళం

పాతపట్నం: స్థానిక కోర్టు కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద అభివృద్ధి పనులకు టీడీపీ నాయకుడు మామిడి గోవిందరావు గురువారం రూ.50 వేలు విరాళంగా అందజేశారు. స్థానిక కోర్టు కూడలిలో అంబేద్కర్ యువజన సంఘం తదితరుల సారథ్యంలో అభివృద్ధి పనులు చేపట్టారు. విగ్రహం లోతు ప్రదేశంలో ఉండడంతో అక్కడ పనులు చేయడానికి ఆ సంఘాలు ముందుకు వచ్చాయి. ఈ నేపథ్యంలో సంఘ నాయకులు వై.అప్పలస్వామి, కాయల అప్పారావు, తదితరుల సమక్షంలో గోవిందరావు విరాళం అందజేశారు.

సమాచారమ్

నేడు మోదుగువలసలో రైతుసేవలో...

ఎల్.ఎన్.పేట: మండలంలోని మోదుగవలస, మిరియాపల్లిల్లో శుక్రవారం రైతుసేవలో రెవెన్యూశాఖ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కె.అప్పారావు తెలిపారు. మోదుగవలసలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మిరియాపల్లిలో ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: నేనే రాజు నేనే మంత్రి

హిరమండలంలో..

వరలక్ష్మి : లై

కొత్తూరులో..


గౌరీశంకర : జయ జానకి నాయక

ఉమాశంకర: లై

పగిలిన ప్రధాన పైప్ లైన్

వంగర: మండల కేంద్రంలోని ఓని పైలెట్ రక్షిత నీటి ప్రధాన పైప్‌లైన్ గురువారం పగలడంతో పది గ్రామాలకు తాగునీరు నిలిచిపోయింది. వంగర మండలంతో పాటు రేగిడి మండలంలోని ఐదు గ్రామాలకు తాగునీటిని అందించేందుకు రూ.10 కోట్లతో నిర్మించిన ఈ పథకం ఆది నుంచి ఇబ్బందులు తప్పడం లేదు. పథకం ప్రారంభం కాకముందే ప్రధాన పైప్‌లైన్ పగలడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పగిలిన ప్రధాన పైప్‌లైన్ ఇదే..



బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

వాల్తేరు(సంతకవిటి): వాల్తేరు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన ఐదు బాధిత కుటుంబాలను ఆదుకుంటామని టీడీపీ నాయకురాలు, రాజాం సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్‌పర్సన్ కావలి గ్రీష్మాప్రసాద్ అన్నారు. గురువారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వపరంగా ఐఏవై ఇళ్లు మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆమె వెంట నాయకులు రామోజీ, గురుగుబిల్లి కాశీవిశ్వేశ్వరరావు, గురుగుబిల్లి నారాయణారావు స్వామి అన్నారు.

చంద్రన్న బీమాతో భరోసా



చెక్కును అందజేస్తున్న వినయ్‌కుమార్

రేగిడి: చంద్రన్నబీమాతో ప్రమాదవశాత్తు మృతిచెందితే ఆ కుటుంబాలకు భరోసా కలిగిస్తుందని టీడీపీ మండల అధ్యక్షుడు కిమిడి వినయ్ కుమార్, ఎంపీడీవో బాసూరి శంకరరావు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో 14 మందికి చంద్రన్న బీమా చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గజేంద్రనాయుడు, పాలూరి రామినాయుడు, టంకాల గోవిందరావు, ఎల్.పాపినాయుడు, బీమా మిత్రలు అప్పలనసర్సమ్మ, శీర మోహిని తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలపై పన్ను భారం తగదు'



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు

పాలకొండ టౌన్: నగరపంచాయతీ ప్రజలపై భారం మోపే చర్యలను ఉపసంహరించుకోవాలని మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. గురువారం 279 జీవోకు వ్యతిరేకంగా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ జీవో వల్ల పట్టణాల్లో పారిశుధ్యం, తాగు నీరు, విద్యుత్ పనులు ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తారన్నారు. అనంతరం కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు దావాల రమణారావు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పడాల భాస్కరావు, చింతల కైసు సీహెచ్‌సింహాచలం, సీహెచ్‌రఘు, పి.శ్రీను. సురేష్, మధు, వి.గిరి. శ్రీదేవి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయండి

వీరఘట్టం: మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ప్రత్యేకాధికారి వై.శ్యామ్‌కుమార్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 20లోగా సర్వే కార్యక్రమం పూర్తి చేసి జాబితాలను అందజేయాలని ఆదేశించారు. ఈవిషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీవో వై.శివప్రసాద్, కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్యామ్‌కుమార్

వంటలకు ఆస్కారమేదీ..?

- సొంత భవనాల్లేక ఇక్కట్లు
- అద్దె భవనాల్లో సదుపాయాల్లేవ్..
- సక్రమంగా అమలుకాని 'అన్న అమృతహస్తం'
- ఇబ్బందులుపడుతున్న గర్భిణులు, బాలింతలు

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులతో పాటు గర్భిణు లు, బాలింతలకు పౌష్టికాహారం అందించే ఉద్దేశంతో ప్రభుత్వం 'అన్న అమృత హస్తం' పథకాన్ని ప్రవేశపెట్టింది.. కేంద్రాల్లోనే వంటలు చేసి అక్కడే ప్రతిరోజు వడ్డించడం దీని ప్రధాన ఉద్దేశం కాగా పలు సమస్యలతో వంటలు సక్రమంగా సాగడం లేదు.. దీంతో పౌష్టికాహారం మాటెలా ఉన్నా అనా రోగ్యం బారిన పడాల్సి వస్తోందన్న వాదనలు వినిపిస్తున్నా యి... అనేక కేంద్రాలకు సొంత భవనాలు లేక పోవడం ఒక కారణం కాగా అద్దె భవనాల్లో సదుపాయాలు లేకపోవ డం, వంటలకు అవసరమైన సామగ్రి పంపిణీ చేయకపోవడంతో పథక లక్ష్యానికి తూట్లు పడుతు న్నాయి.. దీనిపై 'ఆంధ్రజ్యోతి' కథనం...

వంగర: రాజాం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో సొంత భవనాలు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నాయి.. అద్దె భవనాలు, ఉన్న సొంత భవనాల్లో సదుపాయాలు లేవు.. వంటలు చేసేందుకు అవసరమైన వంటగదులు నిర్మించకపోవడం, గ్యాస్ స్టౌలు పంపిణీ చేయకపోవడంతో ఆరుబయట వంటలు చేస్తున్నారు.. దీంతో దుమ్ము, ధూళి ఎగిరి వంటల్లో పడి కలుషితం అవుతున్నాయన్న విమర్శలొస్తున్నాయి.. దీంతో ఆరోగ్యం మాటెలా ఉన్నా అనారోగ్యం బారిన పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దీంతో కేంద్రాలకు వెళ్లేందుకు గర్భిణులు, బాలింతలు నిరాక రిస్తున్నారు.



మడ్డువలస అంగన్‌వాడీ కేంద్రంలో ఆరుబయట వంటలు

మెనూ ఇదే...

గతంలో గర్భిణులు, బాలింతలకు గుడ్లు, కంది పప్పు, రిఫండాయిల్ ఇచ్చేవారు. ప్రస్తుతం 'అన్న అమృతహస్తం' పథకంలో భాగంగా వారానికి ఆరు గుడ్లు, ఆకు కూరలు, కూరగాయలు, సాంబారుతో పాటు పాలు అందిస్తున్నట్లు ఐసీడీ ఎస్ అధికారులు చెబుతున్నారు. రాజాం ఐసీడీఎస్ పరిధిలో 270 కేంద్రా లుండగా 1,640 మంది గర్భిణులు, 1,400 మంది బాలింతలు ఉన్నారు. పథకం ప్రారంభం వరకు బియ్యం, కందిపప్పు, గుడ్లు ఇళ్లకు తీసుకువెళ్లేవారు. ఇప్పుడు అన్న అమృతహస్తంలో ఆ అవకాశం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వీరఘట్టాం సెక్టార్ పరిధిలో 160 సెంటర్లలో 1,044 గర్భిణులు, 1,086 బాలింతలు ఉన్నప్పటికీ అక్కడా ఇదే పరిస్థితి...

అరకొర సదుపాయాలు...

కేంద్రాల్లో చి న్నారులకు ఆటపాటలు నేర్పడంతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వంటలు చేసేందుకు అవసరమైన సదుపాయాలు కరువయ్యాయి. సౌకర్యాలు కల్పించ కుండా పథకం ప్రారంభించడంతో ఇక్కట్లకు గురవుతున్నామని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయలు, పాలు, బియ్యం తదితర వస్తువులు నిలువ చేసేందుకు అవకాశం లేకుండా పోతోంది. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు గర్భిణులు, బాలింతలు కోరుతున్నారు.

కేంద్రాల్లో భోజనం ఎలా?



కేంద్రాలు ఇరుకుగా ఉండడంతో పాటు కనీస సదుపాయాలు లేవు. దీంతో ఇక్కడ భోజనం చేయడం ఎలా? ప్రభుత్వం గతంలో సరుకులను ఇంటికి ఇవ్వడం వల్ల కొంత ఉపయోగకరంగా ఉండేది. ఇప్పుడు కేంద్రాలకు వెళ్లి భోజనం చేయలేకున్నాం.

-లక్ష్మి, మడ్డువలస

సదుపాయాలు కల్పించాలి



ప్రభుత్వం 'అన్న అమృతహస్తం' పథకంలో భోజన పథకం ప్రవేశపెట్టడం మంచిదే.. అయినా కేంద్రాల్లో కనీస సదుపాయాలు లేవు. కూర్చోవడానికి వీలులేని పరిస్థితిలో భోజనాలు ఎలా చేయాలి. తాగేందుకు మంచినీరు కూడా లేదు.

-రమణి, అరసాడ

ఇక్కడే భోజనం చేయాలి

అంగన్‌వాడీ కేంద్రాల్లోనే గర్భిణులు, బాలింతలు మధ్యాహ్న భోజనం చేయడం వల్ల రక్తహీనత తగుతుంది. ఇదే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. తప్పనిసరిగా ఈ కేంద్రాల్లోనే నిర్వాహకులు వంటలు చేసి పెట్టాలి. సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం.

-వసుంధరాదేవి,
ఐసీడీఎస్ పీవో, రాజాం

24 గంటల్లోగా సమస్యల పరిష్కారం

సంతకవిటి: ఉపాధి హామీ పథకం ద్వారా పనులు నిర్వహించే వేతనదారుల సమస్యలను 24 గంటల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీడీ స్వరూపారాణి ఆదేశించారు. గురువారం స్త్రీనిధి భవనంలో వారాంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కూలీలకు ఆధార్ సీడింగ్ కాక, వేతనం బిల్లులు బ్యాంకు ఖాతాల్లో జమ కాక ఇబ్బందులు పడుతున్నందున ఆధార్ సీడింగ్ శుక్రవారం నాటికి పూర్తి చేయాలన్నారు. వేతనదారుల సస్పెండ్ పేమెంట్ బకాయిలు రూ. 24 లక్షల వరకు ఉన్నాయని వాటిని కూడా సరిచేయాలని సూచించారు.



మాట్లాడుతున్న స్వరూపారాణి

సమావేశంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలకు 229 మంది హాజరు

రేగిడి: మండలంలో వివిధ కార్పొరేషన్‌లకు సంబంధించి రుణాలు మంజూరు చేసేందుకు గాను గురువారం ఎంపీడీవో బాసూరి శంకరరావు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ తదితర కార్పొరేషన్‌లకు 1,021 ఆన్‌లైన్‌లో దరఖాస్తులు రాగా 229 మంది హాజరయ్యారు. ఉనుకూరు గ్రామీణ వికాస బ్యాంకు, రాజాం స్టేట్‌బ్యాంకు మేనేజర్లు ఇంటర్వ్యూలకు గైర్హాజరయ్యారు. ఎస్సీ కార్పొరేషన్ నుంచి ఎస్వీ నాయుడు, బీసీ కార్పొరేషన్ నుంచి వై.రమణాచారి హాజరయ్యారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కిమిడి రామకృష్ణంనాయుడు, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంటు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల మూసివేత

రాజాంఅర్బన్: విద్యార్థి సంఘాల పిలుపు మేరకు పట్టణంలో పలు ప్రైవేటు పాఠశాలలు గురువారం సెలవు ప్రకటించాయి. ఫీజులను తగ్గించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని శ్రీ చైతన్య, రవీంద్రభారతి, భాష్యం పాఠశాలలతోపాటు, పలు ప్రైవేటు పాఠశాలలు మూసివేశారు.

నేడు, రేపు ఆర్టీసీ ఈయూ ధర్నా

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం ఏపీఎస్ ఆర్టీసీ రెండో డిపోలో ఎంఎఫ్, యాజమాన్య మొండివైఖరికి నిరసనగా 11, 12 తేదీల్లో భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించనున్నట్లు రెండో డిపో సెక్రటరీ కె.బాబూరావు ప్రకటనలో తెలిపారు. ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూ నియన్ పిలుపు మేరకు ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

రెండు రోజుల పాటు చేపట్టనున్న ధర్నాలో కార్మికులు ఆత్యధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు

18న రుణాలు ఇచ్చేందుకు ఇంటర్వ్యూలు

రాజాంఅర్బన్: నగరపంచాయతీ పరిధిలో ఎస్సీ, బీసీ, కాపు, ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలందించేందుకు గాను అర్హులై లబ్ధిదారుల ఎంపికకు ఈ నెల 18 ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి కమిషనర్ బొడ్డేపల్లి రాము తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకు హాజరుకావాలన్నారు.

ఆన్‌లైన్‌లో 1,311 మంది దరఖాస్తులు

రాజాంరూరల్: బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ల నుంచి రుణాల మంజూరు నిమిత్తం 1,311 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీవో బి. వెంకటేశ్వరరావు తెలిపారు.

శుక్రవారం ఉదయం 10 గంటలకు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ధ్రువీకరణ పత్రాలను తీసుకుని హాజరుకావాలని ఆయన సూచించారు.

గ్రామసభల్లో రైతు సమస్యల పరిష్కారం

రాజాంరూరల్: ప్రభుత్వం గ్రామాల్లోని రైతుల అపరిష్కృత భూ సమస్యలను పరిష్కరించేందుకు రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహిస్తోందని, ఈ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి గౌతమీ కుమారి అన్నారు. నగరపంచాయతీ పరిధి సారధి గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. 65 వినతులు వచ్చినట్లు చెప్పారు. మ్యూటేషన్లు చేయాలని, పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని వెంటనే ఆన్‌లైన్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరావును ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీకాంత్, మారుతీరావు, వీఆర్వో ఈశ్వరరావు, గ్రామపెద్దలు టంకాల వెంకటేశం, టంకాల కన్నంనాయుడు, టంకాల అప్పన్న, కరణం డిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రాజాం రూరల్: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి గౌతమీకుమారి



వంగర: కొప్పరవలసలో వినతులు స్వీకరిస్తున్న డీటీ

భూ సమస్యలు పరిష్కరించుకోండి

వంగర: రైతులు భూ సమస్యలను పరిష్కరించుకోవాలని డీటీ గోవిందరావు కోరారు. గురువారం కొప్పరవలసలో రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రైతులకు భూ సంబంధ పత్రాలను పంపిణీచేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిరకాలంగా భూ సమస్యలు ఉన్నాయని, మ్యూటేషన్, అడంగల్ కోసం దరఖాస్తు చేసుకున్నా ఎవరూ ఇంతవరకు పట్టించుకోలేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేసి వినతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రామారావు తదితరులు పాల్గొన్నారు.

'మీసేవ' ఆపరేటర్లతో వీడియో కాన్ఫరెన్స్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

రాజాంరూరల్: మీసేవ కేంద్రాల ఆపరేటర్లు రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఎలా జారీ చేయాలనే అంశంపై సీసీఎల్ఏ గురువారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో రాజాం, సంతకవిటి, వంగర మండలాల మీసేవ ఆపరేటర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మీసేవ కేంద్రాల ఆపరేటర్లు పాస్‌పుస్తకాలు జారీచేయాలని ఆదేశించారు. విద్యార్థులకు కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలతోపాటు ఈబీసీ, ఓబీసీ ధ్రువపత్రాలు జారీ చేసే విషయంలో పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్లు కె.కృష్ణమూర్తి, బి.గోవిందరావు, యూకే గౌడ్, మీసేవ ఆపరేటర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ముగిసిన ఐటీఐ పరీక్షలు

రాజాంరూరల్: పాలకొండ రోడ్డులో నాగావళి ఐటీఐలో పరీక్షలు గురువారంతో ప్రశాంతంగా ముగిశాయి. 336 మంది పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 314 మంది హాజరైనట్లు పరిశీలకుడు భాస్కరరావు తెలిపారు. ఫిట్టర్, వెల్డర్, డ్రాఫ్ట్ మేన్, తోపా తదితర ట్రేడ్‌లకు చెందిన విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు.

విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు

కందిశ (రేగిడి): విద్యార్థులు ప్రతి ఏటా క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు నిర్వహించడం ద్వారా సకాలంలో కంటి లోపాలు గుర్తించవచ్చని ఏరియా ఆసుపత్రి ఆప్తాల్మిక్ అధికారి ఎస్.వసంతరావు అన్నారు. గురువారం కందిశ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా 194 మందికి తనిఖీలు నిర్వహించారు. కంటి వ్యాధులు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి పి.పవన్‌కుమార్, ఉపాధ్యాయులు బి.సంగంనాయుడు, డి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 10 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి శుక్ర వారం గ్యాస్ సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏవైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఎ.సి)- ఫిదా
సీతారామా (ఎ.సి)- లై
సీతారామా (మినీ)- నేనేరాజు..నేనేమంత్రి

రోగులకు మెరుగైన వైద్య సేవలు

రాజాంరూరల్: ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు వైద్యులు కృషి చేయాలని సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్ కావలి గ్రీష్మా ప్రసాద్ అన్నారు. గురువారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ఓపీ విషయంలో రెండో స్థానంలో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఖాళీలను భర్తీ చేసేందుకు వైద్య ఆరోగ్యశాఖమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా కొన్ని పోస్టులు భర్తీ చేశారని, మిగిలిన ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాజాంలో రక్త నిల్వల కేంద్రం ఏర్పాటుకు తనవంతు కృషిచేస్తానన్నారు. ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఐదు ఏసీ మిషన్లు కొనుగోలుకు, మందులు కొనుగోలుకు, వైద్యాధికారులు నియామకానికి చర్యలు తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. గైనిక్ వార్డును పరిశీలించి గర్భిణుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాలింతల వార్డుకు వెళ్లి వారి సమస్యలు కూడా తెలుసుకొని ఆసుపత్రి సూపరిటెండెంట్ ఎం చంద్రశేఖర్‌నాయుడుతో మాట్లాడి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో నగరపంచాయతీ ఇన్‌చార్జి కమిషనర్ బొడ్డేపల్లి రాము, డీఈ ప్రసాదరావు, వైద్యాధికారులు కరణం హరిబాబు, జి.సునీత, కె.సురేఖ, శ్రీరేఖ, శాంతిరేఖ, నీరజ, కమిటీ సభ్యులు అద్దంకి గోపి, బెజ్జి గౌరునాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గ్రీష్మా ప్రసాద్

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

అరసాడ (వంగర): అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు బహిరంగ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ఎంఈవో వై.దుర్గారావు అన్నారు. గురువారం అరసాడ మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల ఆవరణలో శిథిలమైన భవనాన్ని తొలగించడంతో పాటు పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాబోధనలో నూతన మెలకువలు పాటించి బోధన సాగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరావు, శ్రీనివాసరావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజించండి



మట్టి వినాయక అచ్చులను పంపిణీ చేస్తున్న దృశ్యం

రాజాంఅర్బన్: మట్టి గణపతులను పూజించాలని నగరపంచాయతీ ఇన్‌చార్జి కమిషనర్ బొడ్డేపల్లి రాము, సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్ కావలి గ్రీష్మాప్రసాద్, వికాస తరంగణి అధ్యక్షుడు టీటీవీ రమణమూర్తి కోరారు. గురువారం మట్టి వినాయక విగ్రహాల తయారీ నిమిత్తం అచ్చులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లోలుగు విశ్వేశ్వరరావు, గడే అప్పలనాయుడు, బీవీ అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే యూటీఎఫ్ ధ్యేయం





రాజాం, వంగర మండలాల్లో యూటీఫ్ పతాకాలను ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

రాజాంరూరల్: యూటీఎఫ్ 44వ ఆవిర్భావ దినోత్సవం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించారు. ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు రెడ్డి మోహనరావు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1974 ఆగస్టు 10న చారిత్రక నేపథ్యంలో యూటీఎఫ్ ఏర్పడిందని, నాటినుంచి ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తోందన్నారు. సామాజిక స్పృహతో యూటీఎఫ్ పనిచేస్తుందన్నారు. రాజాం మండల శాఖ అధ్యక్షుడు వేగిరెడ్డి శివరామునాయుడు అధ్యతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జెఎస్ రాజు, మారేళ్ల కృష్ణమూర్తి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు డి.భాస్కరరావు, పి.సురేష్‌కుమార్, ఎం. శ్రీనివాసరావు, మూడడ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంగాం (వంగర): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ చేసిన కృషి ఎనలేనిదని ఆ శాఖ మండల అధ్యక్షుడు కె.రమణ అన్నారు. గురువారం యూటీఎఫ్ 44 వ ఆవిర్భావ దినోత్సవం సంగాం పాఠశాల ఆవరణలో నిర్వహించారు.

పతాకావిష్కరణ చేసి మాట్లాడుతూ.. ఇటీవల అన్ని సంఘాలు సీపీఎస్ విధా నం రద్దు కోసం పోరాడుతున్న సమయంలో యూటీఎఫ్ ముందుండి ప్రధాన పాత్ర పోషించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు పక్కి వాసు, ఠాగూర్, తవిటయ్య, జయరాం, పల్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో రోగ నిరోధక శక్తి పెరుగుదల

వంగర: పిల్లల్లో రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు ఎంఆర్ వ్యాక్సిన్ దోహద పడుతుందని వైద్యాధికారి డి.అనిల్ అన్నారు. గురువారం ఆర్సీఎం, వివేకమాన్స రేమండ్ పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో భాస్కరరావు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



రేగిడి: అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

రేగిడి: గ్రామాల్లోని 15 ఏళ్ల లోపు విద్యార్థులంతా ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేసుకోవాలని రేగిడి వైద్యాధికారి పి.పవన్‌కుమార్ అన్నారు. గురువారం కందిశ, జోడుబందల, సరసనాపల్లి తదితర పాఠశాలల్లో ఎంఆర్ టీకాలు వేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సూర్యకుమారి, కె.జనార్దన తదితరులు పాల్గొన్నారు.

13న టెక్కలిలో జిల్లాస్థాయి చెస్‌పోటీలు

శ్రీకాకుళం సిటీ: జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13న ఆదివారం ఉదయం 9:30 గంటలనుంచి టెక్కలిలో జిల్లాస్థాయి ఓపెన్, పాఠశాలస్థాయి చదరంగం పోటీలు నిర్వహించనున్నట్టు ఆ సంఘ జిల్లాకార్యదర్శి సనపల భీమారావు తెలిపారు. గెలుపొందినవారికి రూ. 3వేలు నగదు, మెమెంటోలు బహూకరిస్తామన్నారు. అన్ని వయస్సులవారు పాల్గొనవచ్చున అండర్ -11 క్రీడాకారులకు రాష్ట్రస్థాయి ఎంపికలు నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9912559735కు సంప్రదించాలన్నారు.



పాముకాటుతో వ్యక్తికి అస్వస్థత

రేగిడి: మండలంలోని సంకిలి గ్రామానికి చెందిన ఉర్లాపు రమణ గురువారం పాముకాటుతో అస్వస్థతకు గురయ్యాడు. ఉదయం పొలం పనులకు వెళ్లడంతో పాముకాటు వేసింది. దీంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. తోటి కూలీలు పరిస్థితిని గమనించి కుటుంబ సభ్యులకు విషయాన్ని చేరవేశారు. 108 వాహన సహాయంతో పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించడంతో అక్కడ వైద్యులు చికిత్స చేసి, పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

మూడు లారీలు, ట్రాక్టర్, జేసీబీ సీజ్

సాపురం(శ్రీకాకుళం రూరల్): ఇసుక అక్రమంగా తరలిస్తున్న 3 లారీలు, ఒక జేసీబీ, ఒక ట్రాక్టర్‌ను రెవెన్యూ సిబ్బంది గురువారం సాపురం సమీపంలో సీజ్ చేశారు. రాగోలు, గూడేం, సాపురాం సమీపంలో ఇసుక పోగులు పోసి అక్రమ రవాణా చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో ఆర్ఐ లింగరాజు ఆధ్వర్యంలో గురవారం సాయంత్రం ఆకస్మిక దాడులు నిర్వహించగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, లోడింగ్ చేస్తున్న జేసీబీ, మూడు లారీలు పట్టుబడ్డాయి. వీటిని రూరల్ పోలీసులకు అప్పగించారు. వీఆర్వోలు వరలక్ష్మి, ప్రసాద్, అప్పలనాయుడు, అప్పారావు పాల్గొన్నారు.

కదం తొక్కిన విద్యార్థులు

- విద్యారంగ సమస్యలపై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా
- జిల్లా వ్యాప్తంగా మూతపడిన విద్యాసంస్థలు

శ్రీకాకుళం సిటీ: విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో గురువారం బంద్ చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి ఎం.కనకారావు, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయకార్యదర్శి ఎం.వినోద్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఎం.యుగంధర్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వై.పద్మావతి ర్యాలీలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న కారణంగా పాఠశాలలు, వసతిగృహాలు మూసివేయడం దారుణమన్నారు. మౌలిక వసతులు కల్పించి విద్యారంగాన్ని పటిష్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగుమీడియం ఎత్తివేయాలన్న ప్రతిపాదన వెంటనే విరమించుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాలు, రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. పెరిగిన ఫీజులకు అనుగుణంగా ఉపకారవేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మెస్, కాస్మోటిక్ చార్జీలు చాలక, పౌష్టికాహారం అందక అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, లెక్చరర్స్, నాన్‌టీచింగ్ స్టాఫ్‌ని వెంటనే భర్తీ చేయాలన్నారు. ర్యాలీలో పలు నినాదాలు చేశారు. విద్యాలయాలకు వెళ్లి మూసివేయించారు. ఈ ఆందోళనా కార్యక్రమాల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి ఎం.అరుణ, జిల్లాకమిటీ సభ్యులు టి.రాజశేఖర్, ధర్మారావు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న విద్యార్థులు


శ్రీకాకుళంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆంధ్రా - ఒడిశా మధ్య రాకపోకలకు అంతరాయం

భామిని: మండలంలో బత్తిలి నుంచి ఒడిశాలోని గుణుపూర్ తదితర ప్రాంతాలకు బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఒడిశాలోని జగన్నాథపురం సమీపంలో బల్లగెడ్డపై నిర్మించిన తాత్కాలిక వంతెన వర్షాలకు కొట్టుకుపోయింది. దీంతో గురువారం బత్తిలి నుంచి గుణుపూర్, రాయగఢ, గుమడ, పర్లాకిమిడి తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగించాల్సిన బస్సులు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొంత మంది జగన్నాథపురం వరకు నడిచివెళ్లి గుణుపూర్ ఇతరప్రాంతాలకు రాకపోకలు సాగించారు. బల్లగెడ్డపై ఒడిశా సర్కార్ చేపడుతున్న వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సరిహద్దు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ వంతెన లేక గుణుపూర్, భామినిలో చదువుతున్న విద్యార్థులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.


వర్షాలకు కొట్టుకుపోయిన తాత్కాలిక వంతెన



అరసవల్లి హుండీ లెక్కింపులో 'చేతివాటం'పై విచారణ

అరసవల్లి: అరసవల్లిసూర్యనారాయణ స్వామివారి దేవస్థానంలో బుధవారం జరిగిన ఘటనపై పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. గురువారం శ్రీకాకుళం ఒకటో పట్టణ ఎస్ఐ చిన్నంనాయుడు ఆలయ సిబ్బందిని విచారించారు. హుండీ లెక్కింపులో ఎంతమంది పాల్గొన్నారు. ఎవరెవరు, ఎక్కడి నుంచి వచ్చారు.. వారి పేర్లు, వివరాలు నమోదు చేశారా.. అని ప్రశ్నించారు. హుండీ లెక్కింపులు జరుగుతున్నప్పుడు ఉపయోగించే రిజిస్టర్‌లను పరిశీలించారు. సీసీ ఫుటేజీని అందుబాటులో ఉంచాలని ఆలయ సిబ్బందిని ఆదేశించారు. చేతివాటం ప్రదర్శించి దొరికిన ముగ్గురు వివరాలను రిజిస్టర్ నుంచి సేకరించారు.


ఉద్యోగితో మాట్లాడుతున్న ఎస్ఐ చిన్నంనాయుడు

భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

అంపోలు(గార) : భూ సమస్యల పరిష్కారానికే రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలను నిర్వహిస్తున్నామని తహసీల్దార్ సింహాచలం అన్నారు. అంపోలు పంచాయతీ కార్యాలయంలో గురువారం రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జీవీ రమణమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు అచ్చుతరావు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



నియంత్రణ చర్యలేవీ..?

●యథేచ్ఛగా కుక్కలు, పందులు, పశువుల సంచారం ● ఆందోళనలో కార్పొరేషన్ ప్రజలు





ఒకేచోటకు చేరిన కుక్కలు.. కళాశాల గేటు ఎదుట పశువుల సంచారం ఇలా..

(శ్రీకాకుళం సిటీ)

శ్రీకాకుళం నగరపాలక సంస్థలో శునకాలు, పందులు, పశువుల సంచారం అధికమవుతోంది. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కుక్కలు కేవలం సంచారానికే పరిమితం కాకుండా ఏకంగా ఇళ్లల్లోకి చొరబడి పిల్లలను, మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇటీవల నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీ, శాంతినగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రజలు ఈ తరహా చేదు అనుభవాలు చవిచూశారు. చిన్నారులు, వృద్ధులపై నగరంలోని ఏదో ఒక ప్రాంతంలో కుక్కలు నిత్యం దాడులు చేస్తున్నాయి. దీంతో బాధితులు ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు.

కుక్కలకు శస్త్రచికిత్సలేవీ...?

కార్పొరేషన్ అధికారులు మొదట్లో కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టారు. కొన్నాళ్లు వాటిని సంహరించారు. అనంతరం కొత్త జాతి ఉత్పత్తి కాకుండా శస్త్రచికిత్సలకు ఉపక్రమించారు. అయితే.. కొన్నాళ్లుగా ఈ ప్రక్రియ నగరంలో నిలిచిపోయింది. దీంతో కార్పొరేషన్‌లో కుక్కల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. ప్రస్తుతం వందల సంఖ్యలో కుక్కలు సంచరిస్తున్నాయి. గుంపులుగా ఏర్పడి దాడులకు పాల్పడుతున్నాయి. ఒంటరిగా వెళ్తున్న వారిని వాహనాలపై వెళ్తున్న వారిని సైతం వెంబడించి దాడి చేస్తున్నాయి.

పందులను నిలువరించేదెప్పుడో..?

నగరంలో పందుల సంచారం ప్రజలను భయం గొల్పుతోంది. ఎక్కడ చూసినా పందులే దర్శనమిస్తున్నాయి. కార్పొరేషన్ పరిధిలో చెత్తాచెదారాలు ఎప్పటికప్పుడు తరలించకపోవడం, మురుగు కాలువల్లో పూడిక తొలగించే పరిస్థితి లేకపోవడంతో అందులో పందులు తిష్ట వేస్తున్నాయి. వాటి సంచారం వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారు. మెదడువాపు వ్యాధి వచ్చే అవకాశాలు మెండుగా ఉండటంతో ఆందోళన చెందుతున్నారు.

రహదారులపైనే పశువులు..

పశువులు రహదారులపై సంచరిస్తుండడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వీటి సంచారానికి కళ్లెం వేయడానికి ఇటీవల కలెక్టర్ స్వయంగా పశువులు, పందుల యజమానులను పిలిపించి గట్టిగా హెచ్చరించినా ఫలితం లేకపోయింది. ప్రధానంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పశువుల సంచారం ప్రమాదాలకు తావిస్తోంది.

చర్యలు తీసుకుంటాం..



నగరంలో కుక్కలు, పందులు, పశువుల స్వైరవిహారాన్ని గుర్తించాం. వీటి నిరోధానికి ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశాం. శునకాలకు శస్త్రచికిత్సలు నిర్వహించాం. ఇంకా మిగిలిన వాటిని గుర్తించి అందుకు అవసరమయ్యే తదుపరి చర్యలు తీసుకుంటాం.

-పీఏ శోభ,
నగరపాలక సంస్థ-కమిషనర్

'త్యాగజీవులకు మీరిచ్చే గౌరవం ఇదేనా..?'

శ్రీకాకుళం సిటీ: వంశధార ప్రాజెక్టు నిర్మాణం కోసం తరతరాల ఇళ్లను, పంట భూములను త్యాగం చేసిన వారికి మీరిచ్చే గౌరవం ఇదేనా.. అంటూ వైసీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈమేరకు గురువారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. త్యాగమూర్తులకు నిలయమైన సిక్కోలులో శాంతిభద్రతలు పేరిట పోలీసులు రైతులపై లాఠీలతో విరుచుకుపడుతున్నారని ఆరోపించారు. నిర్వాసితులకు నష్టపరిహారం ముందుగా చెల్లించకుండా.. పోలీసు బందోబస్తుతో ఆక్రమంగా ఇళ్ల ఖాళీ చేయించడం దారుణమన్నారు. వంశధార ప్రాజెక్టును వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రూ.800 కోట్లతో ప్రారంభిస్తే.. ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, మంత్రి అచ్చెన్నాయుడు తదితరులు ప్రాజెక్టును రూ. 2వేల కోట్లకు పెంచి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముడుపులు సమర్పించారని ఆరోపించారు. దాంతో చంద్రబాబు దౌర్జన్యంగా నిర్వాసితులను ఖాళీ చేయిస్తున్నారన్నారు. యూత్ ప్యాకేజీ, నష్టపరిహారం చెల్లింపుపై సామరస్యంగా ప్రశ్నించిన నిర్వాసితులను దోపిడీ దొంగలుగా, మావోయిస్టులుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. నిర్వాసిత గ్రామాల్లో ఎస్పీతో పాటు, డీజీపీ కూడా గస్తీ నిర్వహించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. వంశధార నిర్వాసితులకు న్యాయం చేస్తామని సీఎం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. నిర్వాసితుల పోరాటం విజయవంతమయ్యేంత వరకు వైసీపీ అండగా నిలుస్తుందని రెడ్డిశాంతి స్పష్టం చేశారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

గార: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలానికి 30 యూనిట్లు మంజూరు కాగా... 40 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఎంపీడీవో పక్కి కాంతారావు తెలిపారు. కార్యక్రమంలో గార సర్పంచ్ బడగల వెంకటప్పారావు, కమిటీ సభ్యులు గోర సురేష్, ఎంపీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఎస్సీ కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా శుక్రవారం ఉదయం బీసీ కార్పొరేషన్, వివిధ ఫెడరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు గారలో జరగనున్న ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

నేడు, రేపు ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ధర్నా

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం ఏపీఎస్ ఆర్టీసీ రెండో డిపోలో ఎంఎఫ్, యాజమాన్య మొండివైఖరికి నిరసనగా 11, 12 తేదీల్లో భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించనున్నట్లు రెండో డిపో సెక్రటరీ కె.బాబూరావు ప్రకటనలో తెలిపారు. ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ పిలుపు మేరకు ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రెండు రోజుల పాటు చేపట్టనున్న ధర్నాలో కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు

నగరపాలక సంస్థ అధికారుల ఫోన్ నంబర్లు

పీఏ శోభ ఐఏఎస్ - కమిషనర్ -	9849905787
నాగేశ్వరరావు - సహాయ కమిషనర్ -	9849908099
డి.భాస్కరరావు- ప్రజారోగ్య అధికారి -	9849906972
జి.వెంకటేశ్వరరావు - ఇంజనీర్ -	9000902338
దేవకుమార్ - సహాయ సిటీ ప్లానర్ -	9949996081
కిశోర్‌కుమార్- ప్రణాళిక అధికారి -	8897626999
జగన్మోహనరావు-మెప్మా అధికారి -	9701385743
అప్పలస్వామి - పట్టణ సర్వేయర్ -	9849906967
డి.గణేష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్ -	8919228847
ప్రకాష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్ -	9849908966

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ఆదివారంపేటలో అంబేద్కర్ విగ్రహం శుద్ధి
రాఘవేంద్ర ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటడం



అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరుస్తున్న దృశ్యం

శ్రీకాకుళం సిటీ: నగరంలో గురువారం రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. ఈమేరకు ఆదివారంపేటలోని గురు రాఘవేంద్ర స్వామి ఆలయంలో వివిధ రకాల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆదివారంపేట అంబేద్కర్ ప్రాథమిక స్కూల్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరిచారు. తర్వాత చిన్నపిల్లలకు చేతుల శుభ్రత, స్వచ్ఛభారత్, గ్లోబల్ వార్మింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ జగన్మోహనరావు, సిటిజన్ ఫోరమ్ అధ్యక్షుడు బరాటం కామేశ్వరరావు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు చైతన్యకుమార్, శ్రీదేవేంద్ర, సీహెచ్ జగన్నాథరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంత బాధ్యతారాహిత్యమా..?

వ్యాపారులపై కమిషనర్ శోభ మండిపాటు
చెత్త పారబోస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక





మాట్లాడుతున్న కమిషనర్ శోభ సమావేశానికి హాజరైన వ్యాపారులు

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో ఇష్టారాజ్యంగా చెత్త పారబోతపై నగరపాలక సంస్థ కమిషనర్ పీఏ శోభ మండిపడ్డారు. మరీ ఇంత బాధ్యతా రాహిత్యమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ కార్యాలయం సమావేశమందిరంలో నగరంలోని వ్యాపారులతో ఆమె గురువారం సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నగరంలో చెత్త పారబోతలో అన్నివర్గాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. తమ యంత్రాంగం స్వచ్ఛ శ్రీకాకుళం ఆవిష్కారానికి ఎంత కృషి చేస్తున్నా ప్రజాసహకారం కొరవడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వ్యాపార సంస్థలు బాధ్యతగా వ్యవహరించి రహదారులపై ఇష్టారాజ్యంగా చెత్త పారబోయవద్దని హితవు పలికారు. హోటళ్ల నిర్వాహకులు కూడా వ్యర్థాలను కాలువల్లో వేయవద్దని సూచించారు. వర్షాకాలంలో వ్యాధులు విజృంభించే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజారోగ్యం కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి డా. ధవళ భాస్కరరావు పేర్కొన్నారు. నగరంలోని వివిధ వ్యాపార సంస్థల యాజమానులు పాల్గొన్నారు.

భాషా పండితుల పదోన్నతులపై హర్షం

డేఅండ్‌నైట్ జంక్షన్ : జిల్లాలోని భాషా పండిత పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించడం చాలా అభినందనీయమని ఆశాఖ జిల్లా అధ్యక్షుడు జి.మల్లేసు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. పద్మావతి ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దీనికి సహకరించిన డీఈవో ఎ.ప్రభాకర రావుకు ధన్యవాదాలు తెలిపారు. సుదీర్ఘపోరాటాలు, సమష్టి కృషి ఫలితంగా విజయం సాధ్యపడిందని.. రాష్ట్ర నాయకుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

'వంశధార నిర్వాసితుల సమస్యలను పరిష్కరించండి'

పాతశ్రీకాకుళం : వంశధార నిర్వాసితుల సమస్యల పరిష్కారం చూపకుండా నిర్వాసితులను ఖాళీ చేయడాన్ని కుల నిర్మూలన పోరాట సమితి అధ్యక్షుడు బెలమర ప్రభాకరరావు ప్రకటనలో ఖండించారు. నిర్వాసితులను ఖాళీ చేయించే అధికారులు వారి సమస్యలను పరిష్కరించాల్సి ఉందన్నారు. 2005 భూసేకరణ చట్టప్రకారం నిర్వాసితులైన ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలనే సూచనను తుంగలో తొక్కారని ఆరోపించారు. ఖాళీస్థలాలకు సొమ్ము చెల్లించలేదనీ.. కొండ పోరంబోకు, డీ పట్టా, చెరువు భూముల పరిహారం ఇంత వరకు చెల్లించక పోవడం దారుణమన్నారు. దళిత వ్యతిరేక చర్యలకు పాల్పడటాన్ని తప్పు పట్టారు. పోలీసులు చర్యలను ఉపసంహరించి రెవెన్యూ యంత్రాంగాన్ని తక్షణమే సమస్యల పరిష్కారం కోసం చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. కుటుంబానికి అంత్యోదయ రేషన్ కార్డు, రూ. 5లక్షలు పరిహారం చెల్లించాలన్నారు. ఈవిషయంలో పాతపట్నం ఎమ్మెల్యే రమణతో పాటు మాజీ ఎమ్మెల్సీ ప్రతిభాభారతి, ఎమ్మెల్యే లు కంబాల జోగులు, కళావతి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

పునరావాసంపై నిర్లక్ష్యం తగదు

డేఅండ్‌నైట్ జంక్షన్ : వంశధార నిర్వాసితుల పునరావాసంపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ వైఖరిని భారతీయ కమ్యూనిస్టు పార్టీ ఖండించింది. గురువారం జిల్లా కార్యదర్శి బి.కృష్ణమూర్తి కార్యాలయంలో మాట్లాడుతూ... నిర్వాసితులు అడిగిన సమస్యలు పరిష్కారం చేయకుండా పోలీసులు బలగాలను గార్లపాడు తదితర గ్రామాలకు పంపించి ప్రజలను భయాందోళనకు గురిచేయడం తీవ్ర తప్పిదం అన్నారు.అన్యాయాన్ని నిలదీసిన గార్లపాడు ప్రజలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించారు.

శ్రీకాకుళం రైతుబజార్ ధరలు

కూరగాయలు	ధర(కిలో) రూ...
టమోటా	రూ. 46
వంకాయలు	రూ. 33
బెండకాయలు	రూ. 32
పచ్చిమిర్చి	రూ. 55-62
బీరకాయలు	రూ. 26
కాలీఫ్లవర్	రూ. 35
క్యాబేజీ	రూ. 16
క్యారెట్	రూ. 26
దొండకాయలు	రూ. 30
పచ్చిబఠాని	రూ. 32
ఉల్లి	రూ. 20
బీన్స్	రూ. 45
గోరుచిక్కుడు	రూ. 34
బంగాళదుంప	రూ. 12
అరటికాయ(జత)	రూ. 18
చామదుంప	రావడం లేదు
ఎర్రదుంపలు	రూ. 25
నూల్‌కోల్ దుంప	రూ.20
బీట్‌రూట్	రూ. 29
కీర	రూ. 25
ఫ్రెంచ్‌బీన్స్	రూ. 40
కాకరకాయలు	రూ. 28
అల్లం	రూ. 50



గోతుల గట్ల పైనుంచి భయంగా..



కళాశాల ప్రధాన ద్వారం ఎదుట ఇలా..



కాలువ దాటుతున్న విద్యార్థిని

తప్పని ఫీట్లు

రహదారి విస్తరణ పేరిట కూల్చిన ప్రహరీ
రాకపోకలకు అవస్థలు పడుతున్న విద్యార్థినులు
అధ్వానంగా మహిళ కళాశాల ప్రాంగణం

జిల్లాలో ఏకైక మహిళా డిగ్రీ కళాశాలగా ప్రత్యేక గుర్తింపు పొందిన నగరంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రస్తుతం కళావిహీనంగా కనబడుతోంది. కళాశాల ప్రహరీని రోడ్డు విస్తరణ పేరిట కార్పొరేషన్ అధికారులు రెండు నెలల కిందట కూల్చేశారు. ఆనక మురుగుకాలువ పనులు పూర్తిచేయడంలో తాత్సారం చేస్తుండడంతో విద్యార్థినులు రాకపోకలకు అవస్థలు పడు తున్నారు. తొలుత కళాశాలలో అడుగు పెట్టాలంటే.. మురుగుకాలువలకు తీసిన గోతులు దాటాల్సిన దుస్థితి నెలకొంది. గోతులు దాటడంలో విద్యార్థినుల ఫీట్లు భయంగొల్పుతున్నాయి. కాగా.. రహదారి విస్తరణకోసం తవ్విన గోతుల్లో మురుగునీరు, వర్షపునీరు చేరడంతో దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమల బెడద అధికంగా ఉంది.

-శ్రీకాకుళం



కళాశాల భవనానికి ఆనుకుని తవ్విన గోతులు..

సుందర శ్రీకాకుళాన్ని ఆవిష్కరిద్దాం..

●ఎమ్మెల్యే లక్ష్మీదేవి పిలుపు ●నగరంలో ఘనంగా వనం-మనం కార్యక్రమం





మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే, కమిషనర్, జేసీ-2 తదితరులు

శ్రీకాకుళం సిటీ: సుందర శ్రీకాకుళాన్ని ఆవిష్కరిద్దామని ఎమ్మెల్యే లక్ష్మీదేవి పిలుపునిచ్చారు. అడుగడుగునా మొక్కలు వేసి పచ్చదనం పరిఢవిల్లేలా కృషిచేద్దామని అన్నారు. రోటరీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం శ్రీకాకుళం నగరంలోని పాత హౌసింగ్ బోర్డు వద్ద రాధాకృష్ణనగర్‌లోని పార్కులో వనం-మనం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని నగరపాలక సంస్థ కమిషనర్ పీఏ శోభ, జాయింట్ కలెక్టర్ -2 పి.రజనీకాంతరావులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పార్కులలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టేందుకు విచ్చేసిన రోటరీక్లబ్‌ను ఆమె అభినందించారు. ఇదే స్ఫూర్తితో నగరంలోని పార్కులలో మొక్కలను నాటి సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. నగరపాలక సంస్థ కమిషనర్ పీఏ శోభ మాట్లాడుతూ పూర్ మ్యాన్ ఊటీగా పేరొందిన శ్రీకాకుళంలో ఉష్ణోగ్రతల్లో పెనుమార్పులు సంభవించాయన్నారు. వీటికి కారణం పర్యావరణ లోపమేనని, వనం-మనం కార్యక్రమాన్ని నగరపరిధిలో చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా రోటరీక్లబ్ మొక్కలను నాటి పార్కును అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చినందున దీనికి రోటరీ వనంగా నామకరణం చేయడం జరిగిందన్నారు. ఇదేవిధంగా నగరపరిధిలోని పార్కులను అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చిన దాతలపేర్లతో పార్కులను నామకరణం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇదే స్ఫూరితో అందరూ ముందుకు రావాలన్నారు. జాయింట్ కలెక్టర్ -2 పి.రజనీకాంతరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు వనం-మనం కార్యక్రమంలో భాగంగా రాధాకృష్ణనగర్‌లోని 1.20 ఎకరాల స్థలంలో రోటరీవనం పేరిట మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అభినందించారు. ఈ వనాన్ని సంరక్షించే బాధ్యత కాలనీవాసులే తీసుకోవడం గర్వకారణమన్నారు.

కార్యక్రమంలో రోటరీక్లబ్ ప్రెసిడెంట్, నాగార్జున అగ్రికెమ్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సీవీ రాజులు, డీఎస్పీ కె.భార్గవరావు నాయుడు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.కె. నాయుడు, జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ డాక్టర్ పి.జగన్మోహనరావు, నాగార్జున అగ్రికెమ్ లిమిటెడ్ ఎంజీఎం పి.వర్మ, హెచ్ఆర్ సీనియర్ మేనేజర్ పి.నారాయణరావు, నటుకుల మోహన్, రోటరీక్లబ్ సెక్రటరీ డి.శివశంకర్, సభ్యులు డా. నిక్కు అప్పన్న, మైగాపు రాంప్రసాదరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం నేడు

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం ఆదిత్యా డిగ్రీ కళాశాలలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. గీతాశ్రీకాంత్ ఫౌం డేషన్, చిక్కోలు యువశక్తి సంయుక్త ఆ ధ్వర్యంలో జరిగే ఈ శిబిరం ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుంది. కలెక్టర్ ధనుంజయరెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించనున్నారని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా ముగిసిన ఆరాధనోత్సవాలు

పాతశ్రీకాకుళం :స్థానిక రాఘవేంద్రస్వామి ఆలయంలో 346వ ఆరాధనోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం పంచామృతాభిషేకం చేశారు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, సాయంత్రం భజనకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బలగ, ఆదివారంపేట తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



రాఘవేంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం

కిష్టప్పపేట(శ్రీకాకుళం రూరల్) : రోజురోజుకూ పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యాన్ని పరిరక్షించడానికి మొక్కలను నాటి వారిటి సంరక్షించాలని ఎంపీపీ గుండ జగన్నాథరావు సూచించారు. ఈమేరకు గురువారం కిష్టప్పపేటలో ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉపాధిహామీ పథకం ద్వారా మొక్కలను అందజేసి మొక్కలను సంరక్షించేందుకు వేతనాలు కూడా అందజేయడం జరుగుతుందని గుర్తుచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గొండు స్వాతిశంకరరావు, సీసీ రామలక్ష్మి తదితరులు ఉన్నారు.

'ఆస్తిపన్ను భారం పడకుండా చర్యలు'

శ్రీకాకుళం సిటీ: భవన నిర్మాణదారులపై ఆస్తిపన్ను భారం పడకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని పురపాలక పరిపాలన శాఖ విశాఖపట్నం ప్రాంతీయ డైరెక్టర్ (ఆర్‌డీ) కె.రమేష్ పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా గురువారం ఆయన నగరంలోని వివిధ ప్రాంతాలను సందర్శించారు. బలగ, నానుబాలవీధి, కల్లేపల్లివీధి, ఇందిరావిజ్ఞాన్ భవన్ ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడ కొన్ని భవనాలకు రెండుసార్లు పన్ను విధించిన విషయాన్ని గమనించారు. దీనిపై రేండమ్ సర్వే నిర్వహించారు. నగరానికి చెందిన పలువురు తమకు రెండేసి వంతున ఇంటిపన్ను బకాయిల నోటీసులు వస్తున్నాయని ఫిర్యాదు చేయడంతో ఆర్‌డీ రమేష్ తనిఖీ చేశారు. సాంకేతిక సమస్యలు కారణంగా నగరపాలక సంస్థలో కొన్ని గృహాల పన్ను డబుల్ ఎంట్రీలు ఉన్నట్టు గుర్తించారు. వీటిని తొలగించి భవన యజమానులకు ఆర్థిక భారాన్ని తొలగిస్తామని ఆర్డీ విలేఖరులకు తెలిపారు. గతంలో శిథిలమైన గృహాలస్థానంలో కొత్త సముదాయాలు నిర్మించినపుడు పాతవి, కొత్తవి పన్ను కొన్నిచోట్ల కొనసాగుతున్నట్టు గుర్తించామన్నారు.వాటిని సరిచేసేందుకు ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ నూకేశ్వరరావు, ఆర్ఐలు, బిల్ కలెక్టర్లు ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు



అర్జీలు పరిశీలిస్తున్న తహసీల్దార్ సుధాసాగర్

పాతునివలస (శ్రీకాకుళం రూరల్) : రైతుల సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తహసీల్దార్ సనపల సుధాసాగర్ అన్నారు. ఈమేరకు గురువారం చాపురం, పాత్రునివలస రెవెన్యూ గ్రామాల్లో రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల భూసమస్యలు ఉంటే సంబంధిత పత్రాలతో వస్తే తక్షణం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మట్టా ఆనందరావు, సర్పంచ్ పంచిరెడ్డి అప్పలనాయుడు, జన్మభూమి కమిటీ సభ్యులు అల్లు ప్రసాదరావు, అల్లు నరసయ్య, మండల సర్వేయర్ బొడ్డేపల్లి రామగణపతి, ఏఎస్‌వో ఎం.రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఎస్.సతీష్, వీఆర్వోలు వరలక్ష్మి, యశ్వంత్, అప్పలనాయుడు, అప్పారావు, రైతులు ఉన్నారు.

లావేరు : రైతు సమస్యలు పరిష్కారానికే రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ బి.వెంకటరావు తెలిపారు. ఈమేరకు గురువారం కేశవరాయిపాలెం, తామాడలో రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బి.వెంకటరావు మాట్లాడుతూ... రైతులు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా తమ గ్రామంలోనే సమస్యలు పరిష్కరించుకోవడానికి ఈ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లోనూ 120 దరఖాస్తులు అందినట్టు ఆయన తెలిపారు. వాటిని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐలు రత్నకుమార్, శ్రీదేవి, వీఆర్వో తవుడు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

లావేరు : లావేరులో గురువారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీ, కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. రుణాల కోసం 1967 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోగా 1417 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అయితే... మండలం నుంచి అన్ని రకాల కేటగిరిలకు సంబంధించి 307 యూనిట్లు ఉన్నట్టు ఎంపీడీవో ఎం.కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ ఇంటర్వ్యూలను మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎంవీ రంగారావు, ఈవోపీఆర్‌డీ శ్యామలకుమారి, లావేరు బ్యాంక్ మేనేజర్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

బాలల కేసులను సత్వరమే పరిష్కరించండి

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్యామలాదేవి

శాంతినగర్ కాలనీ (శ్రీకాకుళం లీగల్) : చట్టంతో విభేదించే బాలల కేసులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి చెప్పారు. స్థానిక శాంతినగర్ కాలనీలోని జువైనల్ జస్టిస్ బోర్డు కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... చట్టంతో విభేదించే బాలల కేసుల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ బాలలకు విద్య, వైద్యం సక్రమంగా అందజేయాలని సూచించారు. బాలల కూడా రాజ్యాంగం హక్కులను కల్పించిందని గుర్తుచేశారు. వాటిపై అవగాహన లేక బాలలు తమ హక్కులను కోల్పోతున్నారని వివరించారు. వీరి హక్కులను పరిరక్షించాల్సిన అందరిపై ఉందని గుర్తుచేశారు. అనంతరం బాలల పరిరక్షణ గృహంలోని వసతుల ను పరిశీలించారు. బాలలపై ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు బాలల కేసులు 27 వరకు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో బాలల రక్షణాధికారి ఎం.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



వివరాలను తెలుసుకొంటున్న కార్యదర్శి శ్యామలాదేవి

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

శ్రీకాకుళం సిటీ: ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) 44వ ఆవిర్భావ దినోత్సవం శ్రీకాకుళంలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత యూటీఎఫ్ పతాకాన్ని రాష్ట్రకార్యదర్శి గొంటి గిరిధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ సంక్షేమానికి, ప్రభుత్వ విద్యారంగ రక్షణకోసం యూటీఎఫ్ అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తోందని గుర్తుచేశారు. యూటీఎఫ్ ఉద్యమాలను బలపరచాలని పిలుపునిచ్చారు. యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీసభ్యుడు సంపతిరావు కిషోర్‌కుమార్ మాట్లాడుతూ మహాసభల సంవత్సరం అయినందున స్కూల్ కాంప్లెక్స్, హైస్కూల్, మండల, పట్టణ, జిల్లాస్థాయిలో మహాసభలు నిర్వహించాలన్నారు. జిల్లాలో డిసెంబర్‌లో జరగనున్న రాష్ట్రమహాసభలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లాప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, జిల్లాకార్యదర్శి కేవీ శ్రీరాంమూర్తి, వివిధ మండలశాఖల నాయకులు మొదలవలస లక్ష్మణరావు, క్రాంతికుమార్, రవికుమార్, రాజేశ్వరరావు, పెద్దిరాజు, అన్నెపు మాదవరావు, బి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి గిరిధర్

'కార్యకర్తలే పార్టీకి పునాది'

శ్రీకాకుళం సిటీ: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమైన పునాది అని టీడీపీ నగరపాలక సంస్థ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ అన్నారు. స్థానిక 24 డివిజన్‌లో బూత్ కమిటీల నియామక సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు వారు రెక్కల కష్టమే ఈ రోజు పార్టీ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణమన్నారు. ప్రతీ 100 మంది ఓటర్లకు ఒక కార్యకర్త ప్రాతినిధ్యం వహించాలన్నారు. ఒక్కో పోలింగ్‌బూత్‌లో సుమారు వెయ్యి మంది ఓటర్లు ఉంటారని అందువల్ల ప్రతీ పోలింగ్‌బూత్‌కు కమిటీలు ఏర్పాటుచేసి, నిరంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ముఖ్యమంత్రి శ్రీకాకుళం ఎమ్మెల్యే లక్ష్మీదేవి ఎన్నో కోట్ల రూపాయిలతో నగరాన్ని అభివృద్ధి చేస్తున్నారని వాటిని నిరంతరం ప్రచారం చేసి ప్రజల మన్ననలు పొందాలని వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ ఇన్‌చార్జ్ సిరిపురం భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి గొర్లవెంకటరమణ, ఎక్స్ కౌన్సిలర్ పి.సుభద్ర, బి.అశిరమ్మ, ఎస్.హరి, డివిజన్ కమిటీ నాయకులు బూత్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రన్న రైతు క్షేత్రాలకు ప్రత్యేక అధికారిగా రవీంద్రబాబు

శ్రీకాకుళం-ఆంధ్రజ్యోతి : జిల్లాలో చంద్రన్న రైతు క్షేత్రాల ప్రత్యేక అధికారిగా రవీంద్రబాబు నియమితులయ్యారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్‌లో 2096 హెక్టార్లు, రబీలో 1404 హెక్టార్లలో చంద్రన్న రైతు క్షేత్రాలను నిర్వహించాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. ఈ క్షేత్రాల ద్వారా లాభదాయక వ్యవసాయానికి తక్కువ పెట్టుబడితో సాగు పద్ధతులు, నీటి యాజమాన్యం, యాంత్రీకరణ, తెగుళ్ల నివారణ, ఎరువుల యాజమాన్యంపై రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించనున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుత ఖరీఫ్ సీజనులో చంద్రన్న రైతు క్షేత్రాల పర్యవేక్షణకు వ్యవసాయశాఖ ఉప సంచాలకులైన జి రవీంద్రబాబును ప్రత్యేకాధికారిగా ప్రభుత్వం నియమించింది.

విద్యార్థులకు చురుగ్గా వ్యాక్సినేషన్





గార: వ్యాక్సినేషన్‌లో డాక్టర్ వెంకటరావు, డాక్టర్ ప్రియరంజితా పట్నాయక్

లింగాలవలస (గార) : కళింగపట్నం, శ్రీకూర్మం పీహెచ్‌సీల పరిధిలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం చురుగ్గా జరిగింది. పీహెచ్‌సీల వైద్యులు జి.వెంకటరావు, ప్రియరంజిత పట్నాయక్ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

గూనపాలెం, (శ్రీకాకుళం లీగల్): గూనపాలెం సెక్టార్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు ఎంఆర్ టీకాలను వేశారు. వార్డు ఇన్‌చార్జి ఎన్.విజయ, కొర్ను ప్రతాప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు సుమారు 220 మందికి ఎంఆర్ వ్యాక్సినేషన్ చేశారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బగాది జగన్నాధరావు హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పిల్లలకు ఎంఆర్ టీకా వేయడం వల్ల ప్రాణాంతకమైన తట్టు, రూబెల్లా వ్యాధుల నుంచి వారిని కాపాడవచ్చని వివరించారు. కార్యక్రమంలో సుదర్శన్, బి.లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు రాజేశ్వరి, కృష్ణవేణి పాల్గొన్నారు.



శ్రీకాకుళం లీగల్: చిన్నారికి టీకా వేస్తున్న వైద్యసిబ్బంది

ఆంధ్రజ్యోతి
4
టెక్కలి
శుక్రవారం 11 ఆగస్టు 2017
। టెక్కలి । కోటబొమ్మాళి । సంతబొమ్మాళి । నందిగాం

తపాలా శాఖ ద్వారా అయినవిల్లి వరసిద్ధి వినాయక ప్రసాదం

టెక్కలి: తపాలా శాఖ ద్వారా తూర్పుగోదావరి జిల్లా అయినవిల్లి వరసిద్ధి వినాయక ఆలయ ప్రసాదం అందించనున్నట్లు హెడ్‌పోస్ట్‌మాస్టర్ జి.నాగేశ్వరరావు తెలిపారు. రూ.30 వెచ్చించి టిక్కెట్ కొనుగోలు చేస్తే ఆగస్టు 27 వినాయక చవితి నాటికి అక్షతలు, ల్యామినేషన్ ఫొటో, పటికపంచదార ప్రసాదం, విభూది, దర్భలు పోస్టల్ ద్వారా పంపించనున్నట్లు పేర్కొన్నారు. అన్ని పోస్టాఫీసుల్లో ఈ అవకాశం అందుబాటులో ఉంటుందని, ఈనెల 16లోగా టిక్కెట్లు కొనుగోలుచేసి వినియోగించుకోవాలని సూచించారు.

‘తప్పులను సరిదిద్దుకోవడానికి అవకాశం’

● ఆర్డీవో వెంకటేశ్వరరావు

పెంటూరు(నందిగాం): తప్పులను సరిదిద్దుకోవడానికి రైతు సేవలో రెవెన్యూ శాఖ మంచి అవకాశమని టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు చెప్పారు. గురువారం నందిగాం మండలంలోని పెంటూరు, నరేంద్రపురం, సాగరంపేట, హర్షబాడ, పద్మాపురం, కర్లపూడి గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహించారు. పెంటూరులో తహసీల్దార్ ఎస్.వి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆర్డీవో మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకానికి, 1బీకి తేడాలు ఉన్నట్లయితే గ్రామసభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. కరెక్షన్లకు మీసేవలో నమోదు అవసరం లేదని, నేరుగా సమస్యను విన్నవిస్తే సరిపోతుందని తెలిపారు. రైతులు చెప్పే సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న పద్మావతి, గోదాదేవి అమ్మవార్ల ఆలయాలను పరిశీలించారు. అలాగే ఉపాధి నిధులతో స్థానిక బీసీ కాలనీ, శివాలయానికి వెళ్లే మార్గాల్లో సీసీ రోడ్ల పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ వి.లక్ష్మీనారాయణ, ఆర్ఐలు కామేశ్వరరావు, జగన్మోహనరావు, సర్వేయర్ జోగారావు, వీఆర్వోలు కె.ఖగేశ్వరరావు, ఎం.మురళీరావు, చంద్రశేఖర్, కె.సురేష్, చిన్నారావు, రామ్‌జీ, నాయకులు బొడ్డ కృష్ణారావు, ఠాగూర్, నారాయణరావు, సర్పంచ్ టి.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.


పెంటూరు గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశ్వరరావు

‘చిత్రలేఖనంతోనే సృజనాత్మకత పెంపు’


చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న విద్యార్థులు

కోటబొమ్మాళి: చిత్రలేఖనంతోనే చిన్నారుల్లో సృజనాత్మక శక్తి పెంపొందుతుందని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పైడి పోలినాయుడు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం విద్యార్థులకు జి.పాపారావు నేతృత్వంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. మువ్వన్నెల జెండా, నాకు నచ్చిన జాతీయోద్యమ నాయకుడు అంశాలపై జూనియర్, సీనియర్ స్థాయిలో పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈనెల 15న బహుమతులు అందజేయనున్నట్లు హెచ్‌ఎం చెప్పారు.

‘ప్రతి ఇంటా శౌచాలయం ఉండాల్సిందే’



సంతబొమ్మాళిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సంతబొమ్మాళి: ప్రతి ఇంటా మరుగుదొడ్డి ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో ఎం.ప్రభావతి అన్నారు. గురువారం బహిరంగ మలవిసర్జన విముక్తి వారోత్సవాల సందర్భంగా సంతబొమ్మాళిలో ర్యాలీ, మానవహారాన్ని నిర్వహించి మాట్లాడారు. మండలంలో బహిరంగ మలవిసర్జన జరగకుండా ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి మంజూరు చేస్తున్నామన్నారు. ఆరుబయట మలవిసర్జనతో అంటు వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యం బారిన పడతారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూరాడ భీమారావు, కర్రి విష్ణుమూర్తి, ఏపీఎం గోవింద తదితరులు పాల్గొన్నారు.

‘శౌచాలయాల ఆవశ్యకతను గుర్తెరగాలి’

కాపుతెంబూరు(నందిగాం): ప్రతి ఇంటా మరుగుదొడ్డి ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తెరగాలని పలువురు వక్తలు అన్నారు. బహిరంగ మలవిసర్జన నుంచి విముక్తి వారోత్సవాల్లో భాగంగా గురువారం కాపుతెంబూరు, గొల్లూరు, కవిటిఅగ్రహారం, నర్సిపురం, మర్లపాడు తదితర గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల నేతృత్వంలో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పి.మోహనరావు, ఎం.సింహాచలం, బి.లక్ష్మీనారాయణ, పి.ఇంద్రవేణి, దట్టి శ్రీనివాసరావు, కార్యదర్శులు ఢిల్లేశ్వరరావు, శ్రీను, రాజారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రానికి చెత్త తరలించండి

● డీపీవో కోటేశ్వరరావు

నందిగాం: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు చెత్త తరలించాలని జిల్లా పంచాయతీ అధికారి బి.కోటేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన నందిగాంలో ఏర్పాటుచేసిన సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. తడి, పొడి చెత్తను ప్రతి ఇంటి నుంచి సేకరించి కేంద్రాలకు తరలించి వాటితో వర్మీకంపోస్ట్, ఆదాయం లభించే కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలు పరిశుభ్రతతో పాటు వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని అన్నారు. ప్రతి పంచాయతీలో వీటిని ఏర్పాటుచేస్తామని, ముందుగా ఎంపికచేసిన పంచాయతీల్లో చేపట్టినట్లు వివరించారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు ప్రజల్ని భాగస్వాముల్ని చేసి వీటిని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. అంతకు ముందు ఆయన నందిగాంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ పరిశీలనలో ఎంపీడీవో పి.రాంబాబు, జిల్లా రిసోర్స్‌పర్సన్ కాశీప్రసాద్, ఈవోపీఆర్డీ రాజారావు, ఎంపీటీసీ సభ్యుడు ఎన్.శ్రీరామ్మూర్తి, నీటి సంఘం అధ్యక్షుడు కొన్ని ప్రసాదరావు, కార్యదర్శి అనీల్‌ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకా

టెక్కలిటౌన్: స్థానిక గోపినాథపురం అంగన్‌వాడీ-1, 2 కేంద్రాల్లో గురువారం విద్యార్థులకు, చిన్నారులకు ఎంఆర్ టీకా వేశారు. ఈ సందర్భంగా కె.కొత్తూరు పీహెచ్‌సీ వైద్యుడు గురుమూర్తి మాట్లాడుతూ తట్టు, రుబెల్లా వ్యాధి నిరోధక టీకా ఆవశ్యకతను గుర్తించాలన్నారు. అపోహలు వీడి టీకాలపై దృష్టిపెట్టాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీలక్ష్మి, పద్మజ, ఏఎన్‌ఎం కె.అనురాధ, వార్డుసభ్యుడు మట్ట బైరాగి తదితరులు పాల్గొన్నారు.

‘రుణాలు సకాలంలో చెల్లించి లబ్ధిపొందండి’

కోటబొమ్మాళి: రుణాలు సకాలంలో చెల్లించి మరింత లబ్ధిపొందాలని, ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని ఎంపీపీ తర్ర రామకృష్ణ, ఎంపీడీవో ఎం.రేణుక అన్నారు. గురువారం మండల కార్యాలయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ల రుణాలకు ఎంపికలు నిర్వహించి మాట్లాడారు. రుణం తీసుకున్న వారిలో కొందరు సబ్సిడీ తీసుకుని దాన్ని వృథా చేస్తుండడంతో ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదన్నారు. మండలంలో 200 రుణాలు లక్ష్యం కాగా, 1,567 దరఖాస్తులు అందాయని, అర్హులందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. రుణం కావాల్సిన వారి నేరుగా తమనే సంప్రదించాలని వివిధ బ్యాంకుల మేనేజర్లు సూచించారు. ఎక్కడో ఉంటూ ఇక్కడ రుణానికి దరఖాస్తు చేస్తే మంజూరుచేసే ప్రసక్తే లేదని చెప్పారు.


మాట్లాడుతున్న ఎంపీపీ రామకృష్ణ

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ వెలమల విజయలక్ష్మి, వెలమల కామేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ అధికారి టి.రామకోటి, కో-ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ ఎ.నర్సింగరావు, జర్జంగి ఏపీజీవీబీ మేనేజర్ బి.కరుణ తదితరులు పాల్గొన్నారు.

‘పోరాటాలతోనే హక్కుల సాధన’



యూటీఎఫ్ జెండా ఎగురవేస్తున్న ప్రతినిధులు

టెక్కలిటౌన్: ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యమని యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు కుప్పిలి కమేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో యూటీఎఫ్ జెండాను ఎగురవేసి మాట్లాడారు. ఐక్య పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకుంటామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు ఆలసత్వ ధోరణి ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ పలు గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు పాలవలస ధర్మారావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం కుమారస్వామి, టి.వైకుంఠరావుతో పాటు సత్తారు రాంబాబు, బలగ ఎర్రంనాయుడు, వైకుంఠరావు, బి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

‘కోటబొమ్మాళికి స్త్రీనిధి రుణం లక్ష్యం రూ.2 కోట్లు’

కోటబొమ్మాళి: మండలంలో స్త్రీనిధి ద్వారా రూ.2.02 కోట్లు రుణాలుగా ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్త్రీనిధి ఏజీఎం ఎ.ఉమామహేశ్వరరావు చెప్పారు. గురువారం ఆయన స్థానిక వెలుగు భవనంలో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల సీఎఫ్‌లు, సీసీలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కోటబొమ్మాళి మండలంలో ఇప్పటివరకు రూ.22 లక్షలు స్త్రీనిధి ద్వారా రుణాలు అందజేశామని, మిగిలిన మొత్తం త్వరగా అందజేస్తామన్నారు. ఇంతకాలం ఆరుగురు సభ్యులకు రూ.1.50 లక్షల చొప్పున రుణంగా ఇచ్చేవారమని, ఇకనుంచి పది మందికి రూ.2.50 లక్షల చొప్పున ఇస్తామని తెలిపారు. రుణ చెల్లింపు, ఇతర లావాదేవీలు సక్రమంగా ఉంటే వచ్చే ఏడాది నుంచి ఈ మొత్తాన్ని వడ్డీ లేని రుణాలుగా మార్చే యోచన ప్రభుత్వానికి ఉందని చెప్పారు. ఈ నెల 15 నుంచి చంద్రన్న బీమా రెండో విడత రెన్యువల్ చేసుకోవాలని, సహజ మరణానికి రూ.2 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించిందన్నారు. రికార్డులు నిర్వహణ, సంస్థ ద్వారా ఇచ్చే మొబైల్‌ఫోన్ల వినియోగం వంటి పలు అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐబీ బీపీఎం ఎ.చిరంజీవి, టెక్కలి ఏసీ ఎస్.వైకుంఠరావు, స్థానిక ఏపీఎం చలపాక హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏజీఎం ఉమామహేశ్వరరావు

సమాచారమ్

నేడు స్కూళ్లు, కాలేజ్ బస్సు డ్రైవర్లతో సదస్సు

టెక్కలి: కె.కొత్తూరు దరి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజ్‌లకు సంబంధించిన బస్సు డ్రైవర్లకు అవగాహనన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంవీఐ ఎ.వి.రమణ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీదేవి హాజరవుతారని చెప్పారు.

నేడు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

సంతబొమ్మాళి: బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎం.ప్రభావతి తెలిపారు. దరఖాస్తుదారులు తమ ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలని సూచించారు.

'ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు'

లక్ష్మీపురం(సంతబొమ్మాళి): ప్రకృతి వ్యవసాయంతో రైతులు అధిక లాభాలు సాధించవచ్చునని మండల వ్యవసాయాధికారి పూజారి సత్యనారాయణ అన్నారు. గురువారం లక్ష్మీపురంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయం అమలుచేయడానికి సంతబొమ్మాళి మండలంలోని లక్ష్మీపురం, నందిగాం మండలంలోని రౌతుపురం గ్రామాలను ఎంపిక చేశారన్నారు. గోమూత్రం, పేడ, వేపాకు కషాయం, జీవామృతం, ఘనామృతం వంటి సహజసిద్ధ వనరులను ఎరువులుగా వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

'భూ సమస్యల పరిష్కారానికే రైతు సేవలో...'


మాట్లాడుతున్న తహసీల్దార్

భగవాన్‌పురం(టెక్కలి): రైతు సేవలో రెవెన్యూ శాఖ ద్వారా రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చునని తహసీల్దార్ ఆర్.అప్పలరాజు చెప్పారు. గురువారం ఆయన భగవాన్‌పురంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు, అడంగల్‌లో ఉన్న భూముల వివరాలు సరిచేసుకునేందుకు ఇదో చక్కటి అవకాశమన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు 1బీ అందజేయగా, కొంతమంది నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నాడ తోటారావు, ఆర్‌ఐలు బీవీ రమణ, రామారావు, రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఊరచెరువులో గుర్రపుడెక్క తొలగింపు


గుర్రపుడెక్క తొలగిస్తున్న పారిశుధ్య కార్మికులు

టెక్కలి: పట్టణంలోని ఊరచెరువులో ఉన్న గుర్రపుడెక్క తొలగించే పని పంచాయతీ యంత్రాంగం చేపట్టింది. గురువారం సర్పంచ్ కృష్ణవేణి బెహరా నేతృత్వంలో ఈ పని ప్రారంభించారు. లక్షలాది రూపాయలతో ఊరచెరువు చుట్టూ స్నానాలకు మెట్లు ఏర్పాటుచేసినప్పటికీ గుర్రపుడెక్క వలన అవి నిరుపయోగంగా మారాయి. స్థానికులు ఈ విషయం గుర్తించి పంచాయతీ యంత్రాంగానికి చెప్పడంతో గుర్రపుడెక్క తొలగింపునకు శ్రీకారం చుట్టారు.

అండర్‌పాసేజ్ గోతులు పరిశీలించిన అధికారులు


అండర్‌పాసేజ్ వద్ద గోతులను పరిశీలిస్తున్న అధికారులు

టెక్కలి: తరచూ ప్రమాదాలు జరుగుతున్న నౌపడ-మెళియాపుట్టి రోడ్డు జాతీయరహదారి అండర్‌పాసేజ్ వద్ద ఏర్పడిన గోతులను గురువారం ఆర్అండ్‌బీ ఈఈ ఎస్.రామినాయుడు పరిశీలించారు. ఇక్కడి పరిస్థితిపై 'అధ్వానంగా అండర్ పాసేజ్ రోడ్డు' శీర్షికన గతనెల 31న 'ఆంధ్రజ్యోతి' కథనాన్ని ప్రచురించింది. రెండు రోజుల కిందట ఓ లారీ ఈ గోతిలో దిగబడిపోయింది. ఆర్అండ్‌బీ అధికారులు వీటిని క్షుణ్ణంగా పరిశీలించారు. వాస్తవానికి ఎన్‌హెచ్ఏఐ యంత్రాంగం ఈ గోతులు పూడ్చాల్సి ఉన్నప్పటికీ రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన వీటిని పూడ్చడానికి సన్నద్ధం కావాలని సిబ్బందికి ఈఈ ఆదేశించారు. అలాగే గూడెం వంతెన సమీపంలో ఏర్పడిన గోతులను పూడ్చాలని సూచించారు.

'స్వచ్ఛ టెక్కలికి వ్యాపారులు సహకరించాలి'

టెక్కలి: స్వచ్ఛ టెక్కలికి వ్యాపారులు సహకరించాలని కార్యదర్శి వాణీకుమారి బెహరా కోరారు. గురువారం ఆమె స్వచ్ఛ టెక్కలి కార్యక్రమంలో భాగంగా పలు దుకాణాలు, ప్రాంతాలను పరిశీలించారు. దుకాణాల ముందు చెత్త ఉంటే యజమానులను పిలిపించి రోడ్డుపై చెత్తవేస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు. చెత్తబుట్టల్లో చెత్తను ఉంచుకుని పారిశుధ్య కార్మికులు వచ్చేటప్పుడు వారికి అందిస్తేనే స్వచ్ఛటెక్కలి సాధ్యపడుతుందన్నారు. ఇప్పటికే అన్ని దుకాణాలకు నోటీసులు అందించామని, నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.2 వేల వరకు జరిమానా వేస్తామని తెలిపారు.

అధికారుల నిర్లక్ష్యం... వాహనదారులకు శాపం

టెక్కలి: ఎన్‌హెచ్ఏఐ యంత్రాంగం నిర్లక్ష్యం వాహనచోదకులకు శాపంగా మారింది. ఏళ్ల తరబడి అదే పరిస్థితి కొనసాగుతున్నా ఆ శాఖ అధికారులు కిమ్మనని పరిస్థితి నెలకొంది. కోటబొమ్మాళి నుంచి నరసన్నపేట మధ్యలో జాతీయ రహదారి, వాండ్రాడ సమీపంలో ఓ వంతెన వద్ద పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. వంతెనపై గోతులు ఏర్పడినా పట్టించుకునే నాథుడే లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా సందర్భాల్లో గోతుల్లో పడి పెద్దశబ్దం వస్తుండడంతో ఏమైందోనని భయపడుతున్న సంఘటనలు కోకొల్లలు. ఈ రోడ్డుపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తరచూ ప్రయాణిస్తునే ఉంటారు. అయితే వాండ్రాడ సమీపంలో ఈ వంతెన దగ్గర మరమ్మతులు చేసే విషయాన్ని ఎన్‌హెచ్ఏఐ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ఇక జాతీయ రహదారిపై భారీ గోతులు ఏర్పడినా వాటిని పూడ్చే విషయమై ఎన్‌హెచ్ఏఐ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తునే ఉన్నారు. ఈ గోతులు వాహనచోదకులకు ప్రాణసంకటంగా మారాయి. వంతెనలపై ఇనుపచువ్వలు పైకి లేచిపోవడంతో టైర్లు దెబ్బతింటున్నాయి. శ్రీపురం, బొప్పాయిపురం, టెక్కలి ప్రాంతాల్లోని వంతెనలపై ఇనుపచువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గోతులు పూడ్చి, ఇనుపచువ్వలను సరిచేయాలని వాహనచోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.


లచ్చన్నపేట సమీపంలో ఏర్పడిన గొయ్యి


బొప్పాయిపురం సమీపంలో రోడ్డు దుస్థితి

సమస్యలపై కదంతొక్కిన విద్యార్థులు

టెక్కలి: విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలంటూ గురువారం టెక్కలిలో పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బంద్ నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు బంద్‌లో పాల్గొన్నారు. ఆయా పాఠశాలల నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలన్న నినాదాలతో హోరెత్తించారు. ప్రభుత్వ పాఠశాలలను, సంక్షేమ వసతి గృహాలను మూసివేత తగదని, ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్, ఉపకారవేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మాతృభాషలో విద్యాబోధన కొనసాగించాలని, జీవో నెం.14ను రద్దుచేయాలని, ఏపీ సెల్ఫ్ ఫైనాన్స్ ఇండిపెండెంట్ స్కూల్ యాక్ట్-2017ను రద్దుచేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టడానికి సమగ్ర చట్టాలు తీసుకురావాలని కోరారు. విద్యార్థి సమస్యలు పరిష్కరించేంత వరకు భవిష్యత్‌లోనూ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని విద్యార్థి సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సామ కృష్ణ, చల్లా సురేష్, కుమార్, వంశీ, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు డి.ధనుంజయరావు, సుధీర్, రాజశేఖర్, సంతోష్, జయరాం, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



టెక్కలిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రేడియాలజిస్ట్‌గా కిశోర్

టెక్కలి: స్థానిక ఏరియా ఆసుపత్రిలో రేడియాలజిస్ట్‌గా ఇ.వి.కిశోర్ విధుల్లో చేరారు. దీంతో ప్రసూతి విభాగంలో వారంలో రెండురోజులు గర్భిణులకు స్కానింగ్ పరీక్షల నిర్వహణకు మార్గం సుగమమైంది. అలాగే డిజిటల్ ఎక్స్‌రే వంటి సేవలను కూడా వినియోగించుకునే అవకాశం లభించింది. వైద్యుల కొరతతో ఇబ్బందులు పడుతున్న టెక్కలి ఏరియా ఆసుపత్రికి డాక్టర్ కిశోర్ నియామకం ఊపిరినిచ్చింది.

14న జన్మాష్టమి వేడుకలు

టెక్కలి: ఈనెల 14న శ్రీకాకుళంలో జరుగుతున్న శ్రీకృష్ణాష్టమి వేడుకలు రాధామాధవ పీఠాధిపతి మహంత్ మదన్‌గోపాల్ దాస్‌జీ మహారాజ్ భాగస్వామ్యంతో నిర్వహించనున్నట్టు బీసీఆర్ స్కూల్ కరస్పాండెంట్ రాధాచరణ్ పట్నాయక్ తెలిపారు. గురువారం విశ్వహిందూ పరిషత్, వందే జగద్గురుమ్ ప్రతినిధులు మహంత్ మదన్‌గోపాల్ దాస్‌జీ మహారాజ్‌తో సమావేశమయ్యారు. ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు కార్యక్రమాలు నిర్వహించాలని, మధ్యాహ్నం 3 గంటలకు శోభాయాత్ర నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. వీరితో పాటు శ్రీరంగం మధుసూదనరావు, శ్రీనివాస్, బృందా, డాక్టర్ శివప్రసాద్ తదితరులు ఉన్నారు.


సమావేశంలో పాల్గొన్న వీహెచ్‌పీ, వందే జగద్గురుమ్ ప్రతినిధులు

టెక్కలి ఏరియా ఆసుపత్రికి ఏ-గ్రేడ్

టెక్కలి: స్థానిక ఏరియా ఆసుపత్రి ఏ-గ్రేడ్ స్థాయికి చేరిందని సూపరింటెండెంట్ డాక్టర్ కణితి కేశవరావు తెలిపారు. గురువారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ఆసుపత్రిలో నెలకు వంద మేజర్ సర్జరీలు జరుగుతున్నాయని, ఔట్‌పేషెంట్ విభాగానికి రోజుకి 200 నుంచి 300 మంది వస్తున్నారని, ఇన్‌పేషెంట్లు 60 నుంచి 70 మంది ఉంటున్నారని చెప్పారు. ప్రతినెలా ప్రసూతి విభాగంలో 70 వరకు ప్రసవాలు జరుగుతున్నాయని, 200 వరకు సీటీస్కాన్ తీస్తున్నామని పేర్కొన్నారు. అయితే రెండు సివిల్ అసిస్టెంట్ సర్జన్, ఒక డిప్యూటీ సివిల్ సర్జన్ పోస్ట్ ఖాళీగా ఉన్నాయని, అవి భర్తీ అయితే మరిన్ని వైద్య సేవలు అందించగలమన్నారు. కుక్కకాటు, పాముకాటుకు మందుల కొరత లేదని చెప్పారు పెయిన్‌కిల్లర్స్ తరహా మాత్రలు కొరత ఉంటే ఆసుపత్రి నిధుల నుంచి స్థానికంగా కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. ఆసుపత్రిలో బెడ్స్ కొరత ఉందని, ఈ సమస్యను ఉన్నతాధికారులకు నివేదించామన్నారు.


మాట్లాడుతున్న కేశవరావు

బ్యాంకులు, ఏటీఎంల వద్ద పోలీసుల నిఘా

టెక్కలి: బ్యాంకులు, ఏటీఎంల వద్ద ఘరానా మోసాలు పెరిగిపోతుండడంతో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. అన్ని బ్యాంకుల్లోపల, బయట, ఏటీఎంల వద్ద సీసీ కెమెరాలు పక్కాగా పనిచేసేలా చూడాలని పోలీసులు ఇప్పటికే ఆయా బ్యాంకు అధికారులకు సూచించారు. సులువుగా డబ్బులు సంపాదించడానికి అలవాటు పడ్డ కొంతమంది వ్యక్తులు పలు మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు చెబుతున్నారు. ఏటీఎంల్లో నగదు విత్‌డ్రా చేసే సమయంలో అవగాహన లేని వ్యక్తులను గుర్తించి చాకచక్యంగా వలలో వేసుకుంటున్నారని, అందుకే సీసీ ఫుటేజ్ అవసరముంటుందని ఆయా బ్యాంకు శాఖలకు పోలీస్ అధికారులు వివరించారు. వరుసగా జిల్లాలో జరుగుతున్న సంఘటనలతో కలకలం రేగడంతో పోలీస్ యంత్రాంగం ఎలాగైనా ఈ తరహా నేరాలను అరికట్టాలని సంకల్పించింది. ఇందులో భాగంగానే బ్యాంకులు, ఏటీఎంల వద్ద మోసాలను అరికట్టేందుకు చర్యలను ప్రారంభించారు. గురువారం టెక్కలి ఎస్ఐ జి.రాజేష్ నేతృత్వంలో ఏటీఎంలు, బ్యాంకు ప్రాంగణాల్లో తనిఖీలు నిర్వహించి అనుమానిత వ్యక్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు. పట్టణంలోని అన్ని బ్యాంకుల మేనేజర్లను కలిసి పలు సూచనలు చేశారు. అంతేకాకుండా బ్యాంకు, ఏటీఎం ఆవరణల్లో మఫ్టీలో సిబ్బంది విధులు నిర్వహించారు. సీసీ ఫుటేజ్ వివరాలు కావాలని ఆదేశించారు.



ఏటీఎం వద్ద తనిఖీ చేస్తున్న ఎస్ఐ